12-5Pg-I-1exHMNWJQEBPRCK.qxd:12-5Pg-I-1exHMNWJQEBPRCK.qxd 1/1/02 5:53 AM Page 1

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు
మేనమామ జగన్ చెంత..
పేద పిల్లల చదువులకు ఉండదు చింత

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు
మేనమామ జగన్ చెంత..
పేద పిల్లల చదువులకు ఉండదు చింత

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+12 వెల: 8.00

### వాలంటీర్లు

దేశంలోనే తొలిసారిగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి పాలన సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన చరిత్ర జగనన్నది.

### గ్రామ, వార్డు సచివాలయాలు

15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఊరిలో సగటున రెండు వేల జనాభాకు 10 ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించి, పాలనను వికేంద్రీకరించిన ఘన చరిత్ర జగనన్న సొంతం.

### విద్య

నాడు–నేడుతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం లిఖించి, 38వేలకుపైగా పాఠశాలలను ఆధునికీకరించి, పేద పిల్లలకు ఇంగ్లీషు చదువులు అందించి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐబీ సిలబస్‌ను వారికి చేరువ చేసి, డిజిటల్ విద్యకు బాటలు పరచి, కార్పొరేట్లకు దీటుగా పేద విద్యార్థులకు యూనిఫాం మొదలు పుస్తకాల వరకు విద్యాకానుక ద్వారా అందించిన దార్శనికుడు జగనన్న.

### వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రులను, మెడికల్ కాలేజీలను తీర్చిదిద్ది 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంతో ఇంటింటికీ వైద్యాన్ని చేరువ చేసిన సంస్కరణ శీలి జగనన్న.

### నేరుగా నగదు బదిలీ (డీబీటీ)

దేశానికే దిక్సూచిగా అయిదేళ్ల కాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా రూ.2.74 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర జగనన్నది.

### పింఛన్లు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 66.34 లక్షలకుపైగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి, వాలంటీర్ల ద్వారా పింఛను అందించిన ఆదర్శ చరిత్ర జగనన్నది.

### సామాజిక న్యాయం

కేబినెట్‌లోనూ, పార్టీ పదవుల్లోనూ, అసెంబ్లీ పార్లమెంటు సీట్లలోనూ సగానికిపైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన సామ్యవాది జగన్.

### మహిళా సాధికారత

కోటి మందికిపైగా మహిళలకు ఆసరాగా, చేయూతగా-t కాపు నేస్తం, ఈబీసీ నేస్తంగా మారి, అమ్మ ఒడి పట్టి వారి వికాస అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పురోగమనవాది జగనన్న.

### ఇళ్ల స్థలాలు

ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరుతో ఇచ్చి, వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించి వారి సొంతింటి కల నెరవేర్చిన మానవీయ మూర్తి మన జగనన్న.

### పోర్టులు/ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యానంతరం మరెవరూ చేయలేని స్థాయిలో ఏకంగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా నిలిచిన చరిత్ర జగనన్నది.

### 17 మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చాక ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తూ... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబాటు చాటిన ఆధునిక చరకుడు మన జగనన్న.

# జగన్... సంస్కరణల సునామీ!



ADVT ISSUED BY YSR CONGRESS PARTY

## సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి
# మన జగనన్నను గెలిపించుకుందాం...
# ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

No.1712/Elec. A/A2/2024-76



శనివారం కైకలూరు లో జరిగిన ఎన్నికల ప్రచారభేరీలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

## పథకాలన్నీ కొనసాగాలంటే

# ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

## కొల్లేరు సమస్య పరిష్కరిస్తా

### కైకలూరు ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్

**కైకలూరు, మే11, ప్రభాతవార్త:** కొల్లేరు సమస్య తీరాలన్నా, పరిష్కారం కావాలన్నా మీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలని, చెప్పిన మాట ప్రకారం జయమంగళ వెంకట రమణను ఎమ్మెల్సీ గా చేశానని, కొల్లేరు రీసర్వే జరుగుతుందని రిపోర్టు పూర్తికాగానే అదనపు భూమిని పంచుతామని, అది మీ బిడ్డ జగన్ చేతుల మీదగా పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం తాలూకా సెంటర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారభేరిలో సిఎం జగన్ ప్రసంగిస్తూ కైకలూరు సిద్ధమా ఇంతటి ఎండను ఏమాత్రం కాకుండా లెక్క చేయకుండా ఎండ తీక్షణంగా ఉందని, అయినా కూడా చక్కటి చిరునవ్వు కనిపిస్తుందన్నారు. మీ అందరి ప్రేమాభిమానాలు అప్యాయతలు నడుమ ఇక్కడికి వచ్చిన నా ప్రతి అక్క, చెల్లి. అవ్వా, తాత, సోదరుడు, స్నేహితుడులకు జగన్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు ప్రలోభాలకు గురికావద్దని మళ్లీ మోసపోవద్దని కైకలూరు ఓటర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కైకలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేవ ఃపథకాలు కొనసాగాలన్నా ఇంటింటా అభివృద్ధి జరగాలన్నా మీ బిడ్డ జగన్‌ను మళ్లీ అశీర్వదించాలని జగన్ కోరారు. మరో 36 గంటలలో జరగనున్న కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోయే ఎన్నికలు కేవలం ఎమే ల్యే, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు రాబోయే 5 ఏళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటేస్తే పథకాలు అన్ని కొనసాగింపు అవుతాయన్నారు.

అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్ని ముగింపేనని తెలియపరిచారు. మళ్లీ మోసపోవడం ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని అయన మ్యానిఫోస్టులకు అర్థం. పొరపాటున చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే అని పేర్కొన్నారు. దేవుడు దయతో మీ అందరి చల్లని దీవెనెలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడు చూడని మార్పులు తీసుకు వచ్చానని, వైఎస్సార్సీ తరుపున ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారు మూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ ప్రజలను కోరుతూ ప్రసంగం ముగించారు. ప్రథమంగా హెలిఫ్యాడ్ ప్రాంఘణం నందు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కోటగిరి శ్రీధర్, పోసిన చెంచు రామారావులు ఘనస్వాగతం పలికారు.

# మీ తీర్పుకు 'సిద్ధం'

>> జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి జగన్ రాక ముందు గీత ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2009లో పిఠాపురం ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేని చేశారన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని వంగా గీత పిఠాపురంలో పుట్టలేదని పిఠాపురం వాస్తవ వివరాలు కాదని ప్రచారాలు చేస్తున్నార న్నారు. అదృష్టవశాత్తు 2009లో నియోజకవర్గాల విభజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న దొంతమూరు గ్రామం పిఠాపురం నియోజకవర్గానికి వచ్చిందని అప్పటివరకు వర్మ కూడా స్థానికేతరులే అన్నారు. పిఠాపురం నియోజకవర్గం ఐటిఐ, హోటల్ మేనేజ్మెంట్, పాలిటెక్నికల్, ప్రభుత్వ కళాశాలలు తెచ్చింది ఒక వంగా గీత మాత్రమే అన్నారు. పిఠాపురం అంటే వంగా గీతా , వంగా గీత అంటే పిఠాపురమని పిఠాపురం ప్రజలకు తనకి ఉన్న బంధాన్ని ఏ ఒక్కరూ తెంచలేరన్నారు. ఒక్కసారి పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిపించాలని, గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెంగిచాచి అడుగు తున్న అని గీత ప్రజలను అభ్యర్థించారు. అనంతరం సభా వేదికపైనున్న ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, పిఠాపురం నుండి గీతమ్మను గెలిపించడానికి పిఠాపురం ప్రజలు సిద్ధమా అన్నారు. జగన్‌కు ఓటుస్తే పథకాలన్నీ కొనసాగిస్తారని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమం అందించడం జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడికి, కూటమికి ఓటేస్తే ప్రభుత్వం అందిసు_న్న పథకాలు అన్నీ ముగించేందుకేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా ఏ విధమైన సంక్షేమ పథకాలను అభివృద్ధి పాలనను అందించామని ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా వివిధ పథకాల కోసం సంక్షేమ నిధులు విడుదల చేసేందుకు 130 సార్లు బటన్ నొక్కి లబ్ధిదారులకు చేయూతనిచ్చామన్నారు. అంతేకాకుండా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలో భాగంగా నేరుగా వారికి అందాల్సిన సంక్షేమాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. అలాగే వైసిపి పాలన రాకముందు రాష్ట్రంలో కేవలం 4లక్షల ఉద్యోగాలు ఉంటే ప్రభుత్వం వచ్చాక 2లక్షల 31,000 ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్సీ పాలనలో నాడునేడుతో ప్రభుత్వ పాఠశాల రూపకల్పన, ఆంగ్ల మాధ్యమంలో విద్యా విధానం, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లను ఇచ్చి కొత్త విద్యా విధానానికి నాంది పలికిందన్నారు. అవ్వ తాతలున్న ప్రతీ ఇంటికి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేసి వారి సంక్షేమాన్ని కోరుకున్నామన్నారు. అలాగే రైతులకు అండగా రైతు భరోసా, పంట రుణం, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ఆర్బికే వ్యవస్థల ఏర్పాటు చేసి విశ్వసనీయత పాలనందించిందన్నారు. ఇక పిఠాపురం నియోజకవర్గం కోసం మాట్లాడాల్సి వస్తే దత్తపుత్రుడు పవన్‌కు పిఠాపరం ప్రజలు ఎందుకు ఓటు వేయకూడదంటే ఒక వ్యక్తి హత్య కేసులో నిందితుడైనప్పుడు ఆ నేరానికి సంబంధించి ఆయుధాన్ని అందించిన వాడు కూడా నేరస్తుడు అవుతాడని, 2014లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడుతో చేయి కలపడంతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబుతో పాటు ఆ నేరంలో భాగం పవన్ కల్యాణ్‌కు ఉంటుందన్నారు. ఈసారి మళ్లీ మోసగించడానికి కూటమిగా ఏర్పడి చంద్రబాబుతో చేయి కలిపిన పవన్ కల్యాణ్‌కు ఖచ్చితంగా ఓటు వేయకూడదన్నారు. ఒకసారి మోసం చేశారని తెలిసి కూడా దత్తపుత్రుని ఎమ్మెల్యేగా చేస్తే ఎవరికి మేలు జరుగుతుందే అనేది ఆలోచించుకోవాలన్నారు. పిఠాపురంలో ఉండగా జలుబు చేస్తే వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే దత్తపుత్రుడు పిఠాపురం ప్రజలకు అవసరమా అన్నారు. గాజువాక, భీమవరంలు అయిపోయాయని ఇప్పుడు పిఠాపురంలో పోటీ చేసి ఎమ్మెల్యే అవ్వాలని ప్రయత్నిసు_న్నారని అటువంటి వ్యక్తులకు ఓటు వేస్తే న్యాయం జరుగుతుందా అని జగన్ ప్రజలను అడిగారు. పిఠాపురం నియోజకవర్గానికి అండగా నిలబడతానని, మరింత అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తానని తల్లి గీతమ్మను గెలిపించి ఆశీర్వదించాలన్నారు. గీతమ్మను గెలిపిస్తే అందరి మంచి కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి పదవినిచ్చి పిఠాపురం నియోజకవర్గానికి మరింత మంచి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు లోనై మోసపోకూడదని ఇంటింటికి వాలంటీర్లు రావాలన్న, అవ్వ తాతలకు పెన్షన్లు అందాలన్నా, పేదవాడు సంక్షేమం పొందాలన్నా 175కి 175 ఎమ్మెల్యేలను 25 ఎంపిలకు 25 గెలిపించాలని బహిరంగ సభలో జగన్ ప్రజలను కోరారు. సభలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం హామీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలింగ్‌కు గట్టి భద్రత

>> **ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ**

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9వ తేదీన పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయన్నారు.

# పోలవరానికి నిధులు

>> హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు పరిశ్రమ కూడా నిర్మిస్తామని హామి ఇచ్చారు. దీంతో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. దేశంలో ఉండే పేదవారికి గుర్తించి పేద మహిళ అకౌంట్‌లో లక్ష రూపాయలు జమచేస్తామని హామి ఇచ్చారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల వేతనాలు రెట్టింపు చేసి ఉపాధి హామి ద్వారా కూలీలకు రూ 4 వందలు ఇస్తామన్నారు. కడప ఎంపిగా షర్మిలను గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని ఈమె ఎంపిగా పార్లమెంట్‌లో అడుగుపెడితే ఇక్కడి సమస్యలను రాజశేఖరరెడ్డి ఎత్తి చూపినట్లుగానే షర్మిల కూడా ఎకరువు పెడతారని తెలిపారు. ఈ సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్, ఎఐసిసి నాయకులు వేణుగోపాల్, కెవిపి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర

>> మారుతున్నారని, ప్రజల ఆదరణ కరువై మానసికంగా పట్టు కోల్పోతున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక పక్క తమకు అపార ప్రజాబలం ఉందని చెప్పుకుంటూనే సిఎం జగన్ సభలకు వస్తున్న జనాదరణ చూసి తట్టుకోలేక పోయారన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసి భంగపడ్డారన్నారు. పేద ప్రజల అహారహం శ్రమించిన సిఎం జగన్‌కు తిరిగి అధికారం రావడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్‌కు ఎటిఎంలా తెలంగాణ

>> ఆరోపించారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బిజెపి మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం న ుంచి తరిమే శక్తి బిఆర్ఎస్‌కు లేదని, కేవలం బిజెపికే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని, సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల ను ఏరిపారేశామని స్పష్టంచేశారు. పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే న ు పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్రవాదులన ు కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో ప్రజలు తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు. మాల సామాజిక వర్గానికి అన్యాయం కాకుండా మాదిగ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రిగా కొండా వెంకటరంగా రెడ్డి వారసుడు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి లేదని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒక్కో నాయకుడు ఒక్కో సంవత్సరం ప్రధానిగా పని చేస్తారని ఏద్దేవా చేశారు.

# యమునోత్రికి పోటెత్తిన భక్తులు

**డెహ్రాడూన్, మే 11:** చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తారు. శనివారం ఉదయంనుంచే కొండ ప్రాంతంమొత్తం భక్తులతోక్రిక్కిరిసి పోయింది. కిలో మీటర్లమేర క్యూలు కనిపించాయి. గంటలకొద్దీ జనాలు కొండప్రాంతంలో వేచిఉన్నారు. చార్‌ధామ్ యాత్రలోభాగంగా పరమశివుడి పవిత్ర ఆలయాలయిన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల తలుపులు శుక్రవారమే తెరుచుకున్నాయి. శీతాకాలంలో మూసివేసిన ఈ ఆలయాలను అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తెరిచారు. దీనితోభక్తులు ఈజ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పోటెత్తుతున్నారు. శుక్రవారం ఉదయమే యమునోత్రి, కేదార్‌నాథ్ దేవాలయాలు తెరుచుకున్నాయి. మధ్యాహ్నం 12.25 గంటలకు యమునోత్రి దేవాలయ తలుపులు తెరుచుకోవడంతో వేలాదిగాభక్తులు ఆలయానికిచేరుకున్నారు. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఏటా వేసవిలోమొదలయి శీతాకాలం ప్రారంభం అయ్యేవరకూ నిర్వహించే ఈయాత్రలోప్రతి సంవత్సరం లక్షలమంది భక్తులు పాల్గొని ఆలయాలను సందర్శిస్తారు. అయితే యాత్రీకులకు నిర్వహణ అధికారులు ఏర్పాట్లు సక్రమంగా లేవని, ఇరుకైన లైన్లలోగంటల తరబడి నిలుచుంటున్నామని భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించామని, అయితే సజీవంగా తిరిగి వెళ్తామోలేదో తెలియడంలేదని భక్తులువాపోతున్నారు. భద్రత ఏర్పాట్లు కూడా సక్రమంగా లేవని భక్తులు ఆరోపించారు.

## యువరాణి కేట్ ఆరోగ్యంపై

# ప్రిన్స్ విలియమ్ కీలక ప్రకటన

**లండన్, మే 11:** బ్రిటన్ యువరాణి కేట్ మిడిల్టన్ కొన్ని నెలల పాటు బయట ప్రపంచానికి కనిపించక పోవడంతో అనేక వదంతులు వినిపించాయి. చివరకు మార్చిలో తాను కేన్సర్ బారినపడ్డానని, ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని స్వయంగా కేట్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో యువరాజు విలియమ్ తొలిసారిగా తన భార్య ఆరోగ్యంపై స్పందించారు. కేట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఉందని, ఆమె చాలా బాగున్నారని విలియమ్స్ వ్యాఖ్యానించారు. ఇక ఈ యేడాది జనవరిలో కేట్‌కు సర్జరీ జరిగిన తర్వాత కోమాలోకి వెళ్లారనే పుకార్లు వినిపించాయి. సర్జరీ సమయంలో ఆమె బాగానే ఉన్నారని, తర్వాత నుంచి తమకు ఆమె ఆరోగ్యం గురించి ఎలాంటి సమాచారం రాలేదని విలియమ్ దంపతుల కార్యాలయం తెలిపింది. పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు చెప్పేవరకు కేట్ తన విధులకు తిరిగి రాదని చెప్పారు. అయితే, ఆసుపత్రికి వెళ్లినప్పుడు కేట్ పరిస్థితి ఎలా ఉంది? అని మీడియా ప్రశ్నించగా ఆమె బాగానే ఉంది. ధన్యవాదాలు అని విలియమ్స్ బదులిచ్చారు. ఐస్ ఆఫ్ స్కిల్లీలో రెండు రోజుల పర్యటన కోసం ఒంటరిగా వచ్చిన యువరాజు అక్కడి నిరాశ్రయుల సమస్య పరిష్కారం కోసం కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టారు.

మరోవైపు, కేన్సర్ నుంచి కోలుకున్న ఆయన తండ్రి కింగ్ ఛార్లెస్ 3 కూడా విధులకు హాజరవుతున్నారు. సైనిక శిక్షణ కాలేజీని సందర్శించిన ఛార్లెస్ అక్కడ అధికారులతో కాసేపు గడిపారు. గత డిసెంబర్ నుంచి కేట్ కనిపించకపోవడంతో పొత్తి కడుపులో శస్త్రచికిత్స తర్వాత కోమాలోకి వెళ్లినట్లు సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.

## వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సో చట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికా వివాహనిరోధక చట్టంకింద కేసులు నమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు. అయితే అప్పుడు కూడా ప్రకాష్‌కే ఇచ్చిచేయాలనినిర్ణయించారు. అయితే తర్వాతరోజు ఉదయం 5.30 గంటలకు ప్రకాష్ మీనా ఇంట్లోకి ప్రవేశించి ఆమె తల్లితండ్రులపై దాడిచేసి గాయపరిచాడు. పదునైన కత్తిని తీసుకుని బాలిక మీనాను బయటికి లాగి వందమీటర్లవరకూ ఈడ్చుకెళ్లాడు. ఆ తర్వాత ఆమె తలను నరికివేసి తనవెంటతీసుకెళ్లి పోయాడని కొడగు ఎస్పీ రామరాజన్ తెలిపారు. హతురాలి తల్లితండ్రులను ఆసుపత్రిలోచేర్చామని, తల్లికితీవ్రగాయాలు అయ్యాయని, తండ్రికి కనిపించే గాయాలేమీ లేవని అన్నారు. నిందితుడిని పట్టివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హత్యాయత్నం, హత్యనేరాలకింద కేసు నమోదుచేసామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

**తేది : 12-05-2024, ఆదివారం,**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**వైశాఖమాసం, ఉత్తరాయనం,**
**వసంత ఋతువు, శుక్లపక్షం,**
పంచమి రా. 2.04, ఆరుద్ర ఉ.10.26
వర్జ్యం రా. 10.54-12.34
దు.సా. 4.51-5.43
శుభసమయం ఉ. 4.09-4.53,
మ. 2.13-3.04
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మిథునం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి అహ్వానాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు లభిస్తాయి

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మకరం :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన వస్తులాభం పొందుతారు.

**కుంభం :** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర

## బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:**జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు.

# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

>> చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయాలని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైదరాబాద్ లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాము అమాయకులమని చెప్పడంతో పాటు ఈ కేసులో విచారణాధికారులకు సహకరిస్తామని తమ అరెస్టుపై వారెంట్లను ఆపాలని వారు కోర్టును అభ్యర్థించారు. అయితే ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వివరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. దీంతో అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు షాక్ తగిలిందని చెప్పాలి. వీరి అరెస్టుకు కోర్టు వారెంట్ జారీ చేయడంతో తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్ర పోలీసులు సిఐడికి ఈ కేసుకు సంబంధించి సమాచారం అందించి అక్కడి నుంచి సిబిఐకి వివరాలు తెలియచేసేందుకు కసరత్తులు చేబట్టారు. అనంతరం దీనిపై సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లో వున్న ఇంటర్‌పోల్ కార్యాలయానికి తెలంగాణలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల పాత్ర గురించి, ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు వెల్లడించి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూస్తారు. ఇద ంతా జరిగేందుకు కొన్ని రోజుల గడువు పట్టే అవకాశం వున్నా ఒకసారి కోర్టు నుంచి అరెస్టు వారెంట్ జారీ అయ్యాక ఆగే సమస్యే వుండదని చెప్పాలి. ఇదే సమయం లో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యాక ఇంటర్‌పోల్ వేగంగా స్పందించి అమెరికాలో వున్న భారత రాయబార కార్యాలయా నికి దీని పై సమాచారం అందజేస్తుంది. దీని తరువాత అమెరికా అధికారులు తమ దేశంలో వుంటున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు వీలైనంత త్వరగా పంపించి వేస్తారు. దీనిని పోలీసు పరిభాషలో డిపోర్టెజేషన్ అంటారు. ఒక రకంగా చెప్పాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమా నాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపు లోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు.

ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తామే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం. తమ లొంగుబాటుపై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. అయితే వీరిద్దరు ఎన్ని రోజుల్లో లొంగిపోతున్నారనేది తెలియరావడం లేదు. దీనిపై పోలీసు అధికారులు కూడా మౌనం వహిస్తుండడం గమనార్హం.

# 2731 ఆర్టీసీ బస్సులు

>> ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రోజువారీ నడిచే 1683 సర్వీసులతో పాటు 1048 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2731 బస్సులను వివిద ప్రాంతాలకు ఏపిఎస్‌ఆర్‌టిసి ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లోని బిహెచ్ఇఎల్, జీడిమెట్ల, ఈసిఐఎల్, మహాత్మాగాంధీ బస్ స్టేషన్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంబిఎక్స్ ఆర్ పాయింట్ నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతున్నాయన్నారు. 11వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 158 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 9 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 13, ఎంబిఎక్స్ ఆర్ నుండి 61, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 59, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 302 బస్సులు ఏర్పాటు చేశారన్నారు. అలాగే 12వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 112 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 8 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 11, ఎంబిఎక్స్ ఆర్ నుండి 40, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 27, రాజీవ్ గాధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 205 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయశామన్నారు.

ఇప్పటికే హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుండి వచ్చే వారు ముందస్తు రిజర్వేషన్ చేయించుకోవడం వలన అన్ని బస్సులలో సీట్లు పూర్తిగా నిండి పోయినారన్నారు. బెంగుళూరు నుండి రాష్ట్రంలోని వివిధ నగరాలకు 11వ తేదీన మొత్తం 323 బస్సులు, 12వ తేదీన రెగ్యులర్‌గా నడిచే బస్సులతో పాటు అదనంగా 269 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. బెంగుళూరు నుండి కడపకు 11వ తేదీన మొత్తం 56 బస్సులు, 12వ తేదీన 43, తిరుపతికి 11వ తేదిన 40, 12 వ తేదీన 36, కర్నూలుకు 11వ తేదీన 31, 12వ తేదీన 25, అనంతపురంకు 11వ తేదీన 55, 12వ తేదీన 47 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విశాఖపట్నం, బాపట్ల, ఏలూరు, గుంటూరు, కాకినాడ, విజయవాడ తదితర ప్రాంతాలకు కూడా అదనపు బస్సులను ఏర్పాటుచేశామన్నారు. ప్రయాణీకుల రద్దీ బట్టీ మరికొన్ని బస్సులుకూడా ఏర్పాటు చేసేం దుకు ఆర్టీసీ అన్ని ప్రణాళికలు సిద్ధం చేసింద న్నారు. అదే విధంగా ఓటువేసి తిరిగి వెళ్లే ప్రయా ణికుల కోసం కూడా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆయా జిల్లాల ప్రజా రవాణా అధికారులను ఆదేశించినట్లు ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ప్రకటనలో తెలిపారు.

11-5Pg-I-3exHMNWJQE.qxd:11-5Pg-I-3exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1

ఫ్యామిలీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+12 వెల: 8.00

అఫ్గాన్‌లో ముంచెత్తిన వరదలు, 300 మంది మృతి 5లో

బిజెపి నేతలపై లైంగిక వేధింపుల కేసు



శనివారం పిఠాపురంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనసందోహం

## ఇక కొన్ని గంటల్లోనే
# మీ తీర్పుకు 'సిద్ధం'

### చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి
### పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తా
### బహిరంగసభలో సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** ఎన్నికల వేళ పిఠాపురంలో రాజకీయం రసవత్తరంగా మారింది, ఒకవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇక నుండి పోటీ చేయడం దానికి తగ్గట్టుగా అధికార పార్టీ వైఎస్సార్సీ రాజకీయ చతురతను చూపుతున్నాయి. 2024 ఎన్నికల ప్రచారాలు ముగుస్తుండంతో చివరి రోజైన శనివారం పిఠాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బహిరంగ సభను పార్టీ నిర్వహించింది. స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థిని వంగా గీత ఆధ్వర్యంలో >>2

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా
# పోలవరానికి నిధులు

### అధికారంలోకి వస్తే ఇస్తామన్న రాహుల్
### అవినీతివల్లే బిజెపికి భయపడుతున్న జగన్
### కడప న్యాయసభలో కాంగ్రెస్ అగ్రనేత



శనివారం కడపలో జరిగిన కాంగ్రెస్ న్యాయ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ , షర్మిల

**కడప, మే 11, ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిబిఐ దాఖలు చేసిన చార్జ్‌సీట్‌లో మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చేర్చలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు కడపలో జరిగిన న్యాయ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ తాము చేసిన జోడో యాత్రకి రాజశేఖర రెడ్డి పాదయాత్ర స్ఫూర్తి అని కొనియాడారు. తన తండ్రి రాజీవ్‌గాంధీకి, రాజశేఖరరెడ్డికి మధ్య రాజకీయ సంబంధం కాకుండా సోదర భావం ఉండేదన్నారు. వైఎస్ఆర్ రాష్ట్రానికే కాదు దేశానికి కూడా మార్గదర్శి అన్నారు. తన తండ్రి నిష్క్రమణ తర్వాత రాజశేఖరరెడ్డి అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండేవారన్నారు. అంతేకాక వైఎస్ఆర్ ఎప్పుడు కాంగ్రెస్ సిద్దాంతానికి కట్టుబడి ఉండేవారని, బిజెపిని పూర్తిగా వ్యతిరేఖించేవారని అయితే జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం బీజేపీ నేతల వద్ద మోకరిల్లాడాని విమర్శించారు. దీనికి కారణం అయన మీద ఉన్న అవినీతి ఆరోపణలే అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగాఇచ్చిన హామిలు అమలు కాలేదన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చారా,పోలవరం పూర్తీ చేశారా, కడప స్టీల్‌ప్లాంట్ నిర్మించారా అని ప్రశ్నించారు. జగన్, చంద్రబాబు, పవన్‌లు బీజేపీ బి టీమ్‌గా మారి రాష్ట్ర ప్రయోజనాలను ప్రధాన మంత్రికి తాకట్టు పెట్టారని తీవ్ర స్థాయిలో ద్వజ మెత్తారు. మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే సిబిఐ, ఇడిలు ప్రయోగిస్తారని బయపడుతున్నారని ఎద్దేవ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించే అన్ని వసతులు రాజ్యాంగం ద్వారానే సంక్రమి స్తాయని అలాంటి రాజ్యంగాన్ని నాశనం చేయాలని మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదే జరిగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ కోట్లాది మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని ప్రయత్నిస్తుంటే నరేంద్రమోదీ మాత్రం సంపన్నులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతథ్యంఅని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక >>2



### కాంగ్రెస్‌కు ఎటిఎంలా
# తెలంగాణ
### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శ

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి ఎటిఎం లా మారిందని, రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుందని, ఆర్ఆర్ అంటే రాహుల్, రేవంత్ రెడ్డి టాక్స్ అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి జనసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరై ప్రసంగించారు. అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన ్చతూ ఏమీ చేయలేక పోయిందని అమిత్ షా విమర్శించారు.

ప్రధాని మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్‌మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోన ూ కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తు చేశారు. ఓటు బ్యాంకుకు భయపడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాలేదని >>2

# పోలింగ్‌కు గట్టి భద్రత

### • సిఇఒ ముఖేష్ కుమార్ మీనా • ఆ ఆరు నియోజకవర్గాల్లో ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 4 వరకే పోలింగ్

**విజయవాడ మే 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంల వరకు నిర్వహిస్తామని ఎపి ఎన్నికల సంఘం ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న అరకు,పడ్రో.కురుపాం,.సరూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అయితే పోలింగ్ సమయం ముగిసే సమయానికి క్యూలైనులో ఉన్నవారికి మాత్రం ఓటు వేసేంతవరకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రోజు ఎన్నికల యంత్రాంగం చేయాల్సిన ఏర్పాట్లను ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వివరిస్తూ పోలింగ్ జరిగే ప్రతి చోట మెడికల్ అటెండెంట్‌తో పాటు తగిన సంఖ్యలో మెడికల్/ ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

పోలింగ్ పార్టీలు, ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకై ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలన్నారు. వడదెబ్బ విషయంలో చేయవలసినవి మరియే చేయకూడని వాటిపై హ్యాండ్ బిల్ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సరఫరా చేయాలన్నారు. బీఎల్ఓతో ఓటింగ్ అసిస్టెంట్ బూత్‌లు, అల్ఫాబెటికల్ క్రమంలో ఓటర్ల జాబితా, పీడబ్ల్యూడీ, వృద్ధాప్య ఓటర్లకు సహాయం అందించాలన్నారు. మీడియా కంట్రోల్ రూమ్, కమ్యూనిటీ కంట్రోల్ రూమ్ మరియు వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లతో కూడిన జిల్లా కంట్రోల్ రూమ్ తప్పకుండా పని చేస్తుండాలన్నరు. ఇవిఎమ్ మెషీన్ల ట్రబులూటింగ్ కోసం సమర్థవంతమైన పోలింగ్ రోజున ఇవిఎమ్ మోషీన్లపై ఫిర్యాదులు అందిన 15-20 నిమిషాలలోపే మెషీన్ల మరమ్మత్తుకు/రిప్లేస్ మెంట్కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ నుండి లేదా పొరుగున ఉన్న పోలింగ్ స్టేషన్‌కు చెందిన వ్యక్తి అయి ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేకుంట్లే అదే అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓటరు అయ్యేలా చూడాలన్నారు.

ప్రతి అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ ప్రతి పిఎస్ వద్ద ఒక పోలింగ్ ఏజెంట్‌ను మరియే ఇద్దరు రిలీప్ ఏజెంట్‌లను నియమించేకోవచ్చని, అయితే పిఎస్ లోపల ఒక సమయంలో, ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు. పోల్ ఫిర్యాదు నిర్వహణ మరియు సమాచార నిర్వహణ కోసం సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వెబ్‌కాస్టింగ్ కెమెరాలు ఓటు వేసే కంపార్టుమెంట్లు మినహా గరిష్ఠంగా కనిపించే విధంగా ఉంచాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ప్రసారం డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ మరియు సిఇఒ కంట్రోల్ రూముకే పరిమితం చేయయాలని, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లేదా యూట్యూబ్‌లో లేదా వేరే వ్యక్తికి ప్రసారం



చేయకూడదు అన్నారు. పోలింగ్ రోజున పిఎస్ చుట్టూ 200మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్లకు పైబడిన దూరంలో అభ్యర్థి ఎన్నికల బూత్‌ను ఒక టేబుల్, కుర్చీలతో ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. అబ్జర్వర్ మరియు అధీకృత ఎన్నికల /పోలీస్ అధికారులు మినహా ఏ వ్యక్తి కూడా పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో (పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో) మొబైల్/వైర్‌లెస్ సెట్‌లను తీసుకెళ్లడానికి లేదా ఉపయోగించడానికి అనుమతించకూడదన్నారు. >>2



# విపక్షాల విష ప్రచారానికి తెర

### వైఎస్సార్సీకే తిరిగి పట్టం: సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో సారి ప్రజలు తమ పార్టీకి అధికారాన్ని అప్పగించనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఇక విపక్షాల విష్ప్రచారానికి తెరపడినట్టేనని అన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను99 శాతం అమలు చేసారన్నారు. ఇప్పుడు అమలు చేయగలిగిన వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చారన్నారు. మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ రాజకీయాల కోసం వాగ్దానాలు, జిమ్మిక్కులు చేయడం రాదన్నారు. ప్రజలకు అబద్దపు వాగ్దానాలు చేయరన్నారు. చేయగలిగిన వాగ్దానాలను మాత్రమే చేస్తానంటారన్నారు. గత ఎన్నికల ప్రణాళికలో 99శాతం వాగ్దానాలను అమలు చేసారన్నారు. అందుకే అన్ని వర్గాలు ఆయనను తమ అక్కున చేర్చుకున్నాయన్నారు.

కాపు నేస్తం ద్వారా ఆ సామాజిక వర్గీయులకు, ఇబిసి నేస్తం అగ్రవర్ణ పేదలకు సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. ఈ వర్గాలన్ని ఆయనన్ను తమ సొంత ఇంటి మనిషిగా భావించి ఆదరిస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను చంద్రబాబు రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక జనసేన,బిజెపిని కలుపుకుని కూటమిగా వస్తున్నారన్నారు. ఆయన సిక్స్ పాయిట్స్ నో, ఇంకా ఎన్నో వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. జగన్ చేయగలిగిందే చేస్తానని ప్రజలకు ధైర్యంగా చెప్పేసారన్నారు. ఆయన ఇప్పటికే చేసిన వాగ్దానాలను అమలు చేసి, మళ్ళీ ప్రజల తీర్పు కోరుతున్నారన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు, బిజెపి భాగస్వామ్య ప్రభుత్వ, వారి మద్దతుదారు జనసేన పార్టీలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. అందుకే జగన్ తమకు ఇచ్చిన మాటమీద ఉంటారనే నమ్మకంతో ఓటు వేసారన్నారు. దేవుని దయవలన, ప్రజల ఆదరణతో వారికిచ్చిన వాగ్దానాలు జగన్ అమలు చేసారన్నారు.

మళ్లీ గతంలో ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ. లబ్ధి రెట్టింపు చేస్తూ కొత్తగా 9హామీలు ఇచ్చారన్నారు. ఆయనకు, తమ పార్టీకి కీలక క్యాంపెయినర్లు ప్రజలే అన్నారు. చంద్రబాబు అండ్‌కో ఒక మేనిఫెస్టోతో ముందుకు వచ్చిందన్నారు. ప్రజలు ఎవ్వరి పక్షాన నిలుస్తారనేది, వారి ఇష్టానికే జగన్ వదిలేసారన్నారు. తాను మంచి చేస్తేనే ఓటు వేయమని ప్రజలను సిఎం జగన్ అడుగుతున్నారన్నారు. టిడిపి అధినేత రాజకీయ ఉన్మాదిగా >>2



### ఎన్నికల నేపథ్యంలో
# 2731 ఆర్టీసీ బస్సులు
### ఓట్లు వేయడానికి వచ్చే ప్రజలను తిరిగి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేక సర్వీసులు
### ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. మే 11. ప్రభాతవార్త:** మే 13వ తేదీన సార్వత్రికఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఓటు వేసేందుకు వచ్చే ప్రయాణిలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏపిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు సంస్థ ఎండి సిహెచ్.ద్వారకా తిరుమలరావు తెలిపారు. మే 8 నుండి 12 తేది వరకు హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాలకు రెగ్యులర్‌గా నడిచే 339 సర్వీసులతో పాటు అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ ప్రత్యేక బస్సులు కూడా సాధారణ చార్జీలతోనే నడపబడతాయన్నారు. హైదరాబాదు నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రోజూ నడిచే 339 సర్వీసులతో పాటు 11వ తేదీన 302 మరియు 12న 205 ప్రత్యేక బస్సులు >>2

### లొంగుబాటలో
# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు
### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావు పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దీనిపై వారిద్దరు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మం డల పోలీసులకు సమాచారం అందించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు (ఎ1)గా వుండగా శ్రవణ్ రావు ఎ6 నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిద్దరిని ఆలస్యంగా గత ఏప్రిల్ 29వ తేదీన నిందితుల జాబితాలో చేర్చిన పోలీసులు మొదట లుకవుట్ నోటీసు జారీచేసి వారిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టు నుంచి శుక్రవారం నాడు అరెస్టు వారెంట్ పొందడం తెలిసిందే. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు పోలీసులు మొదట ఎల్‌ఓసి జారీ చేసి దీనిపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, వారిచేత నేరగాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. గతంలో భారత్‌లో నేరాలు చేసి విదేశాల్లో తలదాచుకున్న అనేక మంది నేరగాళ్ల విషయంలో పోలీసులు ఇదే అస్త్రాన్ని ప్రయోగించి విజయం సాధించడంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇదే ఎత్తుగడను ఎంచుకున్నా రెండు నెలలు కావస్తున్నా పెద్దగా ప్రయోజనం కలగలేదు. ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులతో పోలీసులు పలు దఫాలు మాట్లాడి, ఒత్తిడి తెచ్చినా అమెరికాలోని ఇల్లినాయిస్‌లో వున్న ప్రభాకర్‌రావు, మియామిలో వున్న శ్రవణ్ రావు స్పందించలేదు. దీంతో పోలీసులు తప్పనిసరిగా చివరి అస్త్రం కింద ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కా ర్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టులో మొదట ఒక మెమో దాఖలు చేశారు. ఇందులో ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరిని నిందితులుగా చేర్చిన విషయాన్ని, అమెరికాలో వున్న వీరిని విచారించాల్సిన అవసరాన్ని తెలిపారు. దీని తరువాత రెడ్ కార్నర్ నోటీసు జారీ >>2

సాధారణ ఎన్నికలు - 2024
లోక్‌సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు -2024
సాధారణ ఎన్నికలు
పోలింగ్ తేది: 13.05.2024
మీ పోలింగ్ స్టేషన్ లొకేషన్ మరియు బిఎల్‌ఒ వివరాలు తెలుసుకోండి
కాల్ 1950 టోల్ ఫ్రీ
voter Helpline App
or
electoralsearch.eci.gov.in
QR కోడ్‌ను స్కాన్ చేయండి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఖరీఫ్‌కు కలిసొచ్చే కాలమేనా?

సిహెచ్ వి వి రఘుబాబు

మరికొన్ని రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటకాలం ప్రారంభంకానుంది. ఈ సమయంలో వచ్చే వర్షాకాలంలో సకాలం రుతుపవనాలు ప్రవేశించి సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉన్నాయనేది ప్రభుత్వ, ప్రైవేటు వాతావరణ సంస్థల తొలి విడత అంచనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణాది పాటు, వాయువ్య, పడమర రాష్ట్రాలు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో సాధారణ వర్షపాతం ఉంటుందని తేల్చాయి. జూన్ నెల ప్రారంభం కాగానే ఎల్‌నినో ప్రభావంవల్ల కేరళ, కర్ణాటక, గోవా, కొన్ని దక్షిణాది ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఇక భారత వాతావరణ శాఖ రుతుపవనాలు, వర్షపాతం అంచనాలను ఈ నెల15వ తేదీన విడుదల చేయనుంది. సకాలం రుతుపవనాల రాక, సాధారణ వర్షపాతంతో వర్షాధార రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దేశంలో అత్యధిక మంది రైతులు వర్షాల మీద ఆధారపడి పంటలు ఖరీఫ్ పంటలను పండిస్తున్నారు. వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ లేదా తక్కువ ఉన్నా ఇటువంటి ప్రాంతాల్లోని రైతులు భారీగా నష్టపోయే వీలుంది. అయితే గతఏడాది ఖరీఫ్ సీజన్‌లో కూడా ఇలాగే వాతావరణసంస్థలు అంచనా వేసినా రుతుపవనాల రాకతోపాటు, వర్షపాతంలో లోటు ఏర్పడింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేవ్‌తో పాటు, పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి చివరకు రిజర్వాయర్లలో నీరు లేక ఖరీఫ్ పంటలు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఖరీఫ్ సీజనుపై తెలుగు రాష్ట్రాల్లో ఒక పక్క ఆందోళన ఉన్నా, మరోపక్క ఆశాజనకంగా ఉంటుందనే ఆశ కూడా రైతుల్లో ఉంది. వచ్చే ఖరీఫ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎరువులపై భారీగా రాయితీని ఇచ్చేందుకు కేంద్రం రూ.24,420 కోట్లను కేటాయించింది. దీంతో ఖరీఫ్ పంటకు ఫాస్పేటిక్, పొటాష్ తదితర ఎరువులపై సబ్సిడీగా ఖర్చు చేయనుంది. నత్రజని కిలోకు రూ.47.02, ఫాస్పేట్ రూ.28.72 ,పొటాష్ రూ.2.38, సల్ఫర్‌పై సబ్సిడీగా కిలోకు రూ.1.89గా నిర్ణయించింది. డిఏపికి 50 కిలోలబస్తాకు రూ.1,350,ఎంఒపి ఒక్కో బ్యాగ్‌కు రూ.1,670, ఎన్‌పీకేకు రూ.1,470 చొప్పున అందుబాటులో ఉంచుతోంది.కాగా తెలంగాణలో వచ్చే నెలలోనప్రారంభమయ్యే ఖరీఫ్ (వానాకాలం) సీజనులో అన్ని పంటలూ కలిపి మొత్తంగా 1.50 కోట్ల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా. ఇందులో ప్రధానంగా 65 లక్షల ఎకరాల్లో వరి, మరో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి ఉంటుంది. అలాగే 10లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, సోయాబీన్, కందులు 5 లక్షల ఎకరాలు, మినుములు, చిరుధాన్యాల తదితర పంటలు కలిపి మరో 2 లక్షల ఎకరాల్లో, వేరుశెనగ, పెసలు, జొన్న లక్షఎకరాల చొప్పున సాగు చేస్తారని



అంచనా. ఇందుకుగాను 16.50 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 121.16 లక్షల ప్యాకెట్ల పత్తి, 48 వేల క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేస్తోంది. ఇక 4.50లక్షల టన్నుల యూరియాను బఫ్ స్టాక్‌గా ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల టన్నుల మేరఎరువులు అవసరం అవుతాయని ప్రతిపాదించింది. ఇందులో ఒక్క యూరియానే 10.40లక్షల టన్నులు వినియోగం అవుతుందని లెక్కకట్టింది. డిఏపి 2.40 లక్షల టన్నులు, ఎన్‌పికె 10 లక్షల టన్నులు, ఎంఒపి 60 వేల టన్నులు, ఎస్ఎస్‌పి 1 లక్ష టన్నుల మేర రైతులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది.అలాగే అత్యధికంగా మే, జూన్ నెలల్లో ఒక్కో నెలకు 4.60 లక్షల టన్నుల చొప్పున ఎరువులను సిద్ధం చేయనుంది. ఈ విధంగా ఈరెండు నెలలకు 9.20లక్షల టన్నుల ఎరువులను కేటాయించనుంది.ఇక ఖరీఫ్ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున పెంచుతూ రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరికి రూ.45 వేలు, విత్తన వరి రూ.50 వేలు, జొన్న రూ.20 వేలు, సజ్జ రూ.17 వేలు, మొక్కజొన్న రూ.34వేలు,కంది రూ.24 వేలు, మినుము రూ.21 వేలు, పెసర రూ.22 వేలు, వేరుశెనగ రూ.30 వేలు, నువ్వులు రూ.21 వేలు, పత్తి రూ.46 వేలు, చెరకు రూ.84 వేలు పెంచుతూ సిఫారసు చేసింది. అయితే ఏటా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా మాత్రం ఈ పెంపుదల ఉండటం లేదు. దీంతో వచ్చే పంటలు పండించేందుకు అవసరమైన పెట్టుబడి కోసం ప్రైవేటుకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది. మరోపక్క ఖరీఫ్ నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది.ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఇందులో రాష్ట్ర వాటాగా ఖరీఫ్, రబీ సీజన్లకు రూ.3 వేల కోట్ల మేర భరించాల్సి ఉంటుందని అంచనా. పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 2019-20 సంవత్సరం నుండి పంటల బీమాను గత ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడ గండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమాలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్‌లోఅన్ని పంటలు కలిపి దాదాపు 90 లక్షల ఎకరాల్లో సాగు చేసేవీలుంది. ఇందులో వరివిస్తీర్ణం సుమారు 41 లక్షల ఎకరాలు కాగా, వేరుశెనగ 19 లక్షల ఎకారాలు, 15 లక్షల ఎకరాల్లో పత్తి, 7 లక్షల ఎకరాల్లో కందులు, 4లక్షల ఎకరాల్లో చెరకు, 3లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసే వీలుంది.ఇందుకు గాను మొత్తం సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 7 లక్షల క్వింటాళ్ళ వరకూ విత్తనాలను సబ్సిడీపై అందించాలని ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిర్ణయించింది. వరి విత్తనాలను జూన్ మొదటి వారంలో, వేరుశెనగ విత్తనాలను ఈ నెల మూడవ వారం నుండి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గిరిజన ప్రాంతాల్లో వరి, వేరుశెనగ విత్తనాలను త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఖరీఫ్ సీజనుకు సంబంధించి పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ద్వారా అందించే ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో విత్తనాలతో పాటు దాదాపు 19లక్షల టన్నుల ఎరువులను కూడా ఖరీఫ్ సీజన్‌ల పంపిణీ చేయనుంది. ప్రధానంగా రైతులకు ఎరువుల కొరత రాకుండా ఆర్బీకేల్లో సుమారు 2 లక్షల టన్నుల వరకూ ఎరువులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.ఇక ఈ ఆర్బీకేల ద్వారా వచ్చే ఖరీఫ్ సీజనులో 30 శాతం ఎరువులు, 10శాతం పురుగు మందుల పంపిణీ చేపట్టాని లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ●


ఖరీఫ్ సీజను ముంచుకొస్తుండగా, మరోవైపు దేశంలో వాతావరణం నప్రధానంగా వేసవి, రుతుపవనాల పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయి. ప్రధానంగా ఖరీఫ్ వ్యవసాయ నైరుతి రుతుపవనాలపైనే ఆధారపడిఉంది. సకాలంలో రుతుపవనాలు వచ్చి, సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు ముందుకు సాగే అవకాశం ఉంటుంది.ఏప్రిల్ నుండిజూన్ మధ్య కాలంలో గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు వేడి గాలులకు గురయ్యే ప్రాంతాలుగా అంచనా వేసింది.అధిక సంఖ్యలో రోజుల తరబడి వేడితరంగాలు వీయడంతో ముఖ్యంగా దీనిప్రభావం వ్యవసాయంపై పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి తగినట్లుగా ఈవేసవిలో రిజర్వాయర్లలో నీటిమట్టాల స్థాయి గణనీయంగా తగ్గడం ఆందోళన కళిగించే అంశం. గత ఏడాది ఇదే సమయంలో 43 శాతంగా ఉన్న రిజర్వాయర్లలోని నీటి మట్టాలు ప్రస్తుతం 36శాతం వద్ద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు సమయానికి రావడం చాలా ముఖ్యం. సకాలంలో రుతుపవనాలు వచ్చి వర్షాలు కురియాల్సిన అవసరం ఉంది. లేకుంటే దాని ప్రభావం ఖరీఫ్‌పంటల సాగుపై చూపే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా 150 రిజర్వాయర్లను కేంద్ర జలసంఘం ప్రతీ వారం పర్యవేక్షిస్తుంది.పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్ఆర్ఎల్)వద్ద మొత్తం ప్రత్యక్షసామర్థ్యంసుమారు 179 బిలియన్ క్యూబిక్ మీటర్లుగాఉంది. దేశంలోని రిజర్వాయర్లలో నీటి మాట్టాలు పెంచే విషయంలో వర్షాలు చాలాముఖ్యం. రుతుపవనాలు సాధారణంగా జూన్ నుండి సెప్టెంబరు కాలంలో అందుతాయి. అక్టోబరు, డిసెంబరు మధ్య తక్కువ కాలవ్యవధి ఉన్నఈశాన్య రుతుపవనాలకు పరిమితమైన రాష్ట్రాలు లోబడి ఉంటాయి.ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్ మధ్యస్థ పరి స్థితులున్నాయి. తాజా మాన్‌సూన్ మిషన్ క్లైమేట్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ (ఎంఎంసిఎఫ్ఎస్) అంచనా ప్రకారం ఎల్‌నినో పరిస్థితి యొక్క బలం రాబోయే ఖరీఫ్ సీజనులో బలహీనపడి తర్వాత తటస్థంగా మారే అవకాశం ఉంది.

ఒడిశా

# మళ్లీ అదే గాలి!

ఎ.వి.వి ప్రసాద్

అందరిదీ ఒకదారి..ఒడిశాది మరోదారి అంటుంటారు. దానికి కారణం సిఎం నవీన్‌పట్నాయక్ విలక్షణ విధానాలే. ఆయన ఎవరికీ శత్రువుకాదు. కానీ రాసుకు పూసుకు తిరిగే మిత్రుడూ కాదు. అటు లోక్‌సభ ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి కూడా ఇప్పుడే ఎన్నికలు జరుగుతూండడంతో నవీన్‌ను ఎలాగైనా తమవైపు తిప్పుకొనడానికి బిజెపి, కాంగ్రెస్‌లు ప్రయత్నించి విఫలమైన తరుణంలో ఒడిశాలోఎటువంటి ఫలితాలు లభిస్తాయనేది ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. తండ్రి బిజూపట్నాయక్ కంటె ఒడిశాలో బలమైనముద్ర వేసిన నేతగా, సిఎంగా నవీన్‌కు దేశమంతా మంచి పేరు ప్రతిష్టలే ఉన్నాయి. ఏవోకొన్ని ఆరోపణలున్నా అవినీతి కుంభకోణాలలో వినిపించని పేరు ఆయనది. 'నేను, నారాష్ట్రం' అనుకోవడమే తప్ప జాతీయ రాజకీయాలలోకి ఎగబాకాలనీ, ప్రధానమంత్రి కావాలనీ తపించని నేత కూడా ఆయనే. ఆయన సమకాలికులలో ఇతర సిఎం లందరూ ఏదోవిధంగా జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పి పిఎం అవ్వాలనుకున్నవారే.మమత, మాయావతి, జయలలిత, చంద్రబాబు, ములాయంసింగ్..ఇలా చాలామంది ముఖ్యమంత్రులు జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పారుగాని, నవీన్ మాత్రం ఒడిశా దాటి వెళ్లడానికి అంతగా ఎప్పుడూ ప్రయత్నించలేదనే చెప్పాలి. అందుకేనేమో! సిఎంగా దేశంలో సరికొత్త రికార్డు సృష్టించిన జ్యోతిబసు కంటె ముందుకు వెళ్లారు. సిక్కిం మాజీ సిఎం పవన్‌కుమార్ చామ్లింగ్ ఒక్కరికే 24సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన రికార్డు ఉంది. ఆయన తర్వాత ఇంతకుముందు బెంగాల్ మాజీ సిఎం జ్యోతిబసు రెండోస్థానంలో ఉన్నారు. కానీ ఇప్పుడాస్థానాన్ని నవీన్ పట్నాయక్ ఆక్రమించారు. ప్రస్తుతం ఐదోసారి సిఎంగా కొనసాగుతున్న నవీన్ వచ్చేవారం ఒడిశా అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తే దేశంలో అత్యధికకాలం పదవిలో ఉన్న సిఎం స్థానాన్ని అధిరోహిస్తారు. 1997 నుంచి బిజూ జనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడిగా ఉన్న నవీన్ ఈసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోనడానికి బిజెపి చాలా గట్టి ప్రయత్నాలే చేస్తోంది. నిజానికి ప్రధాని మోడీకి నవీన్ మిత్రుడే. అందుకే పొత్తు పెటుకోవాలని బిజెపి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ వాటన్నిటిని సున్నితంగానే తిరస్కరించి బిజెడి ఒంటరిగానే బరిలోకి దిగింది. గతంలో 2000 సంవత్సరంలో బిజెపితో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నవీన్ తర్వాత పొత్తు బెడిసికొట్టడంతో ఒంటరిగానే దూసుకుపోతున్నారు. బిజూపట్నాయక్ అంటే ప్రధాన మోడీకి చాలా ఇష్టం. ఆ కారణంతోనే ఈ ఎన్నికలలో బిజెడితో పొత్తుకుదుర్చుకుని ఎంపి సీట్లు మరిన్ని సాధించాలని మోడీ ప్రయత్నించారు.



నవీన్ పట్నాయక్

అయితే అది సాగకపోవడంతో కీలకరాష్ట్రమైన ఒడిశాపై బిజెపి ఆశలు వదులుకో వలసిన పరిస్థితి ఏర్పడింది. బిజెపి పూర్తిగా మోడీ ఆకర్షణపైఆధారపడి ఉన్నట్లుగా, బిజెడి నవీన్ పట్నాయక్‌పై ఆధారపడి ఉంది. అయితే వారిద్దరి మధ్య పొత్తు కుదరకపోవడంతో, ఆ అవకాశాన్ని తాను ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ యత్నించింది. ఓట్ల శాతాన్ని పెంచుకొని పూర్వవైభవం సాధించాలన్నది కాంగ్రెస్ ధ్యేయం.బిజెపి, బిజెడి ఒక్కటే అనే వాదనతో కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నా, నవీన్ అభివృద్ధి కార్యక్రమాలు తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని బిజెడి భావిస్తోంది. సీట్ల పంపిణి కుదరకపోవడంతో ఆ రెండుపార్టీలు దూరంగానే ఉన్నా లోపాయికారీగా మద్దతు ఇచ్చుకుంటున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది.గతంలో బిజెడి, కాంగ్రెస్ మధ్య పోటీ ఎక్కువ ఉండేది. 2019లో కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి బిజెపి ముందుకు వచ్చింది. ఆ సంవత్సరం బిజెడి 12 లోక్‌సభ, 112 అసెంబ్లీ సీట్లు దక్కించుకోగా, బిజెపి 8 లోక్‌సభ, 23 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ, 9అసెంబ్లీ సీట్లు మాత్రమే లభించాయి. ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ఒక ప్రతిపక్షంగా కూడా కనిపించలేకపోయింది. గతంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరువాత క్రమంగా పట్టు కోల్పోవడంతో బిజెడి తెరపైకి వచ్చింది. అధికారంలో బిజెడి కొనసాగినా, బిజెపి కూడా ఆతానులో ముక్కలాగే చెలామణి అయింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పూర్తిగా నష్టపోయింది. 2019లో బాగా బలహీనపడి మూడోస్థానానికి వచ్చిన కాంగ్రెస్ ఈసారి బిజెడి, బిజెపి వ్యతిరేక ఓట్లు సాధించేందుకు గాలం వేస్తోంది. కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగితే దాని వల్ల బిజెడికి లాభంచేకూరుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బిజెడి మధ్య చీలడంవల్ల ప్రయోజనం బిజెడికే ఎక్కువ కలుగుతుంది. అదే జరిగితే పాతికేళ్ల నవీన్ పాలనకు తెరపడుతుంది. కానీ అది జరగదనీ, ఈపర్యాయం కూడా నవీన్ పట్నాయక్‌నే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందనీ బిజెడి నేతలుపేర్కొంటున్నారు. అసెంబ్లీ దక్కకపోయినా, లోక్‌సభ సీట్లు తమకు ఎక్కువగా లభిస్తే చాలునన్న తీరుతో బిజెపి కనిపిస్తోంది. ప్రధాని మోడీ ఒడిశాలో పలుమార్లు ప్రచారంలో పాల్గొనడమేగాక,ఈసారి పునర్వైభవంతో ఓట్లు సాధించాలని భావించారు. అయితే బిజెడి నిశ్శబ్దంగా ముందుకు దూసుకుపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం లోక్‌సభతోపాటు ఎపి, ఒడిశా, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. రేపు అంటే 13న రాష్ట్రంలో మొదటి విడతపోలింగ్ జరుగనుంది. తర్వాత 20,25, జూన్ 1న జరిగే మరో మూడు విడతల్లో కూడా రాష్ట్రంలో పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో మళ్లీ బిజెడి విజయం సాధిస్తే పట్నాయక్ దేశంలోని ముఖ్యమంత్రులలో అగ్రస్థానం అధిరోహిస్తారనే చెప్పాలి. 21లోక్‌సభ సీట్లలో బిజెపి గత ఎన్నికల్లో 8చోట్ల విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 400 సీట్లు దాటుతాయి. అందుకే అసెంబ్లీ సీట్లలో బిజెపి మద్దతు, లోక్‌సభ సీట్లలో బిజెడి మద్దతు పొందడానికి ఆరెండు పార్టీలు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ఓటర్లు ఏం చెబుతారో చూడాలి. ●

లిథువేనియా

# నౌసేడాకే పగ్గాలు!

గన్ని మోహన్


ఐరోపా ఖండంలోని అత్యంత కీలక దేశంగా ఉన్న లిథువేనియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలు అత్యంత ఆసక్తి చూపిస్తున్నాయి.ప్రస్తుత అధ్యక్షుడు గిటనస్ నౌసేడా రెండోసారి అధ్యక్షపదవి చేపట్టేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలుచేసారు.ఓవక్క ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలో తనపట్టును పెంచుకుంటున్నదన్న భావన పెరుగుతున్న తరుణంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అత్యంతకీలకంగా మారుతున్నాయి. ఇప్పటివరకూ లేని విధంగా లిథువేనియా ద్వంద్వ పౌరసత్వ చట్టం అమలుకు పౌరులు మొగ్గుచూపుతున్నారు. వీటికితోడు ఆర్థికస్థితి పరంగా లిథువేనియా పరిపుష్టిగానే ఉన్నా రాజకీయ చైతన్యం ఎక్కువ.ఈనెల 12వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవాలన్నా 50శాతానికిపైగా ఓట్లు సాధించాల్సి ఉంటుంది. సుమారుగా 30 లక్షలకు మించని జనాభా ఉన్న దేశమైన లిథువేనియా స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత పలు సంస్కరణలు కూడా చేసింది.తూర్పున బెలారస్, ఉత్తరానలాత్వియా, పోలండ్, రష్యాలో భాగంగా ఉన్న కాలినన్‌గ్రాడ్ ఆగ్నేయంగాను ఉన్న లిథువేనియాకు స్వీడన్‌తోకూడా జలవనరుల సరిహద్దులున్నాయి. ఈనెల 26వ తేదీ తర్వాత వెలువడనున్న ఫలితాల్లో నౌసేడాభవిష్యత్తు తేలిపోతుంది. ప్రస్తుత అధ్యక్ష ఎన్నికల్లో దేశభద్రత, విదేశాంగ విధానాలు కీలకంగా పనిచేసాయి. అధ్యక్షుడే ఇక్కడ సాయుధదళాలకు సుప్రీం కమాండర్‌గా ఉంటారు. యూరోపియన్ యూనియన్‌లో చేరిక తర్వాత నాటో సభ్యత్వంతో ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలుకూడా ఎక్కువ ఆసక్తితో ఉన్నాయి. ఉక్రెయిన్‌పై పట్టు సాధిస్తున్న రష్యాఅంతరంగ వ్యూహాలపై ఈదేశంతోపాటు పక్కనేఉన్న ఎస్టోనియా, లాత్వియాలకు కూడా ఆందోళన ఉంది. ఈమూడు దేశాలు కూడా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతర్వాత స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి.యూరో యూనియన్‌లో చేరడంతోపాటు నాటోసభ్యత్వంతో కూడాఉన్నాయి. ఇప్పుడు అదే రష్యాకు కడుపుమంట అవుతున్నది. ఉక్రెయిన్ తర్వాత రష్యా మూడింటిపైనా ఫోకస్ పెంచుతుందన్నఆందోళన ఉన్న తరుణంలో లిథువేనియాలో జరిగినఅధ్యక్ష ఎన్నికలు మళ్లీ నౌసేడాకు అధికారం రావాలనే పౌరులు కోరుకుంటున్నారు. నౌసేడా వాస్తవానికి ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా నిలిచారు. అంతేకాకుండా అనేకమందికి ఆశ్రయం కూడా కల్పించారు. రష్యా అణిచివేతకు గురైన వేలాది మందితోపాటు బెలారస్‌నుంచి వచ్చిన పౌరులకు ఆశ్రయం కల్పించింది. 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎన్నికైన నౌసేడా మరోసారి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేందుకు శక్తివంచనలేకుండా



గిటనస్ నౌసేడా

వ్యూహాలు అమలు చేస్తున్నారు.ప్రత్యర్థులుప్రముఖ న్యాయవాది ఇగ్నాస్‌వేగేలేతోపాటు ప్రధాన మంత్రి ఇన్‌గ్రిడా సైమోనైట్‌కూడా పోటీలో ఉన్నారు. ఓటర్లలో ఎక్కువమంది నౌసేడాకే మద్దతిస్తున్నారని కూడా కచ్చితంగా చెప్పలేని స్థితి నెలకొంది. నౌసేడా కంటే ప్రధాని ఇన్‌గ్రిడా సైమోనైట్‌కు పాలనానుభవం ఎక్కువ ఉన్నందున అటువైపు కూడా మొగ్గుచూపిస్తున్నారు. ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సైమోనైట్ 2020లో ప్రధానిగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలపరంగా సర్వేలను చూస్తుంటే రెండోస్థానంలో ప్రధాని ఇన్‌గ్రిడాలు నిలిచారు.వీరిద్దరూ కూడా ఉక్రెయిన్‌కు మద్దతిచ్చినవారే. మిలిటరీసాయం అందించినవారే.అదే ఇపుడు చిక్కులు తెస్తోందని పౌరులు కలవరపడుతున్నారు. నాటో సభ్యత్వంతోపాటు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయంపై రష్యా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. అందులోనూ పుతిన్ దృష్టిపెట్టాడంటే కక్ష సాధించుకునేంతవరకూ ఎవ్వరినీ వదలరన్నది నగ్నసత్యం. అందువల్లనే ఈమూడుదేశాలు తమభవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నాయి.దీనికితోడు వీరిద్దరూ కూడా రక్షణరంగ వ్యయాన్ని జిడిపిలో నాలుగుశాతానికి పెంచారు. ఈ పెంపువెనుక ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం ఉందనే రష్యా అనుమానిస్తోంది. అందువల్ల ఉక్రెయిన్ స్వాధీనం తర్వాత రష్యా తప్పకుండా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న ఈమూడు దేశాలపైనా దృష్టిసారించే అవకాశం లేకపోలేదు. ఈ అంశాన్ని ఇక పక్కనపెడితే ఇప్పుడు దేశపౌరులు ద్వంద్వ పౌరసత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి. నౌసేడా అధికారంలోకి వస్తే ఈ ద్వంద్వ పౌరసత్వంకోసం ప్రాధాన్యతనివ్వాల్సి ఉంది. ఇప్పటివరకూ ఉన్న నిబంధనలు చూస్తేమరోదేశ పౌరసత్వం కోరుకుంటే లిథువేనియా పౌరసత్వాన్ని వదులుకోవాలి.ద్వంద్వ పౌరసత్వం కావాలని మెజార్టీ పౌరులు కోరుతున్నారు. ఇందుకోసం స్నేహపూర్వక దేశాల పౌరసత్వం తీసుకోవచ్చన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.2019లో ఒకసారి ప్రయత్నించినా రిఫరెండమ్‌లో 50కంటే తక్కువ శాతం రావడంతో ప్రయత్నం విఫలం అయింది. ఈద్వంద్వ పౌరససత్వం వల్ల జనాభా 35లక్షల నుంచి 28 మిలియన్లకు తగ్గిపోయిందన్నభావన పాలకుల్లో ఉంది.రాజ్యాంగసవరణకు విముఖంగా ఉన్నా మెజార్టీ ప్రజల మనోభావాలను గుర్తించకపోతే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టం అన్న భావన పెరిగింది. ఇందుకోసం 1992 నాటి రాజ్యాంగానికి విధిగా మళ్లీ సవరణలు చేయాల్సిందే. జన్మతహా లిథువేనియా పౌరసత్వం ఉండి తమ మిత్రదేశాల్లో ఏదోఒక దేశం పౌరసత్వం పొందేందుకు వీలుగా సవరణలు తీసుకురావాలి.వాస్తవానికి ఐరోపా కూటమిలో ఏదేశంలో పౌరసత్వం ఉన్నా ఆకూటమి దేశాల్లో స్వేచ్ఛగా పర్యటించేందుకు కొంత వెసులుబాటుఉంది. లిథువేనియాపరంగా చూస్తే దేశ పౌరులుయూరోయేతర దేశాల్లో పౌరసత్వం ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆర్థిక సుస్థిరత,స్వేచ్ఛా జీవనశైలికి పెట్టింది పేరుగా ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికల రాజకీయాలు ఇప్పుడు ఈ ద్వంద్వ పౌరసత్వం చుట్టూ తిరుగుతున్నాయి. అందువల్లనే ఇప్పుడు నౌసేడా ద్వంద్వపౌరసత్వం పట్ల సానుకూలంగానే ఉండటంతో ఎన్నికల్లో ఆయనదే మళ్లీ హవా అని తేలిపోయింది. ●

# అంబేద్కర్ లౌకిక వాదాన్ని వక్రీకరిస్తున్న పార్టీలు!



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో సూర్యతాపంతోపాటు ఎన్నికల వేడి పెరుగుతుంది.2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడి ముబ్బడిగా కురిపిస్తున్నారు అన్ని పార్టీలవారు. అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. రాజ్యాంగానికి, పోయిన ఐదేళ్లలోనే ఎన్డీయే కూటమి తూట్లు పొడుస్తూ వచ్చింది. ముఖ్యంగా భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి, వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీయే ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరిట కాంగ్రెస్ ఏప్రిల్ ఆరున మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోడీ ఇటీవల నేనేఅసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. పైగా అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రంపై వివరణ ఇస్తూ భారతదేశంలో దళితులు అస్పృశ్యత నుంచి బయటపడటానికి కారణం మనుస్మృతి భావజాల ప్రచారమేనని నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశంలో అస్పృశ్యత నివారణ కాకుండా భారతదేశం తాత్కాలికంగా రాజకీయంగా స్వాతంత్ర్యం పొందవచ్చు. కానీ అది ఎప్పుడూ ఇతర దేశాలకు తాకట్టులో ఉంటుంది. ఈసందర్భంగా ఆయన దళితులకు పిలుపునిస్తూ ఈ దుర్భరమైన, దుస్సాహసమైన దారుణమైన జీవితాలతో భూమికి భారంగా మీరు జీవించడానికి కారణం వర్ణవాదం, కులవాదం, అస్పృశ్యత ఆచరణ. వీటిని మీరు ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజలను చైతన్యవంతులు చేయడంలో కొత్త పుంతలు తొక్కారు. ఆయన నిర్మాణ కర్త. భారతదేశాన్ని పునర్మించి ఎన్నో ప్రాజెక్టులు, కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలు అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక శాస్త్రవేత్త, దళితులకు శ్రమ నుండి సంపదను సృష్టించి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు. దళితులకు ఆత్మగౌరవంగా బతకడం నేర్పారు. శ్రమతో బతకండి సంపదలు సృష్టించి మిగుల్చుకోండి. కొంత సంపద మీ సమాజానికి వినియోగించండి. చెడ్డ అలవాట్లు మానుకోండి. నీతిగా బతకండి. నిజాయితీగా జీవించండి. ఆత్మీయంగా ఉండండి. ఆహారం పంచుకోండి అని దళితులకు బోధించారు. అందుకే అంబేద్కర్ మహా బోధకుడు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన భావాలను వక్రీకరించడం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగింది. బిజెపి వాళ్లు, ఆర్ఎస్ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ముఖ్యంగా అంబేద్కర్ ప్రపంచ మేధావిగా వెలుగొందడానికి కారణం మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడమే. భారత రాజ్యాంగం 15వ ఆర్టికల్ కులతత్వాన్ని పూర్తిగా నిరాకరిస్తుంది. 17వ ఆర్టికల్ అస్పృశ్యత నివారణను స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా అంబేద్కర్ కులం భారతదేశ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉన్నతికి గొడ్డలిపెట్టు అని చెప్పారు. కులం ఒక మురికి కూపం అని, అందులో జొరబడ్డ వారు జ్ఞానసముపార్జన చేయలేరని, సమాజాన్ని సమతుల్యంగా చూడలేరని, సామాజిక భవితవ్యానికి బాటలు



వేయలేరని, అంబేద్కర్ స్పష్టం చేశారు. అందుకే ఆయన 'రెనడే, గాంధీ, జిన్నా' అనే గ్రంథంలో వ్యక్తి ఎంత గొప్పవాడైనా భారతదేశంలో వర్ణతత్వం, కులతత్వం మూఢాచారం, స్త్రీ ద్వేషం ఉన్నవాడు ఒక సందేశకుడిగా ఎదగలేడని స్పష్టం చేశారు. ఇందులో ఆయనే వ్యక్తిత్వ నిర్మాణ సూత్రాలను రెనడేని అన్వయిస్తూ రెనడే బ్రాహ్మణుడిగా పుట్టినా ఒక సంస్కర్తగా, ఒక పరిణామ వాదిగా, ఒక విద్యున్నత భావ ప్రభంజనుడిగా ప్రజ్వలించడానికి కారణం ఆయనలోని కులరహిత భావ చైతన్యమే అని స్పష్టం చేశారు. అదే మహాత్మాగాంధీ వర్ణతత్వాన్ని సమర్థిస్తున్నారు. జిన్నా మతతత్వాన్ని సమర్థిస్తున్నారు. అందువల్ల భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం మత,వర్ణ, వాద ఘర్షణలలో కకావికలం అవుతుందని చెప్పారు. డాక్టర బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ జ్ఞాన తత్వజ్ఞుడు ప్రతి రాజకీయవాదికి రాజ్యాంగం అనేది దిక్సూచిగా ఉండాలి. రాజ్యాంగేతరమైన భావాలు కలవాళ్లు తమ సొంత భావాలతో సంస్థలు నిర్మించుకొని వాటికోసం పోరాడాలి తప్ప రాజ్యంలోకి ప్రవేశించి వారి భావజలాలను ప్రజల మీద రుద్దకూడదు అని అంబేద్కర్ చెప్పారు. నేడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండటానికి పార్లమెంటు సభ్యులే కారణం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేనివారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంటు నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు,రాష్ట్రాన్ని గురించి కానీ, నియోజకవర్గ సమస్యలను గురించి కానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల పార్లమెంట్లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది? స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి? కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి? పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద దేశవ్యాప్తంగా చర్చించే వాళ్లు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంటు భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపిలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చేస్థాయికి పార్లమెంటు దిగజారింది. ప్రతి పార్లమెంటు సభ్యుని చేతిలో భారత రాజ్యాంగ ప్రతి ఉండాలని నిబంధన నియమించాల్సిన సందర్భం ఇది. పెద్దపెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్లు, విజ్ఞత ఉన్నవాళ్లు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం ఏమిటి అంటే రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరుగుతుంది. ముఖ్యంగా భారతదేశం యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తుమందులు తీసుకుంటున్నారు. నల్లమందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమోరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెరస్ వంటి వాటితోపాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకొని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు.ప్రపంచ జనాభాలో సుమారు 10శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మనదేశంలో యువత 30శాతం మంది మాదక ద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారు. 1986 మార్చి 17న నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్ కారణంగా 1.5లక్షల మంది మరణించారు. దీనంతటికీ కారణం మతంమత్తును ప్రచారంచేయడం, జ్ఞానశూన్యులుగా యువతను తయారు చేయడం.ఎన్నికల సందర్భంగా ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలు,అసత్యభాషణలు రాజకీయ నాయకులు మానివేసి రాజ్యాంగం ఇచ్చిన మాట్లాడే హక్కుకు సత్య పరిమళాలు ప్రసరింప చేసినట్లయితే దేశంలో ప్రజాస్వామ్యం,సామ్యవాదం, లౌకికవాదం, కుల నిర్మూలన భావం, స్త్రీ విముక్తి భావన, స్త్రీ విముక్తి ఆచరణ, మానవ హక్కుల పర్యవేక్షణ జరుగుతాయి.అంబేద్కరయే లౌకికవాద దృక్పథానికి దిక్సూచి. ఆ మార్గంలో నడవాలి. ●

# కాంగ్రెస్‌కు విపక్ష హోదా కూడా దక్కదు

## ప్రధాని మోడీ జోస్యం



ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 యేళ్ల క్రితం ఈరోజే అటల్‌బిహార్‌వాజపేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణ

**భువనేశ్వర్, మే 11:** భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ నెల 13న ఒడిశాలో కీలకమైన లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని,విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు. **కాంగ్రెస్‌కు 50 సీట్ల కంటే తక్కువే:** జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడారావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోడీ అన్నారు.

మైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోడీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాతకూడా కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించ లేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటుచాలా ముఖ్యమంత్రి, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి విజయానికి సహకరించాలని మోడీ పిలుపునిచ్చారు. **ఒడిశాలో ఎన్ని జిల్లాలు ఉన్నాయో పేపర్ చూడకుండా చెప్పండి?: సిఎం నవీన్‌కు మోడీ సవాల్** ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటి. ఒడిశాలో మాత్రం అధికార బిజెడి, విపక్ష బిజెపి మధ్య మాత్రం పెద్దగా విమర్శలు చోటుచేసుకోవు. ఆసక్తికరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కాంధమాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి, బిజెడి నేత నవీన్‌పట్నాయక్‌కు సవాల్ విసిరారు.ఒడిశాను సుదీర్ఘకాలంగా పాలించిన పట్నాయక్ పేపరు చూడకుండా అన్ని జిల్లాల పేర్లు చెప్పాలని ఛాలెంజ్ చేశారు. జిల్లాల పేర్లే ఆయన చెప్పలేకపోతే మీ బాధ ఆయనకు ఎలా తెలుస్తుంది?' అని ప్రధాని నిలదీశారు. రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ప్రభుత్వానికి నమ్మిక లేదని తాను అనుకుంటున్నానని, ఒడిశా గణనీయంగా అభివృద్ధి చెందడానికి అపనమ్మకమే అవరోధంగా నిలుస్తోందని అన్నారు. పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మోడీ అన్నారు.

## అఫ్ఘాన్‌ను ముంచెత్తిన వరదలు: 300మంది మృతి



**కాబూల్,మే 11:** తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘానిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. ఉత్తర అఫ్ఘానిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది.దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి,ప్రాణ నష్టం సంభవించింది.ఉత్తర అఫ్ఘానిస్తాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 వందలమంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికి పైగా గాయ పడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్‌లోని ఐదు జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్టు తెలిపారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలూ ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటు వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకు పోయిన పరిస్థితి రంగంలోకి దిగి అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు.ప్రజలు ఎటువెళ్లలేక ఇళ్లలోన చిక్కుకుపోయిన పరిస్థితి. వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. కాబూల్‌కు ఉత్తర అఫ్ఘానిస్థాన్‌ను కలిపే రహదారి మూసివేసినట్లు అధికారులు తెలిపారు.ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదుల, పాఠశాలలు దెబ్బతిన్నట్టు తెలిపారు.

## బాలుడి మృతదేహాన్ని వదలి..బాధలో ఉన్న పేరెంట్స్‌ను తీసుకెళ్లిన విమానం



**ఇస్లామాబాద్, మే 11:** ఆరేళ్ల కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్న పేరెంట్స్‌కు ఆ విమానయాన సంస్థ మరింత దుఃఖాన్ని మిగిల్చింది. బాలుడి మృతదేహాన్ని వదిలి కేవలం తల్లిదండ్రులను తీసుకెళ్లింది. ఎయిర్‌పోర్టుకు చేరిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ ఆ విమానయాన సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఈ సంఘటన జరిగింది. పివోకేలోని స్కర్దులో కత్షి గ్రామానికి చెందిన ఆరేళ్ల ముజ్తబా శరీరంలో కణితి ఏర్పడడంతో అనారోగ్యానికి గురయ్యాడు. రావల్పిండిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ బాలుడు మరణించాడు. కాగా, కుమారుడి మృతదేహాన్ని సొంత గ్రామానికి రోడ్డు మార్గంలో తరలించేందుకు ఒకరోజు సమయం పట్టడంతో విమానంలో తరలించాలని తల్లిదండ్రులు భావించారు. బాలుడి మృతదేహాన్ని ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టుకు చేర్చారు. అయితే తీవ్ర విషాదంలో మునిగిన ఆ పేరెంట్స్‌కు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది షాక్ ఇచ్చారు. మంత్రి కోసం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఆ విమానం ఉద్దేశపూర్వకంగా బాలుడి మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో వదిలేసినట్లు ఆ దేశ మీడియా ఆరోపించింది. మరోవైపు స్కర్దు ఎయిర్‌పోర్ట్‌లో ఆ విమానం ల్యాండైన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఆ విమానయాన సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొరపాటు జరిగిందని, దీనిని సరిదిద్దుతామని పిఐఎ వివరణ ఇచ్చింది.

## బహిరంగ చర్చకు సిద్ధమైన రాహుల్ గాంధీ..బిజెపి నేత సెటైర్లు

**న్యూఢిల్లీ,మే 11:** లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చలో పాల్గొనాలని కోరుతూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో సహా కొంతమంది ప్రముఖులు ఇటీవల మోడీ, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. ఆ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రధాని అందుకు అంగీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి మోడీతో చర్చకు సిద్ధమైన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై ఆయనకున్న అవగాహనను, ఆయన స్థితిగతులను త్రివేది ప్రశ్నించారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుధాన్షు త్రివేది విరుచుకు పడ్డారు. అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేయలేని వ్యక్తి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 'మీ పేరు రాహుల్ గాంధీ' అని ఎగతాలి అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్ గాంధీ ఈ సారి రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో



ఉన్నారు. అయితే అమేథీ నుంచి రాహుల్ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిషోర్ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు.

## గవర్నర్ విడియోల పెన్‌డ్రైవ్ ఉంది..మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



**కోల్‌కతా,మే 11:** రాజ్‌భవన్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారంలో గవర్నర్ చూపించిన వీడియో ఎడిటెడ్ అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తన వద్ద ఫుల్ వీడియో పెన్‌డ్రైవ్ ఉందన్నారు.పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ పై ఓ మహిళ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆ ఆరోపణలను ఖండించిన గవర్నర్.. ఘటన జరిగినట్లు చెబుతున్న మే 2వ తేదీకి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీని సాధారణ పౌరులకు చూపించారు.దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆ వీడియోలు ఎడిటెడ్ అని ఆరోపించారు. గవర్నర్ ఇంకా తన పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.'ఎడిట్ చేసిన వీడియోను గవర్నర్ విడుదల చేశారు. నేను మొత్తం ఫుటేజీ చూశారు. అందులో దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలున్నాయి.దీంతో పాటు మరికొన్ని వీడియోల పెన్‌డ్రైవ్ నా దగ్గర ఉంది. ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరంగా ఉంది' అని దీదీ దుయ్యబట్టారు.'దీదీగిరి సహించబోమని గవర్నర్ అంటున్నారు. కానీ ఆయన దాదాగిరి ఇక పని చేయదు. మహిళలపై వేధింపులకు పాల్పడిన ఆయన పదవి నుంచి దిగిపోవాలి. ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదో కారణాలు చెప్పాలి. ఆయన గవర్నర్‌గా ఉన్నంతకాలం నేను రాజ్‌భవన్‌కు వెళ్లను'అని మమత అన్నారు. గత నెల 24న, ఈనెల 2న గవర్నర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్టు మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగ విషయమై తనను గవర్నర్ రెండుసార్లు పిలిపించారని, ఆ రెండు సందర్భాల్లో వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఆరోపించారు. అయితే వీటిని ఆనంద్‌బోస్ కొట్టిపారేసారు. ఈ క్రమంలో నాటి సీసీ టీవీ దృశ్యాలను గవర్నర్ సాధారణ పౌరులకు చూపించారు. అయితే, దీనిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.తన ముఖాన్ని బ్లర్ చేయకుండా వాటిని బయటపెట్టారని ఆవేదన చెందారు. దీనిపై రాష్ట్రపతికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

## జునాగఢ్‌జిల్లా బిజెపిలో లుకలుకలు
## బిజెపి అభ్యర్థి ఓటమికి పార్టీనేతల కుట్రలు

**అహ్మదాబాద్, మే 11:** మూడో దశ సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్ స్థానాలకు ఎన్నికలు ముగిసినా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌మాజీ సభ్యుడు బిజెపిలో ఇటీవలే చేరిన అరవింద్ లాదాని పార్టీఅధ్యక్షుడు సిఆర్‌పాటిల్, ప్రధానకార్యదర్శి రత్నాకర్‌కు లేఖరాస్తూ తన ఓటమికి మాజీ మంత్రి జవహర్ చావ్డా కుటుంబం పనిచేసిందని ఆరోపించారు. మనవదార్‌ఉప ఎన్నికలో జవహర్ కావాలనే తన ఓటమికి కృషిచేసారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలతోపాటే ఐదు అసెంబ్లీ స్థానాలకు గుజరాత్‌లో ఈనెల 7వ తేదీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. లాదాని మనవదర్ స్థానంనుంచి పోటీచేసారు. ఈస్థానం జునాగఢ్ జిల్లాలో ఉంది. మనవదర్ ఎమ్మెల్యే జవహర్ చావ్‌డా ఆయన కుమారుడు కూడా తన ఓటమికి ప్రచారంచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ చావ్‌డా, జవహర్ కుమారుడు సుమారు వెయ్యిమంది బిజెపికార్యకర్తలతో తన ఫ్యాక్టరీలో రహస్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసభలోనే చావ్డాకుమారుడు కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారని, తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందామని పిలుపు ఇచ్చాడని లాద్వాని తన ఫిర్యాదులో వివరించారు. జవహర్‌చావ్డా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంనుంచి లాదాని చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఇపుడు అదే కక్షతో తన ఓటమికి తండ్రీకొడుకులు పనిచేసారని లాదాని రాష్ట్ర బిజెపి హైకమాండ్‌కు ఫిర్యాదు చేసారు.



## బిజెపి నేతపై లైంగిక వేధింపుల కేసు



**బెంగళూరు, మే 11:** కర్ణాటకలో ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులతో జెడిఎస్ సతమతం అవుతుంటే ఇపుడు బిజెపికి కూడా అదే సమస్య వచ్చిపడింది. బిజెపి నాయకుడు దేవరాజె గౌడ ఒకదళిత మహిళపై గడచిన పదినెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆ మహిళ ఫిర్యాదుచేయడంతో దేవరాజును కూడా పోలీసులు అదుపులోకితీసుకున్నారు. హసన్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏప్రిల్1వ తేదీనే పోలీసులు కేసునమోదుచేసారు. ప్రజ్వల్‌రేవణ్ణ సెక్స్‌కుంభకోణాలు వెలుగులోకి రావడంతో ఇపుడు దేవరాజ్‌గౌడ కేసు కూడా వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా దళిత మహిళ గౌడపై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదుచేసారు. చిత్రదుర్గలో అదుపులోనికి తీసుకున్న పోలీసులు హసన్‌కు తీసుకువచ్చి కేసు విచారణచేస్తున్నారు. గతంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల గురించి ఇదే దేవరాజ్ బిజెపి నాయకత్వానికి ఫిర్యాదులుచేస్తూ హసన్ టికెట్‌మళ్లీ ఆతడికే ఇవ్వవద్దని కూడా పార్టీ హైకమాండ్‌ను హెచ్చరించారు. తన ఆస్తుల అమ్మకానికి సంబంధించి సాయం చేస్తానని నమ్మబలుకుతూ దేవరాజ్ గడచిన పదినెలలుగా తనపైలైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమహిళ ఆరోపించింది. ఆమహిళ భర్తకూడా గౌడపై ఫిర్యాదుచేస్తూ తన ఇంట్లోకిచొరబడి దూషిస్తూ తనను బెదిరించారని వేరొక ఫిర్యాదుచేసాడు. రహస్యప్రాంతాలకు తీసుకువెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడేవాడని, ధిక్కరించిన వారిని చంపేస్తానని, కుటుంబాన్ని హతమారుస్తానని బెదిరించేవాడని ఈ దళిత భార్యాభర్తలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రష్యాప్రధాన మంత్రి మిఖైల్ మిఘస్తిన్ పునర్నియామకం

**మాస్కో, మే 11:** రష్యా ప్రధాన మంత్రిగా మిఖైల్ మిఘస్తిన్‌ను దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పునర్నించారు. 58 ఏళ్ల మిషస్తిన్ నాలుగేళ్లుగా ప్రధానిగా ఉన్నారు. ఇటీవల పుతిన్ రష్యా అధ్యక్షుడి అయిదోసారి ఎన్నికఅవడంతో



మంత్రి మండలిలాంఛన ప్రాయంగా రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో మిషస్తిన్‌కు పుతిన్ తిరిగి ప్రధాని పీఠాన్ని అప్పగించారు. ఆయన కేబినెట్ ఇటీవలి వరకు కొనసాగిన వారిలో చాలా మంది తిరిగి పాత విధుల్లో యథాతథంగా చేరే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రి సెర్జీ షోయిగు భవిష్యంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ఉక్రెయిన్‌లోని ఖర్కివ్ ప్రాంతంలో దాడుల ఉధృతిని రష్యా మరింతగా పెంచింది. ఆ ప్రాంతంలోని వొవ్‌చాన్స్క్‌పై భారీగా ఫిరంగి గుళ్ల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృత్యువాత పడగా, మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యాతో సరిహద్దు కేవలం 5కిలోమీటర్ల దూరంలో వొవ్‌ఛాన్స్క్ ఉంది. అక్కడి నుంచి ప్రజలను తరలించేందుకు ఉక్రెయిన్ శ్రమిస్తోంది. అదే సమయంలో రష్యా బలగాలు ఎదుర్కొనేందుకు మరింత మంది సైనికులను ఆ ప్రాంతానికి పంపించింది.

## మోడీకి 75 యేళ్లు వచ్చినా ప్రధాని అవుతారు

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 11:** నరేంద్రమోడీ మళ్లీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయన మూడోసారి పాలనను పూర్తి చేస్తారని చెప్పారు. వచ్చే ఏడాది ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని, అప్పుడు ఆయన పదవీ విరమణ చేస్తారని ఢిల్లీ



సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను సిఎం పదవి నుంచి దించుతారని, అమిత్ షాను ప్రధానిని చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. మోడీజీకి 75 ఏళ్లు నిండినందుకు సంతోషించాల్సిన అవసరం లేదని అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇండియా బ్లాక్‌కు నేను చెప్పాలనుకుంటున్నా. మోడిజీ ప్రధాని కాలేరని బిజెపి రాజ్యాంగంలో లేదు. మళ్లీ ఆయనే ప్రధాని అవుతారు. పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు అని అన్నారు.

# 'పోల్' పదనిసలు



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాది పార్టీఅధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేనివారితో పొత్తు పెట్టుకోను

### ఎన్డీయేలో చేరాలన్న మోడీకి పవార్ స్పందన..



**ముంబై, మే 11:**నకిలీ ఎన్సీపీ అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై ఎన్సీసీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్‌పవార్ స్పందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారితో(బీజేపీ) తాను ఎప్పటికీ పొత్తుపెట్టుకోనని స్పష్టం చేశారు. మహారాష్ట్రంలోని సందూర్ బార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో విలీనమై ఉనికి కోల్పోవడంకన్నా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరాలని తెలిపారు.'గత 40-50 ఏళ్లుగా మహారాష్ట్రకు చెందిన ఓ ప్రముఖ నాయకుడు (శరద్ పవార్) రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. బారామతి లోక్‌సభ స్థానంలో పోలింగ్ తర్వాత ఏమవుతుందో అని ఆయన ఆందోళన చెందుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. జూన్ 4 అనంతరం చిన్నపార్టీలు మనుగడ కోసం కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆయన అంటున్నారు' అని మోడీ తెలిపారు. నకిలీ ఎన్సీపీ,నకిలీ శివసేన ఇదే ఆలోచనతో ఉన్నట్లు శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రేల పార్టీల గురించి ఎద్దువా చేశారు.దీనిపై శరద్ పవార్ మాట్లాడుతూ మోడీ ఆఫర్‌ను తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. తాను గాంధీ-నెహ్రూ భావజాలాన్ని ఎన్నడూ వదులుకోనని, ముస్లిం వ్యతిరేక విధానాలు అవలంబించే వారితో చేతులు కలపనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతల్లో ఓటమి తాలుకు భయం కన్పిస్తోందని, అందుకే తన ప్రసంగాన్ని మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ తమపై వస్తున్న ప్రతికూలతను మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఇందుకు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, హేమంత్‌సొరెన్‌లను అరెస్టు చేసిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. 'కేజ్రీవాల్, సొరెన్‌లను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పాత్ర లేకుండా ఇదిసాధ్యం కాదు. ప్రజాస్వామ్యం వ్యవస్థపై వారికి ఎంత విశ్వాసం ఉందో ఇది తెలియజేస్తోంది. ప్రధానమంత్రి మోడీ ఇటీవలి ప్రసంగాలు వర్గాల మధ్య చీలికలు సృష్టించేలా ఉన్నాయి. మోడీ ప్రసంగాలు ప్రధాని పదవికి తగినవి కావు. ఇది దేశానికి ప్రమాదకరం. శివసేన(యూబీటీ), ఎన్సీపీలను నకిలీ అని విమర్శించడం సరి కాదు. డూప్లికేట్ అని పిలిచే హక్కు ఆయనకు ఎవరిచ్చారు? అని శరద్ మండిపడ్డారు.

## వరుణ్ సమర్థుడైన నాయకుడు: మేనకా గాంధీ


**న్యూఢిల్లీ, మే 11:**తన కుమారుడు వరుణ్ గాంధీ సమర్థుడైననాయకుడని ఆయన తల్లి మేనకా గాంధీ స్పష్టం చేశారు.అతడిపై తనకు విశ్వాసం ఉందన్నారు. కొందరు ఎంపీలు అయి రాజకీయ నాయకులవుతారు.మరి కొందరు ఎంపీ అవకుండానే రాజకీయ నాయకులవుతారన్నారు. అందుకు మాజీ ప్రధాని చంద్రశేఖర్ అంశాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో పిలిబిత్ లోక్‌సభస్థానాన్ని వరుణ్ గాంధీకి బీజేపీ అగ్రనాయకత్వం కేటాయించలేదు. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్ ఏమిటంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకాగాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు. అయితే పార్టీ నిర్ణయాన్ని తాను వ్యతిరేకించనని గౌరవిస్తానని ఆమె తెలిపారు.ఎన్నికల బరిలో ఎవరిని అభ్యర్థులుగా నిలపాలనేది పార్టీ నిర్ణయిమన్నారు. సుల్తాన్‌పుర్ నుంచి మరోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం పట్ల మేనకా గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవచేసుకునే అవకాశం తనకు కలిగిందన్నారు. ఇక సుల్తాన్‌పూర్ పొరుగున



ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలో దిగిన రాహుల్‌గాంధీ స్పందించేందుకు ఆమె నిరాకరించారు.అలాగే రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రో ఇటీవల చేసిన వారసత్వ పన్ను వ్యాఖ్యలపై మేనకాగాంధీ స్పందించారు.ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో వరుణ్ గాంధీ పిలిబిత్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికల్లో ఆ లోక్‌సభ స్థానాన్ని మరొకరికి బీజేపీ కేటాయించిన సంగతి తెలిసిందే.ఆ క్రమంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకా గాంధీ పైవిధంగా స్పందించారు.

## ఇండోర్‌లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ 'నోటా' ప్రచారం

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోర్ లోక్‌సభ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత బిజెపిలో చేరడం వంటి గాయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ బిజెపి, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పేందుకు కసరత్తులుచేస్తోంది. అధికార పార్టీకి గట్టిషాక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇపుడు నోటాపై ఫోకస్ పెట్టింది. 1989 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇండోర్ నియోజకవర్గం గెలుచుకున్న సందర్భంలేదు. ఓటర్లపరంగా భారీ సంఖ్యలో ఉంది. వైశాల్యం కూడా ఎక్కువే. ఈసారి కనీసం అభ్యర్థిని దించే పరిస్థితుల్లో కూడా పార్టీ లేదు. బిజెపి నామిని సిట్టింగ్ ఎంపి శంకర్ లాల్వానీ పోటీకి దిగితే కాంగ్రెస్ ఈసారి అక్షయ్‌కాంతిబామ్‌కు టికెట్ ఇచ్చింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు రోజు అనూహ్యంగా అభ్యర్థి పోటీనుంచి తప్పుకోవడంతో ఇపుడుకాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ గుర్తుపై పోటీచేసేందుకు ప్రత్యామ్నాయ అభ్యర్థికి అవకాశం లేకపోవడం, హైకోర్టు కూడా తిరస్కరించడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ నోటా ప్రచారం చేపట్టింది. ఇప్పటికీ ఇండోర్‌లో 13 మంది




అభ్యర్థులు పోటీలో ఉన్నా వారెవ్వరూ బిజెపి అభ్యర్థికి పోటీ ఇవ్వలేరని తేలడంతో కాంగ్రెస్ పార్టీప్రధానంగా నోటా ప్రచారంచేపట్టింది. నాలుగోదశ ఎన్నికల్లో అంటే సోమవారం పోలింగ్‌లో ఇండోర్‌నియోజకవర్గం కూడా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ జీతూ పట్వారి మాట్లాడుతూ పార్టీ ఇతర అభ్యర్థులు ఎవ్వరికీ మద్దతివ్వదని, అందువల్ల ప్రజలను నోటాకే వేయాలని ప్రచారంచేస్తూ బిజెపిని శిక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌వర్మ, మరో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు శోభా ఓఝూ కూడా ఇదేవిధంగా నోటాకు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికలసభలో తడబడిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**హాజీపూర్, మే 11:** సార్వత్రిక ఎన్నికల సమరంలో నాయకుల చేసే ప్రసంగాల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్‌కు మద్దతుగా జరిగిన ఎన్నికల సభ లో చిరాగ్‌జీని గెలిపించండి అనడానికి బదు లుగా దివంగత కేంద్రమంత్రి చిరాగ్‌తండ్రి రామ్‌విలాస్‌జీని గెలిపించండి అంటూపిలుపు నిచ్చారు. దీనితో అటు సభికులు, ఇటు వేదికపై ఉన్న నాయకులు కూడా అవాక్కయ్యారు. దీనితో తన పొరపాటును తెలుసుకుని సరిదిద్దుకునే యత్నం చేసిన నితీష్‌కుమార్ రామ్‌విలాస్ తదుపరి తరం యువనేత చిరాగ్‌పాశ్వాన్‌ను ఈసారి మీరు ఓటువేసి ఆశీర్వదించాలంటూ మరోసారి పిలుపునిచ్చారు. 2020సంవత్సరంలో రామ్‌విలాస్ చనిపోయిన తర్వాత ఆసీటులో ఆయన సమీపబంధువు పశుపతి పరాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్జేపిలో చీలిక రావడం ఆపై చిరాగ్‌పాశ్వాన్ మోడీకే మద్దతు ప్రకటించి ఎన్డీయేకే విధేయునిగా మారాడు.

12-5pg-I-6exHMNWJQE.qxd:12-5pg-I-6exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



# పోస్టల్ బ్యాలట్ రికార్డు 90శాతం



మీడియాతో మాట్లాడుతున్న కెఆర్ సూర్యనారాయణ

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త'** :ఎన్నికల విధులలో పాల్గొని పోస్టల్ బ్యాలట్‌ను సద్వినియోగం చేసుకుని రికార్డు స్థాయిలో 90శాతం పైన పోస్టల్ బ్యాలట్ లో పాల్గొన్న ఉద్యోగులందరికి ఉద్యోగ ఐక్యవేదిక తరపున కెఆర్ సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఈ పోస్టల్ బ్యాలట్‌లో ఓటు వేయడానికి వచ్చిన ఇబ్బందుల వల్ల ఓటు వేయలేని వారికి తిరిగి అవకాశం కల్పించాలన్నారు. ఉద్యోగుల జిపిఎఫ్ ఎకౌంట్లో వారి అనుమతి లేకుండా డబ్బులు తీసుకున్న అధికా రులపైనా, సిపిఎస్ నెలవారీ మినహాయింపులను వారి ప్రాన్ ఖాతా నందు జమ చేయని అధికారులపై చట్టబద్ధమైన పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో ఐక్యవేదిక సెక్రటరీ జనరల్ బాజ్‌పఠాన్, మాగంటి శ్రీనివాస్‌రావు, కేదారేశ్వరరావు, జెడి రాజేంద్రప్రసాద్, నరసింహారావు, ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# సీమ రైల్వే ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, మే 11 ప్రభాతవార్త** రాయలసీమలోని రైల్వే ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను కాంట్రాక్టు పద్దతిలో భర్తీకి చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జనరల్ ఫిజిషియన్, సర్జన్, గైనకాలజిస్టులతో పాటు మధనపల్లె, రేణిగుంట రైల్వే స్టేషన్లలోని రైల్వే హెల్త్ యూనిట్ కేంద్రాలలో సిఎండి-జిడిఎంఓ పోస్టులను భర్తీ చేయనున్నారు. జనరల్ ఫిజిషియన్ పోస్టులకు ఎంబిబిఎస్, ఎండి/ డిఎన్‌బి ఫిజిషియన్ విద్యార్హత కాగా, సర్జన్ పోస్టుకు ఎంబిబిఎస్.ఎంఎస్/డిఎన్‌బి జనరల్ సర్జరీ చేసిన వారు అర్హులు. సిఎంఓ-జిడిఎంఓ పోస్టులకు ఎంబిబిఎస్ పూర్తి చేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన అభ్యర్థులు అర్హులు. ఫిజిషియన్, జనరల్ సర్జన్ పోస్టులకు ఎంపికైన వారికి, రైల్వే బోర్డు నిబంధనల మేరకు మొదటి సంవత్సరంలో నెలకు రూ.95వేలు, రెండో సంవత్సరం నుంచినెలకు 1,05,000 రూపాయల పారితోషికం ఉంటుంది. అలాగే సిఎంఓ-జిడిఎంఓ పో స్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.75వేల పారితోషికం ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల్లో సర్వీసులలో పని చేసి పదవీ విరమణ చేసిన వారికి, ముఖ్యంగా రైల్వేలో వైద్యులుగా పని చేసి పదవీ విరమణ గావించిన వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని రైల్వే శాఖ తమ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. అర్హులైన అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో సీనియర్ డిపిఓ, గుంతకల్లు అట్ జి.మెయిల్.కామ్‌కు తమ దరఖాస్తులను మెయిల్ ద్వారా చేసుకోవాలి.

# తిరుమల సమాచారం

## ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం మరింత ముందుకు వెళ్లాలి

### అన్ని వర్గాలకు సంక్షేమపథకాలు అమలుచేశాం

### శ్రీవాణి బ్రేక్‌లో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా



**తిరుమల,మే 11 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటికే ఆ ఫలాలు దేశంలో కనిపిస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో భారతదేశం మరింత ముందుకు వెళ్ళాలని, అందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించానని చెప్పారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధిదిశగా పయనిస్తున్న భారతదేశం ఖ్యాతి ప్రపంచ దేశాల్లో మరింతగా ఇనుమడింపజేసేందుకు మోదీ సుపరిపాలన దోహదపడుతుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో దేశప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లాలని వేడుకున్నానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న జెపి నడ్డా శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్ నడ్డాతో బాటు ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా తిరుమల ఆలయం దర్శనంకు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌ద్వారా టిక్కెట్లు కొనుగోలుచేశారు. మొత్తం 25మంది అనుచరులకు తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లు కొనుగోలుచేశారు.

# నేడు ఇంద్రకీలాద్రిపై జగద్గురు ఆదిశంకరుల జయంతి ఉత్సవాలు



గోవత్సాన్ని పరామర్శిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 11, ప్రభాత'వార్త'** : దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామనా న్నరు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్‌రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష 116ల విరాళాన్ని విజయవాడకు చెందిన చిటమట కనకాంబరం పేరిట దాత సి ఏడుకొండలు, ఆయన కుటుంబసభ్యులు శనివారం అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు రు.1లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన బండారు విశ్వనాథ్ ఆయన కుటుంబసభ్యులు శనివారం అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- గోశాలను పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న గోశాలను ఇఓ కెఎస్ రామారావు శనివారి పరిశీలించారు.

గోమాతలను, వత్సాలను పరిశీలించారు. అనంతరం అక్కడ గోమతలకందిస్తున్న సేవలను, విరాళాల కౌంటర్‌వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు.

# అంతా మంచి జరగాలని వేడుకున్నా

## - తిరుమలేశుని దర్శనంలో చంద్రబాబు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ రాష్ట్రానికి,ప్రజలకు అంతా మంచి జరగాలని టిడిపి అధినేత ,జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. రాష్ట్రంలో సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌కు ముందు శనివారం సాయంత్రం ఆయన చిత్తూరుజిల్లా కేంద్రంలోజరిగిన బహిరంగ సభలో పాల్గొని తిరుమలకు వచ్చారు. తమ ఇష్టదైవమ్ కులదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి రాత్రి 8.40గంటలకు ఆలయంలోనికి చేరుకున్నారు. పదినిమిషాల వ్యవధిలో దేవదేవుడ్ని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. టిటిడి అధికారులు చంద్రబాబుకు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. చంద్రబాబు వెంట తెలుగుయువత రాష్ట్రనేత శ్రీధర్‌వర్మ, తిరుమల నేత రాజుయాదవ్ ఉన్నారు. ఆలయం వెలుపల భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు,అభిమానులు చంద్రబాబుకు జై అనే నినాదాలు చేయడంతో ఆయన వారిని సుతిమెత్తగా మందలించి ముందుకు కదిలారు.

# పిఠాపురంలో రామ్‌చరణ్ సందడి!

## - ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయలో ప్రత్యేక పూజలు

## - బాబాయ్ జనసేన పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ప్రచారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త** : మెగాస్టార్ చిరంజీవి తనయుడు మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కోసం విచ్చేశారు. హీరో రామ్‌చరణ్ అభిమానుల కోలాహలం మధ్య పండుగ వాతావరణంలా కాసేపు సందడి చేశారు. శనివారం ఆయన తల్లి సురేఖ, మావయ్య అల్లు అరవిందులతో హైదరాబాద్ నుండి రాజమండ్రి విమానాశ్రయంకు వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా పిఠాపురం చేరుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న పాదగయ క్షేత్రంలో అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన పురుహితీక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. రామ్‌చరణ్, కొణిదెల సురేఖ, అల్లు అరవింద్‌లు దర్శనమనంతరం అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో నివాసానికి వెళ్లారు. అక్కడ నుండి గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో నిర్వహించి తలపెట్టిన జనసేన ర్యాలీలో అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి జనసేన పార్టీకి మద్దతు పలకాలని అభిమానులను కోరనున్నారు. రామ్‌చరణ్ వెంట ప్రముఖులు, తదితరులు ఉన్నారు.

# నంద్యాల వైఎస్సార్సీకి మద్దతుగా అల్లు అర్జున్ ఎన్నికల ప్రచారం



అభిమానులకు అభివాదం చేస్తున్న అల్లు అర్జున్

**నంద్యాల క్రైం, మే 11, ప్రభాతవార్త:** శనివారం నంద్యాలలో సినీనటుడు అల్లు అర్జున్‌కు పట్టణ పురవీధుల్లో అభిమానులు, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున యువత అపూర్వ స్వాగతం పలికారు. రోడ్లకిరువైపులా పుష్పా, అల్లు అర్జున్ అంటూ చేతలు ఊపుతూ స్వాగతించారు.వేలాది మంది ప్రేక్షకులు, అభిమానులు, పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అంటూ నినాదాలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సినీహీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తను నంద్యాల వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించెందుకు నంద్యాలకు వచ్చినట్లు తెలిపారు.

ఆయనతో పాటు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, నాగిని రవిసింగారెడ్డి, ధరణిరెడ్డిలు ఉన్నారు.

# శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు



**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని స్వామి వారిని వేడుకున్నట్లు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబుతెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ రవీంద్రబాబు దంపతులు ధ్వజస్తంభానికి మొక్కారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# మంగళగిరి చేనేతకు పూర్వవైభవం లోకేష్‌తోనే సాధ్యం

## - ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**మంగళగిరి,మే 11,ప్రభాతవార్త** : మంగళగిరి చేనేతకు మరలా పూర్వవైభవం తీసుకురావడం నారా లోకేష్‌కే సాధ్యమని శాసనమండలి సభ్యురాలు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారా లోకేష్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక 8,9,21,22 వార్డులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి కాలనీ,సుందరయ్యనగర్ ,శ్రామికనగర్,సూర్యనారాయణ నగర్, ఆంజనేయకాలనీ, వీవర్స్ కాలనీ,సాయినగర్ లో జరిగిన ప్రచార ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళ రాక్షస జగన్మోహనరెడ్డి పాలనలో చేనేత చిన్నాభిన్నమైందని విమర్శించారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం వారి ఉన్నతికోసం నిరంతరం శ్రమించే తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కుమార్డుగా నారా లోకేష్ మంగళగిరిలో పోటీ చేయడం మంగళగిరి ప్రజల అధృష్టంగా భావిస్తున్నామన్నారు. కనుమరుగువుతున్న చేనేతకు ప్రాణం పోయాలని నాయకుడు నారా లోకేష్ దానికి పరిపూర్ణమైన న్యాయం చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు.చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారికి ఆదాయ వనరులు సమృద్ధిగా లభించేందుకు పరిశ్రమ మనుగడకు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.భవిష్యత్ తరాల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్నారని ఇలాంటి నాయకుడిని తప్పనిసరిగా మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక వేల మెజార్టీతో గెలిపించుకో వాలన్నారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను అత్యధిక వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు.

# వైఎస్సార్సీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

## - దుర్గాడ రోడ్‌షోలో పవన్ - ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త** : వైసిపి అరాచక పాలనకు చమరగీతం పాడాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. చేబ్రోలు గ్రామంలోని తన నివాసం నుండి జాతీయ రహదారి మీదుగా దుర్గాడ చేరుకున్న పవన్‌కు దారి పోడవునా జనసేన, టిడిపి కార్యకర్తలు, జనసేన వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజల రక్తాన్ని పన్నుల రూపంలో జలగల త్రాగుతున్న జగన్ అరాచక పాలనకు చమరగీతం పాడాలన్నారు. దుర్గాడ గ్రామంలో మిరప రైతులు వర్షాలకు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వైసిపి ప్రభుత్వం వారికి ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులందరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిఠాపురం నుండి పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల భవిష్యత్తుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పవన్‌ను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. పెద్ద సంఖ్యలో యువకులు మోటార్ సైకిల్‌పై పవన్ కాన్వాయ్‌ని అనుసరిస్తూ రోడ్‌షోలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు. ఈ సందర్భంగా భూహక్కు చట్టం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. పవన్ వెంట టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ ఎంపి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాదయాత్ర చేసిన పవన్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గాడలో రోడ్‌షో నిర్వహించిన అనంతరం కార్యకర్తల కోరిక మేరకు జనసేనాని పాదయాత్ర నిర్వహించారు. చేబ్రోలు గ్రామ శివారు దుర్గాడ మూడు రోడ్ల జంక్షన్ నుండి తను నివాసం ఉంటున్న ఇంటి వరకు పవన్ పాదయాత్ర సాగింది. సుమారు రెండు కిలోమీటరు పైగా పాదయాత్ర నిర్వహించిన పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. అడుగడుగునా మహిళలు పవన్‌ను ఆపి హారతులు ఇచ్చారు.

# పురం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో

## - రోడ్‌షోలో బాలకృష్ణ



బహిరంగసభలో ప్రసంగిస్తున్న బాలకృష్ణ

**హిందూపురం, మే 11 ప్రభాతవార్త** హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించినట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజున శనివారం సాయంత్రం నంది సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే రోడ్డులో జెవిఎస్ ప్యారడైజ్ వద్దకు రాగానే సీనియర్ నేత జెఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, వేణుగోపాల్, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా పేల్చి జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. రోడ్‌షో అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. హిందూపురం రెవెన్యూ డివిజన్ చేస్తామని, సోమందేపల్లి నుండి తూముకుంట వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటుకు కృషి చేస్తామని, పూలకుంట హైవే నుండి తూముకుంటకు ప్రత్యేక ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. ఉర్దూ డిగ్రీ కళాశాల, లేపాక్షి నాలెడ్జ్ హబ్ ద్వారా వేలాది మందికి ఉద్యోగాల కల్పన చేస్తామని హామి ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ పాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయని మరలా చంద్రబాబును సిఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. రోడ్‌షోలో బాలయ్యతో పాటు ఆయన సతీమణి వసుంధరదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, గ్రీన్‌పార్క్ నాగరాజు, మంగేష్, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొడికొండ బాలాజీ, మండలాల కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్‌డిఏకు ఆర్‌పిఐ మద్దతు

## : కేంద్రమంత్రి రాందాస్ అథవాలే



మీడియాతో మాట్లాడుతున్న రాందాస్ అథవాలే

**విజయవాడ, మే 11, ప్రభాత'వార్త'** : 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ ఆర్‌పిఐ పార్టీ ఎన్‌డిఏకు మద్దతుగా నిలుస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి రాందాస్ అథవాలే తెలిపారు. తమ ఆర్‌పిఐ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా) పార్టీకి మద్దతు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లందరూ ఎన్‌డియే కూటమికి ఓటు వేయాలని రాందాస్ అథవాలే అన్నారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోడిపై ఆరోపణలు చేయడంలో వున్న నిజాలు ఓటర్లందరికి తెలుసునన్నారు. ఓటు రూపంలో వారికి సమాధానం చెప్తారన్నారు. విజయవాడ పార్లమెంట్‌లో పేరం శివనాగేశ్వరరావు యాదవ్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఈ రోజు ఏపిలోని పరిస్థితుల దృష్ట్యా మేము ఎన్‌డియే కూటమికి మద్దతు తెలుపుతున్నామన్నారు. అనంతరం విజయవాడ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరం శివనాగేశ్వరరావు మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాను పోటీనుండి విరమించుకుంటునన్నారు. తమ ఎన్నికలగుర్తు బ్యాలట్‌లో వుంటుందని, కానీ తమ మద్దతు దారులందరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలన్నారు.

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర.. బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:**జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన ఈ కుట్రకు సంబంధించిన స్టేట్ గార్డ్ విభాగానికి చెందిన ఇద్దరు కర్నల్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పన్నిన హత్యా ప్రణాళిక అమలులో వారిది అనుమానాస్పదం.

# వధువును హత్యచేసి తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్‌ఎస్‌ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సోచట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికావివాహనిరోధక చట్టంకిందకేసులునమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు.

కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు ...** చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్మలు కలుగుతాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

## త్యాగమూర్తి



స్వచ్ఛమైన అనురాగానందించే అమ్మ ప్రేమ ఆకాశమంత ఎత్తు !
ఏ కల్మషం లేని అమ్మ ప్రేమ సముద్రమంత లోతు!
తన బిడ్డల భవిష్యత్తు కోసం..
నిత్యం శ్రమించే శ్రామికురాలు అమ్మ
కన్న బిడ్డల ఉన్నతి కోసం..
నిరంతరం కృసి చేసే త్యాగమూర్తి అమ్మ
దైవానికి ప్రతిరూపం..
మానవత్వానికి మరో రూపం అమ్మ !

- కాయల నాగేంద్ర

# తెల్ల మచ్చల సమస్యకు..




**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

నిమ్మ, చక్కెర స్క్రబ్.. చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనేలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వారట్ మాస్క్:** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి.

# 'భగవంతుని ప్రతిరూపం అమ్మ ఒకటే'




**అమ్మ భాషకు అందని గొప్ప భావం కనిపించే ప్రత్యక్ష దైవం. ఆది గురువు అమ్మ మంచి నడత, నడక నేర్పేది అమ్మ తల్లిని మించిన ప్రేమా మృత మూర్తి ఈ ప్రపంచంలోనే లేదంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రపంచం ఆధునికతతో తన రూపం మార్చుకున్న అమ్మ ప్రేమ అజరామజనం, ఎన్నటికీ చెరగని మధురానుభవం. అమ్మ ఆశీస్సులు కొండంత అండ. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుండెల్లో దాచుకొని కాపాడే మనసత్తత్వం కేవలం అమ్మకి మాత్రమే ఉంటుంది. ఈ సృష్టికి మూలమైన అమృతభాండం పంచే అనురాగం, మమకారం, ఆప్యాయత వెలకట్టలేని ప్రేమ అమ్మది.**

అందుకే ఆ నింగి కూడా తలవంచుతుంది అమ్మ పంచే అనురాగానికి సముద్రం కూడా చిన్న బోతుంది అమ్మ తనలో దాచుకున్న కన్నీళ్లను చూసి వెన్నెల కూడా దాసోహం అవుతుంది తన అందమైన ఆత్మీయతకి అమృతం కూడా అవసరం ఉండదు అమ్మ చేతి గోరుముద్దలకి అందుకే అమ్మలో సహనం, క్షమాగుణం, ఓర్పు, స్నేహం లాంటి అద్భుతమైన ప్రవృతులు సజీవంగా ఉంటాయి. అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమననం లేదు, అమ్మలేకపోతే ఈ సృష్టిలేదు. దేవుడు లేడనే మనిషి ఉంటాడు కానీ అమ్మ లేదనే మనిషి ఉండడు. మనిషి జీవితాంతం వెంట ఉండేది తల్లి ప్రేమే.

ఈ ప్రపంచం తల్లికిచ్చిన గౌరవం వేరే ఏ బంధానికి ఇవ్వదు. తల్లి ప్రతిక్షణం తన బిడ్డ కోసమే పరితప్పిస్తూ ఉంటుంది. 10 నెలలు మెసి పాలిచ్చి పెంచి బిడ్డకు ఎన్నో సేవలు చేస్తుంది. ఆశలన్నీ ధారపోసి పెంచుకుంటుంది. అమ్మ ప్రేమలో ఎలాంటి స్వార్థం ఉండదు. అహర్నిశలు కష్టపడుతుంది. ఎన్ని కష్టాఎదురైనా బిడ్డ సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. అందుకే ఈ లోకంలో అన్నింటి కన్నా అమూల్యమైనది. అతి మధుర మైనది అనంతమైనది అమ్మ అనురాగం మాత్రమే. ఎన్ని బం ధాలు ఉన్నా మాతృప్రేమలో ఉన్న అనుభూతి మాటలకందనంత గొప్పగా ఉంటుంది. ఇంత గొప్ప ప్రేమామృత మూర్తిని పూజించే రోజు ఎలా వచ్చిందో తెలుసుకుందాం. 'యాన్ మేరియా జార్విస్' అనే మహిళ అమెరికన్ సివిల్ వార్ టైంలో 'వార్ స్లోజర్స్'కి చాలా సేవలుచేసింది. అంతేకాకుండా 'మదర్స్ డే వర్క్ క్లబ్'ని స్థాపించి పబ్లిక్ హెల్త్ కోసం పనిచేశారు. ఆమె మరణించిన తర్వాత ఆమె కూతురు అన్న జార్విస్ తన తల్లి చేసిన సేవలకి గుర్తుగా మాతృదినోత్సవాన్ని సెలవు రోజుగా ప్రకటించమని 1905 నుంచి క్యాంపెయిన్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 1908లో తన తల్లిని గుర్తు చేసుకుంటూ మెమోరియలర్ సెయింటళ్ యాండ్రోస్ మెథడ్రా లాజికల్ చర్చిలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవాన్ని జరిపారు. కానీ అధికారికంగా మాతృదినోత్సవం కోసం 1908లో పెట్టిన ప్రపోజల్‌ని రిజెక్ట్ చేసింది. యూఎస్ గవర్నమెంట్ ఆ తర్వాత 1911లో అధికారికంగా మాతృదినోత్సవాన్ని ప్రభుత్వం వారే ప్రకటించారు.



అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే రెండువ ఆదివారం రోజున మనమంతా మాతృదినోత్సవాన్ని జరుపుకుంటు న్నాము. మన సంస్కృతిలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని చెప్పారు. అంటే తల్లి తండ్రి, గురువు దైవంతో సమానం. మనం తల్లిని పూజిస్తాము దైవంతో సమానంగా చూస్తాం. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మని సృష్టించాడు. ఈ సృష్టిలోని జీవరాశులన్నింటి పుట్టకకు అమేనమూల కారణం. ప్రతి మనిషికి తొలి గురువు అమ్మ. మనం వేసే ప్రతి అడుగును నడిపించే మార్గదర్శి. దేవతా మూర్తులంతా కూడా అమ్మ ఆలనా పాలనలోనే అంతటివారయ్యారు. అందుకే స్వర్గం ఎక్కడుంది అంటే తల్లి పాదాల చెంతనే ఉంది అంటారు పెద్దలు. మనం ఈ భూమాత పొత్తిళ్లలోకి రావడానికి 9 నెలల ముందు నుంచే అమ్మ తన కడుపులో దాచుకొని కంటికి రెప్పలా కాపాడుతుంది మనల్ని. తాను పురటి నొప్పుల్ని పంటి బిగుపున భరిస్తూ మనకి అద్భుతమైన, అందమైన మాన జన్మనిస్తుంది. మనం ఆకలి అని అడగకముందే పాలిచ్చి లాలిస్తుంది. మనకి మాటలురాకపోయినా అర్థం చేసుకొని మన అవసరాలకు తెలుసుకొని అన్ని ప్రేమతో అందిస్తుంది. తీరుస్తుంది. మనం పాఠశాలకు వెళ్లకముందే ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. మనకి స్నేహతులంటే ఎవరో తెలియక ముందు మనతో స్నేహం చేసి ఆడిస్తుంది. లాలిస్తుంది. ప్రాణప్రదంగా చూసుకుంటుంది. ఇలా అమ్మ గురించి ఎంత చెప్పినా తరగని కావనయంగానే ఉంటుంది. దేవతలకు అమృతాన్ని పంచిన దేవుడు అంతకంటే కమ్మనైన ప్రేమామృతాన్ని అమ్మ ద్వారా మనకు అందించాడు. ఇంతకంటే అదృష్టం ఉంటుందా? ఈ జన్మకు అందుకే లోకమంతా ఓ వైపు ఉంటే/ అమ్మవైపు నేనుంటానంటాడు' ఓ కవి అమ్మ ఉంటే అన్ని ఉన్నట్టే. అందరూ ఉన్నట్టే. ఓదార్చిన, ఓ దారి చూపిన, బాధను తరిమిన, బాధ్యతను తెలిపిన బంగారు భవిష్యత్తును అందించిన అది అమ్మ దీవినే కొలిస్తేనే పలికేది ఆ దేవుడు కానీ పిలవకుండా పలికేదీ అమ్మ మనసు మాత్రమే అని ఓ కవి అన్నాడు. అమ్మ వంటిది అంత మంచిది అమ్మ ఒక్కటే అని మనసుని తట్టేలా మనసు కవి అన్నారు. అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అని మరో కవి వివరణ ఇస్తే, నేల మీద ఉదయించిన దేవతరా అమ్మ/ కన్నీళ్లు, చనుబాలు కలబోస్తే ఆజన్మ/ అంటూ తల్లికి వందనాలు చెప్పిన వారు ఒకరు. ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడగలరు అమ్మ అనే పాట కన్నా తీయని రాగం అని సరివెన్నల వారు కవితాత్మకంగా విరభూయించారు. పెదవే పలికిన తీయన మాటే అమ్మ/ కదిలే దేవత అమ్మ' అనే పాట మనందరి చెవుల్లో ఇప్పటికీ మారుమ్రెగుతూనే ఉంది. సినారె గారు సృష్టిలో అన్నింటికంటే ముందుండేది. ప్రథమ ప్రాధాన్యత పొందేది అమ్మే నని అద్భుతంగా వర్ణించారు. మరో సిని మహాకవిగారు అంటారు అమ్మంటే అంతులేని సొమ్మురా/ అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా/ అమ్మ మనసు అమృతమే చూడరా/ అమ్మ ఒడిలో స్వర్గమే ఉందిరా. అన్నారు. మరి నిజమే కదండీ అమ్మంటే అంతులేని సొమ్ము తరగని భాగ్యం. అమ్మ మనసు అమృత బాండం. ఇంకా స్వర్గ సౌఖ్యాలు అని అమ్మ బడిలోనే ఉంటాయని ఎంతో అద్భుతంగా చెప్పారు. అందుకే ఈ ప్రపంచంలో పూజించాల్సిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఆమె కన్న తల్లి. అమ్మను నమ్మినవాడు నేలను నమ్మినవాడు ఈభూమి మీదే స్వర్గన్ని చవి చూస్తాడని పెద్దల మాట. మాతృదేవోభవ అంటూ అమ్మని పూజిద్దాం, అమ్మ మనసు గెలుచుకుందాం. మాతృదినోత్సవ సందర్భంగా మాతృమూర్తులందరికీ శాల్యూట్.

- పింగళి భాగ్యలక్ష్మి

# అపరాధ భావం లేకుండా..

**పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు.**



★ పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది.

★ పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

★ వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది.

★. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడినప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు. □

# సాయం చేద్దాం

'కాబట్టి నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా నీవు త్రాగుము నీ ఒంటెలకును నీళ్ల పెట్టెదనని యే చిన్నది చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకుకొరకు నీవు నియమించినదై యుండునుగాక..' (ఆది 24:14), 'త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్లు నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను' (1 రాజులు 17:10), 'యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను' (యోహాను 4:7).

ఇక్కడ మూడు సన్నివేశాలు మనకు కనిపిస్తున్నాయి. మొదటిది అబ్రాహాము దాసుడైన ఎలీయెజెరు రిబ్కాను తాగేందుకు నీళ్లు ఇవ్వమని అడిగాడు. అలా అడిగినప్పుడు ఎవరైనా నీవు తాగుము, నీ ఒంటెలకు నీటిని



పెట్టెదని చెబుతుందో ఆమె తన యజమానుడైన ఇస్సాకు భార్యగా ఉంటుందని దేవుడి సన్నిధిలో ప్రార్థన చేశాడు. ఆవిధంగా రబ్కా ఎలీయెజెరుకు, అతని ఒంటెలకు నీటిని ఇచ్చి, ఇస్సాకు భార్యగా అయ్యింది. రెండవ సన్నివేశం ఏలీయా సారెపతు విధవరాలిని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఆమె అతనికి నీటితోపాటు తినేందుకు రొట్టెను కూడా ఇచ్చింది. ఇలా ఇచ్చిన ఆ విధవరాలు కరవురోజులన్ని ఆమె, ఆమె కుమారుడు, ఏలీయా పోషించబడ్డారు. మూడవసన్నివేశం కొత్తనిబంధనలో యేసుప్రభువు సమరయనే సుఖారను ఊరికి వచ్చి, సమయర స్త్రీని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఈ సన్నివేశంలో యేసుప్రభువు సమరయ స్త్రీకి తాను ఎవరో బయలుపరచుకోవడం మాత్రమే కాక, ఆ ఊరిలోని వారందరినీ రక్షణలోకి నడిపించింది. దాహం తీర్చేందుకు నీటిని ఇచ్చిన రిబ్కా, సారెపతు విధవరాలు, సమరయస్త్రీ ఈ ముగ్గురు స్త్రీలు దీవించబడ్డారు. చరిత్రలో గొప్ప మహిళలుగా నిలబడ్డారు. అవును మనం చేసేసాయం చిన్నదే కావచ్చు. కానీ దానివల్ల గొప్ప మేలు, ఆశీర్వాదాలను మనం పొందగలం.

'బీదలను వెక్కిరించువాడు వారి సృష్టికర్తను నిందించువాడు' (సామెతలు: 17: 5). 'మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ల మాగ్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను' (మత్తయి 10: 42). ఈమాటను యేసుప్రభువే స్వయంగా చెప్పాడు. కాబట్టి చిన్నచిన్న సాయం గొప్ప దీవెనల్ని తీసుకొస్తుంది. మనం వేలు, లక్షల రూపాయల సాయం చేయలేకపోవచ్చు. కానీ మనతోటి సహోదరుడు ఇబ్బందుల్లో ఉంటే వారిని ఆదుకోవడం మన ధర్మం. భౌతికంగానే మనం సాయం చేయలేకపోవచ్చు. కానీ వారు కొన్నిసార్లు చెప్పుకోలేని సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉండొచ్చు. ఆరోగ్యసమస్యలు ఉండొచ్చు. ఒక్క ఫోన్‌కాల్‌తో వారిని ఓదార్చవచ్చు. వారి సమస్యలపై మనమూ భారం కలిగి, సాయం చేయాలి. అది మాటసాయం కావచ్చు, ప్రోత్సహించడం కావచ్చు, వారిగురించి ప్రార్థన చేయడం కావచ్చు. ఏదైనా మనకు చేతనైనంతమట్టుకు సాయం చేద్దాం. మేలైనది చేద్దాం. మనం చెడ్డవారమైనా దేవుడు మనల్ని ప్రేమిస్తూనే ఉన్నాడు. మనకు సాయం చేయకుండా ఆయన మౌనంగా వుండడం లేదు. మనల్ని ఆదుకుంటున్న దేవుడు, మనల్ని ప్రేమిస్తున్న ప్రభువులాగా మనం ఇతరులను ప్రేమిద్దాం, సాయం చేద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# సమోస రుచులు

సమోస ఎప్పుడూ ఒకేతీరేనా? అంటే ఇలా వెరైటీగా ప్రయత్నించొచ్చు. పుట్టగొడుగులతో చేస్తే.. పొట్ట నిండాల్సిందే! చికెన్‌తో కలిపితే చిటికెలో ప్లేట్ ఖాళీ.. కూరగాయలు కూరితే మనం ఆవురావురుమన్నాల్సిందే.. రాగిపిండితో చేశారా? ఆ రుచికి సాగిలపడాల్సిందే.

## ఆలూతో...



**కావాల్సినవి:** తగిన ఉల్లిపాయ-ఒకటి, తరిగిన పచ్చిమర్చి-మూడు, అల్లం తరుగు-చెంచా, ఆలూ-ఆరు, బఠాణీలు-పావు కప్పు, జీలకర్ర-అర చెంచా, కాజూ-గుప్పెడు, కిస్‌మిస్-ఏడెనిమిది, గరంమసాలా, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** ఆలుగడ్డలను శుభ్రంగా కడిగి కుక్కర్‌లో వేయాలి. ఇందులోనే బఠానీలను వేసి నాలుగైదు కూతలు వచ్చేవరకు ఉడికించాలి. ఇప్పుడు వీటిని చల్లార్చి పొట్టుతీసి మెదిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె పోయాలి. అది వేడయ్యాక జీలకర్ర, కాజూ కిస్‌మిస్ వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ, పచినచమర్చి ముక్కలు, అల్లం తరుగు కూడా కలిపి మరికాసేపు వేయిస్తేసరి. ఉల్లిపాయలు కాస్త గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత ఉడికించిన ఆలూ, బఠాణీలు కూడా వేసి కలపాలి. దీంట్లో గరంమసాలా, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. అంతే సమోసాలకు మసాలా కూర సిద్ధమైనట్లే. ఈ కూరను నత్రికోణాకారంలో చుట్టుకున్న చపాతీలో పెట్టి అంచులు మూసే యాలి. వీటిని కాగే నూనెలో వేసి బాగా వేయించు కోవాలి. నరగిన్ చట్నీ టొమాటో సాస్‌తో తీసుకుంటే బాగుంటాయి.

## చికెన్‌తో...

**కావాల్సినవి :** చికెన్ ముద్ద-200గ్రా, నూనె-మూడు చెంచాలు, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చొప్పున, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా,



పసుపు-పావు చెంచా, కారం-చెంచాన్నర, గరంమసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి-అరచెంచా చొప్పున, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కాస్తంత, నిమ్మరసం-రెండు చెంచాలు.

**తయారీ:** పాన్‌లో నూనె పోసి వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. అల్లం వెల్లుల్లి ముద్ద జత చేయాలి. ఆ తర్వాత చికెన్ వేసి కలపాలి. దీంట్లో కారం, పసుపు, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర పొడి, తగినంత ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. చికెన్ ఉడికిన తర్వాత చివరగా కొత్తిమీర తరుగు వేసి కలిపేయాలి. ఈ మిశ్రమాన్ని వేరొక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఇప్పుడు చపాతీ పిండిని తీసుకుని కోడిగుడ్డు ఆకారంలో కాస్త మందంగా పూరీలా చేసుకోవాలి. దీంట్లో చికెన్ మిశ్రమాన్ని కూర్చి సమోసాలా చేయాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న సమోసాలను వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వీటిని టొమాటో కెచప్‌తో తీసుకుంటే చాలా రుచిగ ఉంటాయి.

## చీజ్‌తో ..



**కావాల్సినవి :** ఉడికించిన బంగాళాదుంపలు-రెండు, ఉడికించిన స్వీట్‌కార్న్-కప్పు, చీజ్ తురుము-100 గ్రా, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిర్చి-మూడు, కారం, జీలకర్రపొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నిమ్మరసం-రెండు చెంచాలు కొత్తిమీర తరుగు-కొద్దిగా.

**తయారీ :** పెద్ద గిన్నె తీసుకుని పై పదార్థాలనినంటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసుకుంటూ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సమోసా ఆకారంలోచేసిన చపాతీలో పెట్టి అంచుటు మూసేయాలి. దీన్ని వేడి వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి లోపలి పదార్థాలనీ ఉడికేలా చేయించుకోవాలి.


## పుట్ట గొడుగులతో..



**కావల్సినవి :** మష్రూమ్ తరుగు-కప్పు, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిరపకాయలు-మూడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కొద్దిగా, జీలకర్ర పొడి, చాట్ మసాలా, నిమ్మరసం-చెంచా చొప్పున, నూనె వేయించడానికి సరిపడా, ఉడికించిన బంగాళాదుంపలు-రెండు

**తయారీ :** పొయ్యి మీద పాన్‌పెట్టి నూనె వేసి పచ్చిమిర్చి, అల్లం తరుగును వేయించుకోవాలి. దీంట్లోనే సన్నగా తరిగిన మష్రూమ్‌ను వేసి కాసేపు వేయించాలి. దీనికి ఉడికించిన ఆలూ, ఉప్పు, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొద్దిగా నిమ్మరసం జత చేయాలి. చివరగా కొత్తిమీరను కూడా వేసి చక్కగా కలపాలి. దీన్ని చల్లార్చుకోవాలి. పొడి పిండి చల్లుకుంటూ పూరీలా చేసుకోవాలి. దీన్ని రెండు భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో ముక్కను తీసుకుని మష్రూమ్ ముద్దను పెట్టి సమోసాలా చేసుకోవాలి. దీన్ని కాగే నూనెలో వేస్తూ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించాలి.

## రాగిపిండితో..



**కావాల్సినవి :** రాగిపిండి-కప్పు, ఉల్లిపాయ ముక్కలు-అర కప్పు, ఉప్పు-తగినంత, జీలకర్ర-పావు చెంచా, అల్లం తరుగు, చింతపండు గుజ్జు-పెద్ద చెంచా చొప్పున, తరిగిన పచ్చిమిర్చి-రెండు, జీడిపప్పు, కిస్‌మిస్-ఏడెనిమిది చొప్పున, కీర ముక్కలు, బఠాణీ-అర కప్పు చొప్పున, పసుపు- చిటికెడు, బంగాళాదుంప-ఒకటి, నూనె-తగినంత వాము-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో రాగిపిండి, ఉప్పు, వాము, నూనె వేసిచపాతీ పిండిలా కలపాలి. దీన్ని పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో మరికాస్త నూనె వేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు, పసుపు, ఉప్పు, వాము, జీలకర్ర వేసి వేయించుకోవాలి. ఇందులోనే ఉడికించిన బఠాణీ, ఆలూ ముక్కలు, కీర ముక్కలు చింతపండు గుజ్జు వేసి మరికాసేపు వేయించాలి. చివరగా డ్రైఫ్రైట్స్ వేసి కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు రాగిపిండిని చపాతీలా చేసి డ్రైఫ్రూట్, ఆలూ మసాలా మిశ్రమాన్ని ఇందులో వేసి చివర్లు మూసేయాలి. ఇలా చేసుకున్న సమోసాలను డీప్ ఫ్రై చేసుకుంటే సరి. అవెన్‌లోనూ బేక్ చేసుకోవచ్చు. □

## చెలి చిట్కా

బెల్లంతో వేరుగ శగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలా చేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబవు □




# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్) లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరా బాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీఅభ్యర్థి డికె అరుణకు మద్దతు గా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడి యంలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, భువనగిరి, చేవెళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలి సిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యం పై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపుసగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరా బాద్‌లో తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించా రు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శని వారం సాయంత్రం ముగించనున్నారు. ఆగస్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీ నామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీ యాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాలసందర్భంగా వాడినభాషలపై అటు కేసిఆర్‌కు, ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు**

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యం గా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవు తూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చిందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెస్సేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వే షన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వే షన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌ను బయల్దేరిన మోదీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని మార్చబోమని, తన కంఠంలో ప్రాణమున్నంత వరకు రిజర్వేషన్లు రద్దుకావని స్వాతాహా ప్రధాని మోదీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడం తో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయ డంతో పాటు ఏకంగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసిన రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చా రు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామా రెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటల కు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరు కున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్య టన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లల ను ప్రచారానికి వినియోగించుకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్ని కల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి, బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజ స్కందాలపై వేసుకొని ప్రచారాలు నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీ న తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచా రం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు, కార్నర్ మీటింగ్ లు, రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్దాటి ప్రజలలో ఆయనకున్న ఇమేజ్ ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవా లని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపించింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడ పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్య క్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం లో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంట ర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టిం చాయి.

# కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగా వకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతు న్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కడుపు నింపడానికి చాలడం లేదు. వర్షాధారం గా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించ డమే నిలిపివేసారు. కాస్త ఆర్థికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోట, కర్బూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చి, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా డిల్లీ మార్కెట్ లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోట పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైనే పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎపుడో పదేళ్లకొకసారి గిట్టుబాబుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే అశతో టమోట సాగు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీ యంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణ దుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మీదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978 లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి అవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి టి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి బి.టి.ఫక్కీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీదేవి 4,742 ఓట్లతో విజయం సాధిం చారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాంబ 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు. 2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు. 2009లో జనరల్ క్యాటగిరీ గా మారడంతో తొలిసారిగా జరగిన ఎన్నకల్లో కాంగ్రెస్‌అభ్యర్థి నీలకంఠా పురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంత



రాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిపి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**హోరాహోరీగా పోటీ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారం లోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగిం చిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలి నేని సురేంద్రబాబు పోటీ చేస్తుండ గా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికే తరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించ నున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో బిసిలు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బిసికి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యవతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె) దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొం దారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్య మంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది.



2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియో జక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కా ంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగి నప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్ధన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయిన్పటికి బీసీ జనార్ధన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్ని కల్లో 2014లో తలపడిన బీసీ, కాటసాని లు మరోమారు అదే పార్టీ లో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామి రెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాట సాని ప్రజలకు అందు



బాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తూ గతా నికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతు న్నారు. అలాగే బీసీ

# ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు) ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశా లోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవ రాయలు 18నెలల పాటు కొనసా గించి దుర్భేధ్యమైన కోటను వశపర చుకున్నాడు. గజపతులు, విజయ



నగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటి లో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించ బడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తి గా కనుమరుగై పోయాయి. 1955 లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్‌పార్టీ తరపు న, 1962లో కాసిం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థి గా ఎం.ధనేకుల నర్సింహం, 1972లో పొన్ను బోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుప్పవరపు వెంకయ్యనాయుడు, 1985 లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్ని కల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగు దేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షం గా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరిం చాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స ంతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుం దో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.






# పుంగనూరులో త్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు) రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియో జక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందో ళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకో వడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందో బస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసు లను కాదని, తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టు కుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసుల వంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నిక యిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాథరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నిక య్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నిక య్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గరిమధ్యన పుంగ నూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానం గా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం, ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సంద ర్భంగా జరిగిన రాళ్ళదాడుల ఘటన లు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ, సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989 లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రా రెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్దంగా ఉన్నానని, దౌర్జన్యాలు, అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరపున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను, మనశ్శాంతిని కొల్లగొడుతున్నా యని, సుస్థిర అభివృద్ధికి తనకు మద్దతి వ్వాలని కోరుతూ, దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్ధపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలిసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.







12-5Pg-II-1exHMNWJQEBPRCK.qxd:12-5Pg-II-1exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:10 AM Page 1

బాబు సూపర్ 6

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+12 వెల: 8.00


## తెలుగు జాతి లక్ష్యం... నినాదం
## వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి



అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో
ప్రగతి వెలుగులు నింపేందుకు... రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లేందుకు మోదీ గ్యారెంటీ -
బాబు ష్యూరిటీ - పవన్ సిన్సియారిటీతో కూడిన డబుల్ ఇంజన్ సర్కార్‌ను తెచ్చుకుందాం

### బాబు ష్యూరిటీ

- యువతకు **20 లక్షల ఉద్యోగాలు** / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి **రూ.15,000**
- ప్రతి రైతుకు ఏటా **రూ.20,000** ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు **రూ.1500** (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి **ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు**
- మహిళలకు **ఉచిత బస్సు ప్రయాణం**
- నెలనెలా ఇంటివద్దకే **రూ.4000 పింఛన్**
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు **50 ఏళ్లకే పింఛన్**
- జూలై 2024లో ఇంటివద్దకే **రూ.7000 పింఛన్**

### మోదీ గ్యారెంటీ

- ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను బలమైన ఆర్థికశక్తిగా అభివృద్ధి చేస్తాం
- **ఏపీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు** చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పారదర్శకంగా ప్రభుత్వ నియామకాలు. రాష్ట్రంలో **ఉన్నత విద్యాకేంద్రాల ఏర్పాటు**
- అణగారిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- **ముద్ర యోజన :** మహిళల స్వయం ఉపాధికి, వ్యాపారాలకు 20 లక్షల వరకు రుణాలు
- **విశ్వకర్మ యోజన :** చేతి వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, పూచీకత్తులేని రుణాలు, మార్కెటింగ్ సాయం
- విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు **సూర్య ఘర్ పథకం**
- మధ్యతరగతి వారి **సొంతింటి కల నెరవేరుస్తాం**

LAND TITLING ACT
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
ప్రజల ఆస్తులకు రక్షణ

No. 1712/Elec.A/A2/2024-75

## ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం

12-5pg-II-2exHMNWJQE.qxd:12-5pg-II-2exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1





శనివారం తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు జ్ఞాపికను అందజేస్తున్న నారా లోకేష్

## దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

>> రోడ్డుషో, బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలో కటిమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనం పలికారు. రోడ్డుషో కొనసాగిన ప్రాంతాల్లో ఇరువైపులా జనం వేచివుండి భారీ స్వాగతం పలికారు. వైఎస్ జగన్ చేతిలోని రాష్ట్రప్రభుత్వం కాపాడుకోవ దానికి కూటమి పార్టీ ఏర్పాటైందన్నారు.రాష్ట్రంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న ఆటవిక రాజ్యానికి చెక్‌పెట్టాలని నడ్డా జనానికి పిలుపునిచ్చారు. తిరుపతిలో భూమన కుటుంబానికి ఓటేస్తే తిరుపతిని అమ్మేస్తారని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా తీసుకురాలేని పరిస్థితిలో గత వైసిపి ప్రభుత్వం సాగిందన్నారు. అంతటా అక్రమాలు, అవినీతిని మారిందని, ప్రజలు చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. తిరుపతి అభివృద్ధిని ఎన్‌డిఎ అన్ని విధాలా చేసి చూపిస్తుందన్నారు. మోదీ గత పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని, నేరుగా రైతుల ఖాతాలకు మోదీ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు కూటమికే ఉన్నాయని నడ్డా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సభలో బిజెపి తరుపున తిరుపతి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న వరప్రసాద్, తిరుపతి ఎంఎల్ఏ అభ్యర్థిగా జనసేన తరపున కూటమి నుండి పోటీచేస్తున్న ఆరణి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

>> లారీ ఢీకొట్టింది. బోల్తాపడిన టాటా ఏస్ వాహనంలో 7 అట్టపెట్టెల్లో నగదును స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కెమికల్ పౌడర్ బస్తాల మధ్య నగదు తరలిస్తున్న ఈ వాహనం హైదరాబాద్ నుంచి ద్వారపూడి వెళ్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో వ్యాను డ్రైవర్ వీరభద్ర రావుకు స్వల్పంగా గాయాలయ్యాయి. పోలీసులు నగదును వీరవల్లిలో టోల్ ప్లాజా వద్దకు తరలించగా టోల్ ప్లాజా వద్దకు ఫ్లయింగ్ స్క్వాడ్ వెళ్లి నగదును లెక్కించారు. 7 అట్టపెట్టెల్లో మొత్తం 7 కోట్ల రూపాయలు ఉన్నట్లు డీఎస్పీ రామారావు తెలిపారు. హైదరాబాద్‌లోని నాచారం రసాయన పరిశ్రమ నుంచి మండపేటలోని మాధవి నూనె మిల్లుకు నగదు తరలిస్తున్నారని చెప్పారు. నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించామన్నారు.

# ఇది కురుక్షేత్ర సమరమే

>> విసిరారు. రాయలసీమకు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందనే విషయపై ఎన్నికల అనంతరం సైతం తాను చర్చకు సిద్ధమని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరుగా నిలిస్తే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్‌ను ఏర్పాటు చేసి పలు పరిశ్రమలు తీసుకువచ్చామని, అలాగే ప్రధానిగా వాజ్‌పేయి వున్న సమయంలో మదనపల్లెలో తాను చూసిన రోడ్డ తరహాలో రోడ్ల వేయాలని నిర్ణయించి నేషనల్ హైవేను ఆధునీకరించడానికి ఆయన చేత ఒప్పించి మొదటి నేషనల్ హైవేను రాయలసీమ జిల్లాల తీసుకువచ్చిన ఘనత తనదన్నారు. అలాగే అప్పటి కేంద్ర ప్రభుత్వంలో పోరాడి టెలికమ్యూనికేషన్‌లో డీరెగ్యులేషన్ తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అలాగే బెల్గాణి ఒక్కటే వుంటే సరిపోదని భావించి 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పలు ప్రాజెక్టులు నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ ఐదేళ్ల పాటు తాను ముఖ్య మంత్రి గా వుంటే చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజ ర్వాయర్ నుండి నీటిని తీసుకువచ్చి సస్యశ్యా మలం చేసివుండటనన్నారు. ఈ ఐదేళ్లుగా చిత్తూరు జిల్లాకు ఒక్క చుక్క నీటిని సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకురాలేదని విమ ర్శించారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ తరహాలో చేసి తన నియోజకవర్గం కుప్పంలో కృష్ణా నద జలాలు తీసుకురావడానికి గేట్లు తీశారని సిఎం వైఎస్ జగన్ విమానం ఎక్కగానే నీళ్లు ఆగిపో యాయని ఎద్దేవా చేశారు. చిత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి తాను వస్తే తనను విమానాశ్రయం నుండి వెనక్కి పంపారని దీనికి మొత్తం రానున్న రోజుల్లో వడ్డీ చెల్లించాల్సి వుంటుందని ప్రతిపక్ష నేత వైకాపా నాయకులకు ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లాలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పదవులు అన్ని తనకే వుండాలని కొడుకు ఎంపీ, సోదరుడు ఎమ్మెల్యే, కాంట్రాక్టు పనులు మొత్తం తానే చెయ్యాలని భావించి దోపిడీ చేశారని ఆరోపించారు. వైకాపా నాయకులు చేసిన దోపిడిని తిరిగి కక్కించే వరకు తాను నిద్రపోనని ఆయన శపథం చేశారు. మహిళలు, యువత, చిరుద్యోగులు, వ్యాపారులు రోడ్డెక్కారని వీరందరి లక్ష్యం సిఎం వైఎస్ జగన్ గద్దె దింపడం ఒక్కటే అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంపై కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే ఒక్క స్థానం అయినా బలిజ సామాజిక వర్గానికి వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. అలాగే చిత్తూరు జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి ఒక్క స్థానం అయితే వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లాలో రెడ్డి సమాజిక వర్గానికి నాలుగు స్థానాలు కేటాయించిందని దీనిని చూసి ఏ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందనేది విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతల పట్ల తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, సిట్టింగ్ ఎమ్మెల్సీ, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ మేయర్ కఠారి హేమలత, దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు తనయుడు డిఎ శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు డికె బద్రీ నాథ్, తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.



శనివారం నంద్యాల ప్రజాగళం సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

# సైకో పాలనకు చరమగీతం పాడుదాం

### తొలి సంతకం మెగా డిఎస్సీపైనే
### వికలాంగులకు ప్రతినెలా రూ.6వేలు పెన్షన్
### సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
### నంద్యాల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కూటమిని అధికారంలోకి ప్రజలు తెచ్చి సైకో పాలనను తరమికొట్టాలని అధికారంలోకి వచ్చిన తరువాత తొలి సంతకం మెగా డిఎస్సీ పైనే పెడతానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హామి ఇచ్చారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా అడబిడ్డలు, కార్యకర్తలు అందరు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9 గుర్తు వస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితో హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను, రాత్రి అరెస్టు చేసి జైలు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అగుతే ఎల్లుండి సైకో జగన్‌ను ఇంటిపంపే రోజు అని సైకోని వదిలించుకోవడానికి మీరందరు సిద్ధమా అని ప్రజలచే పలికించారు. నామీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా..? జైలులో నన్ను చంపుతామా బేదించారు. అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వారు ఏవరి మేడకు వారు ఉరివేసుకోవాల్సి వస్తుందన్నారు. నేను ఎప్పుడు ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ అర్డర్ సక్రమంగా నడిపించాను. తిరుపతి వద్ద 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వరస్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచి గెలిచి వచ్చిన నేను ఈసైకోకి భయపడతానా అన్నారు. హైదరాబాద్ అంతా అభివృద్ధి జరగడానికి కారణం ఏవరు? ఇప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే అన్నారు. మీరు వాడుతున్న సెల్‌ఫోన్లు తీసుకువచ్చాను. సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని చెబుతున్నారని విమర్శించారు. అమరావతిని ప్లాన్ చేశాను హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకొని అమరావతిని రాజధానిగా చేయాలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటకాలు అడుతున్నారని జగన్ విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టిడిపి పార్టీ అని పేర్కొన్నారు. నంద్యాలకు బై ఎలక్షన్‌కు వచ్చి రోడ్లు వెడెల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను ఐదు సంవత్సరాలు అయిన నేను కట్టిన ఇళ్ళకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకు ఇవ్వలేదు. కరెంటు స్థంబాలు, స్మశానాలను కూడ వదలిపెట్టకుండా ఈ రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకొని నేను మొత్తం మార్చేశానని చెపుతున్నాడన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చారు. బుగ్గలు నిమిరాడు, తలపై ముద్దులు పెట్టాడు, అధికారంలోకి వచ్చిన తరువాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకేనేమో ఇదేం ఖర్మ అని కార్యక్రమంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డానన్నారు. వీరికి కూల్చడం తెలుసు కానీ, కట్టడం తెలియదన్నారు. విధ్వంసం మొదలైంది మా ఇంటిపక్కనున్న ప్రజావేదిక కూల్చివేతతోనే అప్పటి నుండి ఈ సైకో జగన్‌రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చివేస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మీకు విధ్వంసం పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి డ్రగ్స్ కావాలా. నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? గతంలో రూ.40 వుండే క్వాటర్ బాటిల్ ఈరోజు రూ.200 అయింది అది కూడ జే ట్యాక్స్‌తో జే బ్రాండ్ మద్యం చిన్న చిన్న కోట్లులో కూడ అన్‌లైన్ పే మెంట్ విధానం ఉంది. మరి మందు షాపుల్లో ఎందుకు లేదన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత జే బ్రాండ్ రద్దుచేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతా, ధరలు కూడ నియంత్రిస్తా, కరెంటు బిల్లు నియంత్రణ చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. మళ్లి ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లి కష్టాలే అన్నారు. గతంలో బాబాయ్ శవంతో శవ రాజకీయం చేశారన్నారు. కోడి కత్తి డ్రామా, గుళకరాయి డ్రామాలు ప్రజలకు వద్దు మీకు సంక్షేమం కావాలన్నారు. మీ కోసం నేను ఒక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చారు. చిలకలూరు పేట సభలో జగన్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ వల్ల ఏవరికి అభివృద్ధి లేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడ మీ అకౌంట్‌లకు డబ్బు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్నిగంటలు పడుతుందో అన్నారు. 99 శాతం హామిలు పూర్తిశాడంటా, అక్కలకు, చెల్లెలకు ఇళ్లు కట్టించారటా, టిడిపి వచ్చిన తరువాత సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి పేదవారికి పంచుతానని హామి ఇస్తున్నానన్నారు. నామిత్రుడు పవన్‌కళ్యాణ్ సీని రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ నిజమైన హీరో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈరోజు మీకోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చామని ఈవన్ని అమలు చేసి తీరుతామన్నారు. మీ భూమి మీది కాదంటా జగన్ భూ హక్కు చట్టం కింద మీకిచ్చారంటా మీ భూమి పాస్‌పుస్తకం రాజముద్ర ఉండాలి. లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫోటో కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బకొడితే జగన్‌రెడ్డి గూబ గుయ్యి అనాలి. అన్నక్యాంటిన్లు, దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ కూడ తీసుకువస్తున్నామన్నారు. పార్లమెంటులో దొంగ ఓట్లు వేసి ఏవరు పాస్‌చేశారు. మాదిగలకు కూడ ఏబిసిడి క్యాటగిరి పెట్టి న్యాయం చేస్తా బీసీ డిక్లరేషన్ ఇస్తానని హామి ఇచ్చారు. రేపు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కుటుంబ ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టిడిపి అభ్యర్థిఫరూక్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వైఎస్ఆర్‌బిడ్డ షర్మిలను ఆదరించండి: విజయమ్మ



**పులివెందుల, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిళారెడ్డిని ఓటర్లను ఆదరించాలని వైఎస్ విజయమ్మ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ వీడియో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కుమార్తె వైఎస్ షర్మిళారెడ్డిలు ఇరువురు వేర్వేరు పార్టీలలో ఉండి ఎన్నికల బరిలో ఉండడంతో ఎవరికీ ప్రచారం చేయలేని పరిస్థితుల్లో వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిన విషయం తెలిసిందే. ప్రచారాలలో వైఎస్ఆర్ నిజమైన వారసురాలు తానేనని షర్మిళ చెప్పుకుంటున్న నేపథ్యంలో వైఎస్ విజయమ్మ వీడియో విడుదల చేయడం సంచలనం రేకెత్తిస్తోంది. వీడియోలో కడప ప్రజలు, దివంగత నేత వైఎస్ఆర్‌ను ఎంతగానో ఆదరించారని, అదే విధంగా వైఎస్ఆర్ బిడ్డ షర్మిళను కూడా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

>> ముందు బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులను మారుస్తున్నారని, వారి రెక్కలనుకత్తిరించేచర్యలుచేస్తున్నారన్నారు. మనదేశం చాలా పాతదని ఎప్పుడైతే ఒక నియంత దేశాన్ని అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించారో ప్రజలు వారినినిర్మూలించారని తెలిపారు. ఈరోజు మళ్లీ ఒక నియంత ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అంతంచేయాలను కుంటున్నారని, నేను ఒక్కడినే పోరాడలేను అందుకే 140 కోట్లమందిప్రజలను అడిగేందుకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

## మూగబోయిన మైకులు

>> శ్రీనివాసరెడ్డి శనివారం నగరంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. సాయంత్రం కనివిని ఎరుగని రీతిలో 33,37 వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే దామచర్ల జనార్ధన్ ఈ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కూడా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. ప్రచారం సమాప్తం కావడంతో మైకులు మూగబోయాయి.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 319852
2nd Prize Rs.7000/- 03938
3rd Prize Rs.3500/-
10213 14013 22628 25658 54140
61924 69073 70321 80740 81771
4th Prize Rs.200/-
0295 0891 1403 2307 2574 5008 7770
8200 8211 9390
5th Prize Rs.100/-
1265 4479 6966 7372 7686 8044 8159
9365 9663 9705
6th Prize Rs.50/-
0220 1585 2673 4009 5941 7976 9473
0221 1595 2884 4041 6183 8092 9489
0293 1645 2946 4148 6380 8180 9490
0376 1672 3105 4296 6624 8419 9514
0385 1837 3270 4389 6793 8445 9522
0558 1934 3287 4579 6905 8476 9537
0597 1955 3290 4812 6976 8545 9652
0708 2018 3304 4943 7049 8819 9734
0714 2108 3340 5081 7106 8836 9750
0754 2215 3391 5152 7414 9022 9817
0921 2286 3451 5539 7423 9119
1115 2302 3517 5583 7451 9157
1159 2339 3647 5625 7476 9274
1168 2374 3709 5637 7850 9376
1328 2443 3778 5774 7895 9463

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 488499
2nd Prize Rs.7000/- 67849
3rd Prize Rs.3500/-
16985 20679 31941 33555 41877
43554 59507 61072 65580 76778
4th Prize Rs.200/-
1034 1091 1475 4339 4752 6350 6759
7706 8911 9074
5th Prize Rs.100/-
0456 1671 3443 3714 5957 6993 8152
8268 9318 9659
6th Prize Rs.50/-
0076 2557 4327 5722 6478 7646 8889
0110 2578 4390 5735 6524 7685 9066
0272 2642 4503 5874 6609 7761 9178
0532 2808 4546 5891 6663 7793 9280
0869 2827 4560 5894 6769 7873 9295
1065 2991 4704 5946 6795 7905 9502
1102 3020 4826 6022 6819 8040 9526
1243 3655 5031 6114 6822 8059 9640
1262 3657 5238 6122 6824 8062 9765
1682 3797 5296 6154 6837 8135 9901
1741 3804 5357 6179 6870 8142
2029 3840 5430 6188 6923 8421
2108 4017 5524 6197 7202 8522
2361 4207 5545 6254 7248 8627
2436 4280 5583 6373 7457 8729

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 169593
2nd Prize Rs.7000/- 62452
3rd Prize Rs.3500/-
07129 16310 27975 38436 49412
55776 73008 83044 95492 96971
4th Prize Rs.200/-
0938 1923 1969 2693 2748 5091 5125
5874 6726 7286
5th Prize Rs.100/-
0071 1482 2494 4917 4930 5334 5442
6288 7904 9003
6th Prize Rs.50/-
0013 1842 3075 5030 6306 7866 9013
0112 2380 3131 5239 6493 7977 9025
0181 2574 3282 5243 6556 8063 9218
0226 2644 3359 5389 6610 8173 9311
0504 2690 3365 5401 6846 8236 9479
0800 2697 3455 5580 6967 8269 9481
1009 2708 3501 5913 7031 8341 9569
1016 2724 3903 5918 7163 8468 9656
1044 2753 4035 5960 7384 8552 9731
1362 2766 4048 5973 7493 8628 9778
1437 2848 4157 6019 7534 8740
1481 2898 4603 6144 7569 8785
1606 2943 4687 6206 7631 8813
1633 2951 4929 6238 7636 8819
1657 3054 4961 6262 7726 9006

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 972518
2nd Prize Rs.7000/- 93094
3rd Prize Rs.3500/-
48402 49640 52284 55971 63247
64670 72116 83232 85667 90186
4th Prize Rs.200/-
0463 1358 2367 4034 4631 6225 7621
7841 8479 8572
5th Prize Rs.100/-
0532 0836 1654 2103 2401 3677 5260
6721 6919 8279
6th Prize Rs.50/-
0016 1526 3041 4734 6201 7187 9258
0029 1653 3155 4740 6236 7508 9333
0290 1656 3249 4747 6327 7633 9366
0311 1702 3519 4775 6355 8059 9370
0439 1723 3652 4814 6487 8114 9440
0661 1796 3806 4912 6529 8165 9441
0833 1805 3862 5060 6547 8344 9529
0834 2080 3867 5061 6715 8412 9801
0860 2287 3879 5145 6824 8481 9917
1127 2467 4005 5228 6933 8793 9926
1256 2583 4008 5281 6971 8865
1298 2597 4020 5904 7074 8914
1365 2804 4151 5972 7079 9000
1404 2815 4302 5974 7080 9012
1475 2889 4628 6141 7130 9180

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 541627
2nd Prize Rs.7000/- 27971
3rd Prize Rs.3500/-
05513 33714 36641 38358 44842
45987 55357 59240 95816 99334
4th Prize Rs.200/-
1196 1230 1298 2852 3162 3481 4668
7309 7614 8803
5th Prize Rs.100/-
2985 5655 6148 7771 8387 8909 9232
9448 9733 9916
6th Prize Rs.50/-
0388 1985 3113 4028 5339 7223 9119
0564 1989 3321 4116 5364 7226 9161
0575 2130 3337 4435 5485 7316 9253
0601 2248 3380 4446 5623 7735 9338
0744 2267 3390 4495 5873 7972 9570
0775 2411 3400 4592 5947 8129 9586
1034 2432 3429 4646 6038 8189 9616
1217 2482 3464 4651 6058 8210 9691
1329 2657 3474 4671 6301 8214 9749
1356 2691 3609 4745 6529 8241 9775
1392 2725 3865 4867 6576 8381
1590 2736 3907 4877 6659 8820
1608 2858 3976 4890 6680 8938
1615 3012 4016 4956 6893 9002
1798 3087 4025 5126 6957 9073

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 768296
2nd Prize Rs.7000/- 27037
3rd Prize Rs.3500/-
10049 22311 23160 23764 36716
36808 38790 39804 41545 60234
4th Prize Rs.200/-
0752 3532 4945 5300 5357 6193 7155
8223 9255 9691
5th Prize Rs.100/-
0692 1047 1145 2302 4516 4672 6564
7680 8594 9795
6th Prize Rs.50/-
0156 2133 3211 4513 6241 7243 9025
0360 2157 3260 4604 6297 7284 9173
0447 2194 3332 4678 6306 7796 9238
0842 2255 3336 4733 6339 7806 9282
0862 2326 3434 4890 6644 8049 9305
0874 2332 3454 5063 6672 8095 9519
0981 2412 3481 5544 6732 8099 9635
0987 2484 3518 5579 6768 8144 9859
1160 2496 3535 5665 6788 8492 9922
1174 2600 3697 5708 6813 8506 9934
1470 2873 3872 5727 6829 8519
1486 2889 4035 5739 6853 8532
1490 2935 4307 5797 6891 8562
1726 2945 4344 5883 7168 8668
1979 3037 4427 5943 7198 8687

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 131741
2nd Prize Rs.7000/- 12114
3rd Prize Rs.3500/-
32361 37320 37703 42915 62042
65319 78226 89510 95285 97928
4th Prize Rs.200/-
0119 3203 3587 3836 4908 7207 8735
8770 9045 9141
5th Prize Rs.100/-
0267 1691 3500 5266 5296 5385 6996
7381 8174 8531
6th Prize Rs.50/-
0046 1806 3163 4643 6357 7467 8955
0200 1828 3228 4685 6367 7475 9048
0208 2047 3252 4689 6388 7784 9102
0225 2143 3363 4749 6426 7964 9317
0659 2324 3395 4899 6533 8005 9381
0758 2538 3420 4914 6590 8069 9504
0911 2567 3909 5246 6615 8121 9512
1044 2586 3913 5404 6806 8167 9749
1073 2591 3933 5498 6925 8230 9828
1086 2624 3983 5539 6929 8346 9871
1106 2741 4130 5714 6967 8417
1188 2888 4150 5968 6990 8478
1323 2948 4417 6106 7156 8526
1474 3012 4512 6222 7263 8827
1780 3087 4530 6347 7418 8950

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 843994
2nd Prize Rs.7000/- 87086
3rd Prize Rs.3500/-
00403 11367 16327 20322 30961
55522 56867 60380 61784 97303
4th Prize Rs.200/-
0909 3009 4156 5072 5117 5217 7282
7347 8757 9338
5th Prize Rs.100/-
0394 0519 0865 1090 2680 2983 4942
7179 7295 8605
6th Prize Rs.50/-
0051 1380 2996 4336 5651 7365 8959
0175 1430 3049 4431 5694 7386 9017
0205 1534 3068 4571 5997 7610 9058
0245 1557 3130 4626 6152 7706 9088
0442 1680 3135 4843 6196 7724 9189
0535 2026 3138 5059 6290 7830 9197
0550 2136 3208 5076 6361 7904 9319
0553 2174 3216 5237 6378 8025 9559
0608 2237 3306 5240 6549 8094 9805
0822 2350 3322 5281 6807 8114 9907
0830 2420 3441 5399 6953 8179
0943 2699 3809 5449 7169 8379
0991 2810 4065 5461 7265 8454
1017 2859 4110 5485 7294 8609
1168 2919 4164 5554 7338 8946

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 223435
2nd Prize Rs.7000/- 49835
3rd Prize Rs.3500/-
02373 07058 11710 13500 21742
28393 32065 47557 64368 95430
4th Prize Rs.200/-
1252 1804 2495 2745 3088 5529 5797
6375 7860 9238
5th Prize Rs.100/-
0128 2490 4842 5134 7345 7748 8178
8195 8841 9315
6th Prize Rs.50/-
0205 1775 2942 4210 5676 7785 9130
0375 1821 3052 4223 6187 7818 9175
0391 1840 3268 4247 6390 8052 9369
0470 1951 3290 4331 6490 8135 9414
0519 2055 3383 4357 6711 8223 9429
0583 2162 3411 4388 6816 8318 9501
0589 2193 3512 4404 6846 8332 9652
0644 2255 3670 4737 6974 8473 9725
0902 2438 3791 4862 7104 8478 9751
1098 2497 3892 5146 7215 8618 9805
1260 2762 3958 5299 7316 8660
1294 2778 4011 5320 7434 8862
1485 2782 4085 5404 7524 8880
1609 2800 4115 5452 7570 8885
1677 2843 4165 5520 7642 9007

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 658826
2nd Prize Rs.7000/- 89338
3rd Prize Rs.3500/-
25589 26428 50402 56505 71965
72654 84760 85483 86974 89604
4th Prize Rs.200/-
0232 1187 1291 1514 3717 3996 4095
6927 7432 8670
5th Prize Rs.100/-
0870 1306 3503 5114 5581 6198 7299
7333 7888 9912
6th Prize Rs.50/-
0105 1822 2747 4494 6139 8315 9362
0157 1876 2845 4803 6164 8341 9370
0249 1948 2983 4931 6205 8437 9465
0274 1952 3091 4949 6539 8631 9481
0410 1996 3137 4969 6657 8678 9485
0442 2113 3207 5004 6882 8727 9504
0691 2161 3334 5084 6949 8819 9649
0738 2331 3365 5403 7205 8843 9658
0770 2363 3702 5429 7598 8965 9705
0952 2378 3748 5459 7616 9029 9876
1406 2416 3769 5642 7736 9071
1553 2434 3771 5803 8042 9143
1561 2599 4371 5828 8161 9163
1629 2741 4383 5931 8243 9176
1761 2746 4489 6097 8250 9301

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 436571
2nd Prize Rs.7000/- 23467
3rd Prize Rs.3500/-
16371 27687 32989 43468 53219
56755 62346 74559 84612 96703
4th Prize Rs.200/-
0608 1632 2952 2961 4726 5789 6490
6804 8028 8581
5th Prize Rs.100/-
2182 2187 3916 4404 5847 7004 7841
8280 8659 9290
6th Prize Rs.50/-
0045 1451 3140 4432 5554 7195 8389
0098 1498 3182 4538 5658 7272 8548
0108 1514 3233 4568 5731 7288 8930
0287 1635 3241 4580 5909 7408 9115
0298 1647 3481 4601 5943 7452 9251
0389 1716 3727 4784 6032 7506 9410
0414 1794 3756 4858 6040 7553 9432
0415 2053 3856 5065 6114 7629 9471
0692 2100 3884 5086 6115 7632 9527
0920 2257 3903 5146 6130 7909 9994
1018 2512 3929 5215 6148 7981
1065 2533 3948 5222 6213 7992
1111 2575 4146 5326 6308 8059
1160 2906 4221 5332 6317 8204
1227 2915 4393 5510 6335 8354

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 681468
2nd Prize Rs.7000/- 98236
3rd Prize Rs.3500/-
13994 25812 35831 49762 51254
58873 67945 72378 87439 93605
4th Prize Rs.200/-
0637 1103 1981 3650 3941 4332 5821
7375 8350 8770
5th Prize Rs.100/-
1366 3083 3201 4378 5207 6269 7186
7602 8079 8774
6th Prize Rs.50/-
0046 1170 2872 4412 6447 7519 9132
0235 1238 2876 4589 6503 7549 9244
0255 1270 3191 4730 6514 7552 9436
0391 1382 3204 4748 6592 7566 9544
0456 1481 3281 4824 6782 7572 9550
0694 1524 3422 4956 6798 7679 9574
0822 1598 3453 4990 6914 7870 9623
0824 1755 3508 5027 7020 8064 9650
0871 1840 3728 5051 7034 8095 9768
0989 2294 3772 5080 7115 8198 9822
1024 2374 3789 5222 7117 8268
1102 2451 3844 5366 7305 8269
1135 2505 3870 5673 7416 8354
1139 2718 4215 6008 7452 8406
1162 2819 4246 6214 7501 8475

# ముగిసిన ప్రచారం:పోలింగ్‌కు సిద్ధం

>> సందర్భంగా సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన,అక్కడక్కడ అధికార,విపక్ష సభ్యుల నడుమ వాగ్వాదం.పరస్పర దాడులు ఇద్దరు మృతి చెందిన ఘటనలు తప్పించి పెద్దగా గుర్తింపదగిన ఘటనలు చోటు చేసుకోలేదు.ఇక రాష్ట్రంలో తాజాగా చేరిన వారితో కలిపి 4.14కోట్లు మంది ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు..ఈసీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు.రాష్ట్రంలో 65,707మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషనులో 1500 మంది ఓటర్లుకు అవకాశం కల్పిస్తామన్నారు.ఓటర్ల సంఖ్య1500లు దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.ఇక మరో 48గంటల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రిటర్నింగ్ అధికారులను, పోలీసులను అప్రమత్తం చేసింది.మరో పక్క ఎన్నికల సందర్భంగా అందిన ఫిర్యాదులను ఇసి కీలకంగానే పరిగణించింది.డిజిపితో సహా పలువురు ఐపిఎస్.కింది స్థాయి పోలీసులను బదిలీ చేసి,ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది.గ్రామ వాలంటీర్లుతో సహా వివిధ స్థాయిల్లో పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేసింది.ఐఏఎస్ అధికారులకు ఎన్నికల విధులలేని పోస్టులకు బదిలీ చేసింది.ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార పర్వానికి ఫుల్ స్టాప్ పడుతుంది. మైకులు బంద్ కాబోతున్నాయి. సుధీర్ఘంగా సాగిన ప్రచారానికి తెరపడబోతోంది. పార్టీలకు మిగిలింది కొన్ని గంటలే. ఆ సమయాన్ని పక్కాగా ఉపయోగించుకుని ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహ రచన చేస్తున్నాయి. చివరిరోజు అగ్రనేతల ప్రచారాలతో హోరెత్తించనున్నాయి. సరికొత్త అస్త్రాన్ని బయటకు తీయబోతున్నాయి. ప్రచార తుది అంకం వేడిపుట్టిస్తుంది. చివరి గంటల్నే పార్టీలు కీలకంగా భావిస్తున్నాయి.సార్వత్రిక ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11న సాయంత్రం ఆరు గంటల నుంచి 13 సాయంత్రం వరకు వైన్ షాపులు మూసివేయనున్నారు. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఎప్పుడైతే ఈసీ ఆదేశాలిచ్చిందో మందుబాబులు అలర్టయ్యారు. ముందుగానే బాటిల్స్ బల్క్ బుకింగ్ చేసుకుంటున్నారు. లిక్కర్ బాటిల్స్ తెచ్చి పెట్టుకుంటున్నారు. ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరుకుంది మరోవైపు..తెలుగు రాష్ట్రాల్లో ఈ సాయంత్రం నుంచి రెండు రోజులపాటు మందు బంద్ కానుంది.దీంతో ముందుస్తుగా అప్రమత్తమైన మందుబాబులు..వైన్ షాపుల ముందు బారులు తీరుతున్నారు. కడుతున్నారు. ఇన్నిరోజులు చేసిన ప్రచారం ఒక ఎత్తు. ఈ రెండు రోజుల ఇంకోఎత్తు. దీంతో ఆయా పార్టీల నేతలు ఓటర్లపైకి తాయిలాలు వదులుతున్నాయి. కచ్చితంగా తమకే ఓటేస్తారని భావిస్తున్న వర్గాలకు భారీగా మందు పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా భారీగా కాటన్లు తెప్పించి స్టోర్ చేశారు. ఓటర్లే కాదు. తమ వెంటే తిరిగే కార్యకర్తలను సైతం మందులో ఓలలాడించాల్సిందే. లేదంటే వారికీ కోపం వస్తుంది. అందుకే భారీగా కాటన్లు తెప్పించి నేతలు.సిద్ధంగా ఉంచారు ఇంకేముంది తాగినోడికి తాగినంత తిన్నోడికి తిన్నంత అన్నట్లుగా మారనుంది పరిస్థితి.

## దేశంలో కరోనాతాజా కేసులు- 118

>> సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది.అందులో 68,45,461 మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది.అందులో 40,55,493 మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+12 వెల: 8.00


## దేశంలో కరోనా తాజా కేసులు- 118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ >>2





# పోలింగ్‌కు సిద్ధం

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది.రాష్ట్రంలో మొత్తం 175 అసెంబ్లీ స్దానాలకు,25 పార్లమెంటరీ స్దానాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది.ఈ ఎన్నికల్లో కీలకంగా అధికార వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల పొత్తుతో ఎన్‌డిఏకూటమి, కాంగ్రెస్,సీపీఐ,సీపీఎంలతో కూడిన ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఈ రాజకీయ పక్షాలతో పాటు,పలు రాజకీయ పార్టీలు గెలుపు కోసం విస్తృతంగా పోటీ చేస్తున్నాయి.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో సిద్దం పేరిట ప్రాంతీయ సభల్లోను, మేమంతా సిద్దం పేరిట బస్సు యాత్ర,ఇప్పుడు ఎన్నికల జిల్లాలు,నియోజకవర్గాల వారికి ఎన్నికల ప్రచారాన్ని సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఆయన సభలకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజాగళం పేరిట ఎన్‌డిఏ పక్షాల తరపున మాజీ సీఎం చంద్రబాబు,పవన్ కల్యాణ్ మాజీ మంత్రి లోకేష్ కొన్ని సభల్లో కలిసి,కొన్ని ప్రాంతాల్లో వేర్వేరుగా ప్రచారాన్ని సాగించారు.కాంగ్రెస్ తరపున పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాణిక్యం ఠాగూర్,గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీ ,సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి.పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ,రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ,ఏఐసిసి పూర్వాధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రచారం చేసారు.తదితరులు ప్రచారాన్ని సాగించారు.కూటమికి అనుకూలరీతిలో ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో మూడు సార్లు పర్యటించి,బహిరంగ సభల్లో పాల్గొన్నారు.అమిత్‌షా.జెపి నడ్డా వంటి బిజెపి అతిరథ,మహారథ నాయకులు రాష్ట్రంలో పర్యటించారు.పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పిఠాపురంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్,ఇతర నటులు,నంద్యాల్లో వైకాంగ్రెస్ అభ్యర్థి శిల్పారెడ్డికి మద్దతుగా జాతీయ ఉత్తమనటుడు అల్లు అర్జున్ తదితరులు పర్యటించారు.జైభారత్ నేషనల్ పార్టీ తరపున సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ,జైబీమ్ భారత్ పార్టీ తరపున హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ప్రచారం సాగించారు.ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి జెఎస్పీ నేత పవన్ కల్యాణ్,మంగళగిరి నుంచి టీడీపీ నేత నారా లోకేష్,పులివెందుల నుంచి సీఎం జగన్, కుప్పం నుంచి మాజీ సీఎం చంద్రబాబు,నగిరి నుంచి మంత్రి ఆర్కే రోజాలు. కడప పార్లమెంటు నుంచి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,నెల్లూరు నుంచి వైకాంగ్రెస్ కీలక నేత విజయసాయిరెడ్డి పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తిపడింది. ఇప్పటి వరకు మేమంతా బస్సు యాత్ర >>2

# ఇది కురుక్షేత్ర సమరమే



శనివారం చిత్తూరు ప్రచారసభలో మాట్లాడుతున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, హాజరైన అశేష జనవాహిని

**కౌరవవధకు అంతా సిద్ధం**

**సీమకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?**

**దోచుకొన్న అవినీతి సొమ్మును వారితోనే కక్కిస్తా**

**చిత్తూరు ప్రచారసభలో చంద్రబాబు**

**చిత్తూరు, మే 11 ప్రభాతవార్త:** కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ యుద్ధంకు సర్వం సిద్ధమైందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు యుద్ధంలో వీరోచితంగా పోరాడి అరాచక పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు మురకంబట్టు సర్కిల్‌లో శనివారం సాయంత్రం ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థులు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ఈసభలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తుందని, ఇది తుఫానుగా మారుతుందని, దీనికి వైకాపా అడ్డువస్తే దానికి బంగాళఖాతంలోకి కలిపివేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. చిత్తూరు జిల్లా తనకు జన్మ ఇచ్చిన జిల్లా అని, రాష్ట్రం మొత్తం తిరిగి ఎన్నికల చివరి సమావేశం ఇక్కడ నిర్వహించి రాష్ట్ర ప్రజలకు చెప్పాలనుకొన్నది చిత్తూరు నుండి చెప్పాలని ఇక్కడికి వచ్చానన్నారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే గత ఎన్నికల్లో వైకాపాకు 49 స్థానాలను ప్రజలు కట్టబెట్టారని ఈ ఐదేళ్ళలో రాయలసీమ జిల్లాకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏం చేశారని చెప్పాలని డిమాండ్‌చేశారు. రాయలసీమకు ఏవరేం చేశారనే విషయంపై తాను చర్చిండానికి సిద్ధంగా వున్నారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి చర్చకు సిద్ధమా! అని చంద్రబాబు సవాల్ >>2

# 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

**ఎన్నికల ర్యాలీల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ, మే 11:** బెయిల్‌పై విడుదలయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భారతీయ జనతాపార్టీ, ప్రధానిమోడీపై విమర్శలతో ధ్వజమెత్తారు. వచ్చే ఏడాదికిమోడీకి 75 ఏళ్లు నిండుతాయని అప్పుడు పదవీవిరమణ చేస్తారా?ప్రధానిగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఇండియా బ్లాక్‌ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపి అడుగుతోందని, మరి వారిప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపిని నేను అడుగుతున్నానని ఆయన ప్రశ్నించారు. 2025 సెప్టెంబరు 17న మోడీకి 75 ఏళ్ల నిండుతాయని కేజ్రీవాల్‌అన్నారు. 75 ఏళ్ల తర్వాత బిజెపిలోని నేతలు రిటైర్‌కావాలన్న నిబంధన మోడీ పెట్టారని ఎల్‌కే అధ్వాని, ఎంఎంజోషి, సుమిత్రా మహాజన్,యశ్వంత్‌సిన్హాలు రిటైర్ అయ్యారని, అలాగే వచ్చే ఏడాది సెప్టెంబరు 17న మోడీ రిటైర్ కాబోతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకివస్తే మొదట యుపి సీఎంయోగి ఆదిత్యనాథ్‌ను తొలగిస్తారని ఆ తర్వాత అమిత్‌షాను దేశానికి ప్రధానమంత్రిని చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు.అమిత్‌షా కోసంప్రధానిమోడీ ఓ ట్లు అడుగుతున్నారు. మోడీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా మోడీకి గ్యారంటీ ఎవరు అందిస్తారని మీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా అని ప్రశ్నలు గుప్పించారు. బిజెపి ఓటర్లుమోడీకి వేయబోరని, అమిత్‌షాకు ఓటువేయబోతున్నారన్నది వారుఅర్థంచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు. అధికారం తమ గుప్పిట్లో ఉంచుకోవాలని మోడీ, అమిత్‌షాలు కుట్రలుచేస్తున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలకు >>2

## మూగబోయిన మైకులు

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు హోరాహోరీగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం శనివారం పోలింగ్‌కు 48 గంటల ముందు ముగిసింది. దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏపీలో 25 లోకసభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాల్గో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుండి నామినేషన్లు, 26 స్క్రూట్నీ, 29 విత్‌డ్రా కార్యక్రమం జరిగింది. దాదాపు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో ప్రతిపక్ష టీడీపీతో కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ప్రచార ఘట్టం ముగియడంతో అధికారులు పోలింగ్‌కు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఆదివారం పోలింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 4 లక్షల 44 వేల 216 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయని తెలిపారు. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాలకు 4 లక్షల 44వేల 216 ఓట్లు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 4 లక్షల 44 వేల 218 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయినట్లు వివరించారు. ఈనెల 4 నుంచి 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ కొనసాగిందని వివరించారు. రీపోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగాఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ ముగిసే వరకు అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. చివరి రోజు ప్రచారాలతో అభ్యర్థులు హోరెత్తించారు. ఒంగోలులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. ఒంగోలు వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బాలినేని >>2



శనివారం తిరుపతిలో జరిగిన సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

**రాష్ట్రంలో నడుస్తున్న భూ మాఫియాకు స్వస్తి పలకాలి**

**తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా**

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్ళుగా మాఫియా పాలన సాగిందని, బటన్‌నొక్కుడు పేరుతో వైఎస్ జగన్ జనాన్ని వంచించాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘాటు విమర్శలు చేశారు. ఇసుక,మద్యం, భూమాఫియాలు నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని తెలుస్తోందన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరమని, ప్రధాని మోదీ తిరుపతిని ఐటి నగరంగా అభివృద్ధి చేస్తారని ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి మోదీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. వైసిపి అరాచకాలకు చరమగీతం పాడి రాష్ట్రంలో వైఎస్ జగన్‌ను,తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని ఓడించాలని నడ్డా పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిర ,సురక్ష పాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని అన్నారు. పదిసంవత్సరాలు ప్రధానిగా మోదీ దేశంలో సుస్థిరపాలన అందించారన్నారు. తిరిగి ప్రధానిగామోదీని ఎన్నుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి చివరిరోజు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు తిరుపతిలో >>2

# ఓటుకు పోటెత్తిన జనం

**తెలంగాణ నుంచి తరలి వచ్చిన ఎపి వాసులు**

**జాతీయ రహదారిపై వాహనాల రద్దీ**



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**విజయవాడ.మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు తెలంగాణా ప్రాంతం నుంచి సెటిలర్స్ ఓట్లు వేసేందుకు ఏపీలోని తమ నగరాలు,పట్టణాలు, గ్రామాలకు బయలు దేరారు.దీంతో హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఏర్పడింది.పాస్ట్‌ట్యాగ్ సదుపాయం ఉన్నా టోల్‌ప్లాజాల దగ్గర వాహనాలు ముందుకు సాగడానికి సమయం పడుతుంది. హైదరాబాద్‌తో సహా ఆ నగర పరిధిలోని శివారు ప్రాంతాల్లో నివసించే ఏపీ వాసులంతా తమ సొంత గ్రామాలకు ప్రజా స్వామ్యంలో ఓటు కీలకమైంది. ప్రతి ఓటు విలువైనది. ఒక్క ఓటుతో తలరాతలు సైతం మారుతుంటాయి. అలాంటి వజ్రాయుధం లాంటి ఓటు వేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొందరు సొంత వాహనాల్లో వెళ్తుండగా. కొందరు స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. దీంతో ఒక్కసారిగా నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సుమారు 2వే ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మరిన్ని బస్సులు ఇప్పటికే రిజర్వేషన్లు పేర్తయ్యాయి. మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉంది.

# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం అందుకే తిప్పికొట్టాం: పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న 7 కోట్ల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ వైపు నుంచి విశాఖ వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని >>2

# యధేచ్ఛగా నోట్ల పంపిణీ

**అభ్యర్థులకు గెలుపుపై ధీమా**

**జగ్గయ్యపేట, మే 11, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యవహారశైలి, విజయం సాధించేందుకు అనుసరించే విధానాల్లో కీలకపాత్ర పోషిస్తుంది కరెన్సీ నోట్లే. ప్యాకేజ్‌స్టార్స్‌ను తమ పార్టీవైపు తిప్పుకుంటూ, వారికి పార్టీ కండువాలు కప్పుతూ ఓట్లను తమ ఖాతాల్లో వేసుకుంటున్నట్లు ధీమా వ్యక్తంచేస్తున్న పరిస్థితులు గత పది రోజులుగా కొనసాగాయి. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనుండగా ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు రోజుల ముందుగానే వార్డుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఓటర్ల స్లిప్స్‌ను జాబితాలను సరిచూసుకుంటూ ఓటుకు రూ.2 వేలు, రూ.3 వేలు వంతున పంపిణీ చేయటం ప్రారంభించారు. ఓటర్లు ఎవరైనా హైదరాబాద్, బెంగ్లూర్ అలాగే ఇతర పట్టణాల్లో ఉంటే వారు వచ్చి ఓట్లు వేసేందుకు ఫోన్లు చేసిమరీ అవసరమైన పెట్రోల్ ఖర్చులు, ప్రయాణ ఖర్చులకు కూడా కొందరు అభ్యర్థులు ఈదఫా ప్రత్యేక ప్యాకేజీని అందివ్వటం మొదలుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఓటుకు పట్టణాల్లో రూ.2 వేలు. పల్లెల్లో రూ.1 వెయ్యివంతున పంపిణీచేసిన కొన్ని పార్టీలు నేడు ప్రథమ విడతగా అదే పద్ధతిని అనుసరించాయి. ప్రస్తుతం కూటమి అభ్యర్థికి సంబంధించి తొలివిడతగా ఓటుకు రూ.2 వేలు వంతున పంపిణీచేశారు. అధికార పార్టీ వారు మరొక అడుగు ముందుకు వేసి ఓటుకు రూ.3 వేలు వంతున పలు వార్డుల్లో కరెన్సీ పంపిణీచేశారు. పోలింగ్ రోజు కుటుంబానికి రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు పంపిణీ చేశారు.

# వైసీపీ దే ....టెక్కలి పీఠం..!

## చరిత్రను తిరగ రాయనున్న దువ్వాడ... కాలింగ సామాజిక వర్గం ఓట్లే అత్యధికం -తెర వెనక నడిపిస్తున్న కాయల వెంకట రెడ్డి

శ్రీకాకుళం, మే 11, ప్రభాతవార్త



వైసీపీ రెబల్ స్టార్ట్ దువ్వాడ శ్రీని వాస్ టెక్కలిలో విజయం ఖాయ మని అందరు నోటా ఇదే మాట. దీనితో టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఖాతాలోకి వెళ్ళి పోతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఆ పార్టీ అధినేత ఇటీవల టెక్కలి వచ్చి వెళ్లిన తరువాత వైసీపీ కేడర్‌లో జోష్ పెరిగింది. మూలన కూర్చున్న నాయకులు కూడా రోడ్డు మీదకు వచ్చి దువ్వాడ కోసం ఇంటింటికి ప్రచారం చేస్తుంటే ప్రత్యర్థి గుండెల్లో గుబులు మొదల య్యింది. ఇంతవరకు ఒక ఎత్తు ఇక ఒక ఎత్తు అంటూ ప్రతి కార్యకర్త దువ్వాడ వెంట నడుస్తుంటే టెక్కలిలో చరిత్ర ను దువ్వాడ తిరగ రాయ నున్నారనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తుంది. ఈ సారి టెక్కలిలో 7గురు అభ్యర్థులు బరిలో ఉన్నప్ప టికీ ప్రధానంగా వైసీపీ, టీడీపీ మధ్య గట్టిపోటి ఉంటుంది. టీడీపీ నుంచి ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు గట్టి పోటీ ఇస్తున్నప్పటికి అంతిమ విజయం దువ్వాడ వైపే కనబడుతుంది. టెక్కలి నియోజకవర్గంలో 2,36,326 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు పురుషులు కంటే ఎక్కువగా ఉన్నారు. ఇందులో కాలింగ సామాజిక వర్గం 76వేలు పై చిలుకు ఓట్లు ఉండగా, ఆ ఓటు బ్యాంకు దువ్వాడ శ్రీనివాస్‌కు అనుకూలం మారనుంది. అలాగే రెడ్డిక సామాజిక వర్గం 24వేలు ఓట్లు, యాదవ సామాజిక వర్గం 25వేల ఓట్లు, మత్యకార సామాజిక వర్గం 26వేల ఓట్లు ఈ నియోజక వర్గంలో ఉన్నాయి. ఈ సామాజిక వర్గాలలో అత్యధికముగా దువ్వాడ వెంట ఉండడంతో ఆయనకు ప్లస్ పాయింట్ మారింది. దీనికి తోడు టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో గత ఎన్నికల్లో వైసీపీకి నందిగాం, టెక్కలి మండలల్లో మెజారిటీ ఓట్లు రాగ సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలల్లో వైసీపీకి తక్కువ ఓట్లు వచ్చాయి. కానీ ఈ ఎన్నికల్లో సంతబొమ్మాళి, కోటబొమ్మాళిలో కూడా వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధికంగా ఉండడం ప్రచారానికి ఏ ఊరు వెళ్లిన దువ్వాడకు బ్రహ్మరథం పడుతుండడం చూస్తుంటే దువ్వాడ విజయాన్ని ఎవరూ ఆపలేరనే టాక్ హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ ప్రభుత్వమే వస్తుందని అన్ని సర్వేలు చెబుతుండగా టెక్కలిలో కూడా దువ్వాడను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని భావన ప్రజలలో వచ్చింది. గత ఎన్నికల్లో టెక్కలిలో అచ్చెన్నాయుడు గెలిచినా ఈ ఐదేళ్లు టెక్కలి ని ఏమైనా అభివృద్ధి చేయగలిగారా అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తుంది. అందుకే దువ్వాడ వైపు ఎక్కువ మంది ఓటర్లు మొగ్గు చూపడంతో ఆయన విజయం ఖాయమనే అభిప్రాయం సర్వత్ర వినిపిస్తుంది. దీనికితో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అనే ప్రచారం సోషల్ మీడియాలో అత్యంగా ట్రోల్ కావడతో జనాలు కూడా వైసీపీకే ఓటు వేసి పథకాలు ఆగిపోకుండా చూడాలని సన్నద్ధం అవుతున్నారు. మీ ఇంటికి మేలు జరిగితే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని జగనన్న చేస్తున్న ప్రచారంలో మహిళలు, వృద్ధులలో ఆలోచన మొదలైంది.



### కేడర్‌ను సమన్వయం చేసిన కాయల...

పదిహేను రోజులు క్రితం వరకు టెక్కలి వైసీపీలో నాయకులు మధ్య సయోధ్య అంతగా కనబడలేదు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి బసయాత్రలో భాగంగా టెక్కలి వచ్చి నాయకులకు దిశా నిర్దేశం చేశాక వైసీపీ కేడర్‌లో కొంత మార్పు కనబడింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గం పరిశీలకులు ఏపీ మార్కటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకట రెడ్డి కేడర్‌ను గాడిలో పెట్టె పనిలో సత్ఫలితాలు సాధించారు. సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి నేతృత్వంలో రెడ్డిక సామాజిక వర్గం నేతలను ఒకే వేదిక మీదకు తెప్పించారు. మీకు నేనున్నాను అంటూ నాయకులు కేడర్‌లో జోష్ నింపారు. ఇవన్నీ చూస్తుంటే టెక్కలిలో దువ్వాడ గెలుపు మరి ఎంత దూరం లేదనే విధంగా మారింది. గత ఎన్నికలలో పలు పోటీ చేసి ఓడి పోయిన దువ్వాడకు ప్రజలలో సానుభూతి కూడా పెరిగింది. ఒక్కఛాన్స్ ఇవ్వండని అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని దువ్వాడ ప్రజలను అభ్యర్థిస్తుంటే జనాలలో మార్పు కొంత మార్పు కనిపిస్తుంది. టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్‌ను ప్రకటించిన మొదట్లో కేడర్‌లో ఉన్న పరిస్థితులు, ఇప్పుడు మారిన పరిస్థితులు దువ్వాడకు మరింత అనుకూలంగా మారాయి. అటు కేడర్ ఇటు సంక్షేమ పథకాలు, సైనికుల్లా పనిచేస్తున్న వాలంటీర్లు ఇవన్నీ టెక్కలిలో దువ్వాడ కలసి వచ్చి విజయబావుట ఎగుర వేయనున్నాయి.

# సైకిల్ గుర్తుపై ఓటేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలి

శ్రీకాకుళం, మే 11, ప్రభాతవార్త



అఖరి నిమిషం వరకు పలాస నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష తన విజయం కోసం కృషి చేశారు. పలాస నియోజకవర్గ అభ్యర్థిగా తనను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడును సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని శిరీష ఇంటింటికి వెళ్లి కోరారు. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూనే కూటమి మేనిఫెస్టోను ప్రచారంలో వివరించారు. దీంతో ఆమెకు వాడవాడలా జనం అండగా నిలవడంతో పాటు కేడర్ మరింత జోష్‌తో ప్రచార జోరు పెం చారు. వన్‌టైం సెటిల్‌మెంట్ పేరిట టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్ నుంచి చంద్రబాబు నాయుడు వరకు పంపిణీ చేసిన గృహాలకు వన్‌టైం సెటిల్‌మెంట్‌తో పది వేల రూపాయలు నిరుపేదల నుంచి అడ్డగోలుగా వసూలు చేసిన ప్రభుత్వం ఒక్కరికి హక్కుపత్రాలు అందివ్వలేదని ఆరోపించారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందారని వైసీపీ చెబుతోంది. ఒక్క ఛాన్స్ అడిగి ఎన్నో విధాలుగా ధరలు పెంచిన ఈ ప్రభు త్వానికి మరో ఛాన్స్ ఇస్తే మీరు ఆర్థికంగా అభివృద్ధి చెందారని చెబుతూ మీకు ఉండే రేషన్‌కార్డులు పీకేసిన ఆశ్చర్యపోనక్కలేదని శిరీష విమర్శించారు. చెత్త పన్ను వసూలు చేయడమే మిగిలింది తప్ప పారిశుధ్యం పట్టించుకోలేదు. పలాస, కాశీబుగ్గ వాసులకు మంచినీరు ఇచ్చుకోలేని అసమర్ధ ప్రభుత్వం ఇదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కూటమికి అండగా నిలిస్తే త్రిమూర్తులుగా రాష్ట్రంను కాపాడేందుకు కృషి చేస్తోన్న మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ఓటేయాలని శిరీష అన్నారు. ఇప్పటి వరకు తన విజయంకోసం శ్రమి స్తున్న కేడర్ యావత్తుకు ధన్యవాదాలు చెబుతూనే ఈ నెల 13న భారీ పోలింగ్‌కు ప్రతిఒక్కరు కృషి చేయా లని సైకిల్ గుర్తుపై ఓటేసి చంద్రబాబు నాయకుడుకు ఈ నియోజకవర్గం గిఫ్ట్‌గా ఇవ్వాలని గౌతు శిరీష కోరారు.

# జేజేలతో హోరెత్తిన దువ్వాడ ప్రచారం

శ్రీకాకుళం/సంతబొమ్మాళి, మే 11, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం పాలతలగాం, టెక్కలి మండలం బొప్పాయి పురం, అక్కవరం పంచాయతీలో గడపగడపకు ఎన్నికల ప్రచారంను ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు అఖిలాంధ్ర తెలుగు ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు మరియు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పేర్కొని మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామప్రజలు జేజేలు పలికారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న అపూర్వ ఆదరణను చూసి పులకించిపోయారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసీపీ సర్కార్‌కే దక్కిందని దువ్వాడ వివరించారు. ప్రతి గ్రామంలోనూ మౌళిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి గ్రామాల రూపురేఖలు మారి చ్చన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. రామరాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సాకారం అయ్యిందన్నారు. సంక్షేమ రాజ్యం ఇదే విధంగా కొనసాగాలంటే అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటే, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. పాలతలగాం సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, ఎంపీటీసీ సభ్యులు అప్పలనాయుడు, బొప్పాయిపురం పంచాయతీలో కూన సూర్యారావు, కూన చంద్రరావు, అక్కవరం పంచాయతీలో అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యులు రాజేష్, సంతబొమ్మాళి, టెక్కలి మండలాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వివిధ హోదాల్లో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# బెల్లుపడలో అశోక్‌కు బ్రహ్మరథం

ఇచ్ఛాపురం, మే 11, ప్రభాతవార్త



తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్‌కు బెల్లుపడలో అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. బెల్లుపడ 12, 13, 14 వార్డుల ప్రజలు, మహిళలు పెద్దఎత్తున ర్యాలీగా వెళ్లి దానంపేట జంక్షన్ వద్ద అశోక్‌కు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌ను, ఎంపీ అభ్యర్థిగా రామ్మోహన్‌నాయుడును గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 12, 13, 14 మరియు 15 వార్డుల పరిధిలో ప్రచారం జరిగింది. బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి పాల్గొన్నారు. ర్యాలీలో అడుగడుగునా హారతులిచ్చారు. గుమ్మడికాయలతో దిష్టి తీశారు. గతంలో టీడీపీ నుంచి వెళ్లిపోయిన నేతలు కూడా పర్యటనలో భాగంగా అశోక్‌తో అప్యాయంగా పలకించారు. బిజెపి జిల్లా కార్యదర్శి వి.కె.ప్రసాద్, సాలిన ఢిల్లీ కూడా ఈ ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ర్యాలీ విజయవంతంగా ముగిసింది.



# తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి

## జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత

ఆముదాలవలస, మే 11, ప్రభాతవార్త

తెలుగుదేశంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత అన్నారు. శనివారం తొగరంలో మహిళలతో సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యంతో పాటు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డిఎస్సీ తో పాటు సూపర్‌సిక్స్ పథకాలు పక్క ప్రణాళికలతో అమలు చేయడం జరుగుతుందని మహిళలకు వివరించారు. గత టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ ఎంతో అభివృద్ధి చేశారని, మరల గెలిపిస్తే మరి ఎంతో అభివృద్ధి చేస్తారని అన్నారు. గత టీడీపీ హయాంలో రవికుమార్ అన్ని గ్రామాలకు మౌళిక వసతులు కల్పించారని తెలిపారు. రాష్ట్రంలో అరాచకపాలన నడుస్తుందని, ఈ అరాచక పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా రవికుమార్‌ను, ఎంపీగా రామ్మోహన్‌నాయుడు గెలిపించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం జరిగిదని వివరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని ఆనందరావు, తమ్మినేని రాజేంద్ర, మహిళలు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దేశంలో నెం.1 సీఎం జగన్ : డిప్యూటీ సీఎం రాజన్నదొర

సాలూరు, మే 11, ప్రభాతవార్త



దేశంలోనే నెంబర్ వన్ సీఎం జగన్ అని డిప్యూటీ సీఎం, సాలూరు వైసీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం సాలూరు పట్టణంలోని 18వార్డులో పర్యటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, ఇన్‌చార్జి మెదవ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆయన ఇంటింటికీ వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా రాజన్నదొర కన్యకాపరమేశ్వరి ఆలయంలో దైవ దర్శనం చేసుకుని అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అబద్ధపు హామీలతో వస్తున్న కూటమి నేతల మాటలు నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. రాష్ట్రంలో పేదలకు కొండంత అండగా నిలబడిన సీఎం జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, అరకు ఎంపిగా అభ్యర్థి తనూజరాణిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, రాంబాబు, సూరిబాబు, పువ్వల శ్రీనివాస్, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, తదితరులు కూడా ప్రచారంలో ఆయన వెంట పాల్గొన్నారు.

# కూటమిని తరిమికొట్టండి... వైసీపీని గెలిపించండి...!

## వైసీపీ నేత మజ్జి శ్రీనివాసరావు పిలుపు

విజయనగరం, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి



ఎన్నికల్లో కూటమిని తరిమికొట్టి వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని వైసీపీ ఉత్తరాంధ్రా రీజనల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఉమ్మడి విజయనగరం, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య చంద్రబాబు పాలనకు, 2018-24 మధ్య జగన్ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి ఈ ఐదేళ్ళు జగన్ రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన పాలన అందించారని స్పష్టం చేశారు. అంతేకాకుండా విప్లవాత్మకమైన సంస్కరణలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించారన్నారు. అయితే, 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి అండ్ కో అబద్ధాలు, కుట్రలు, మోసాలతో ప్రజలను మభ్య పెడుతోందని చిన్న శ్రీను విమర్శించారు. కానీ ప్రజలు మాత్రం మళ్ళీ జగన్‌ని సీఎంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రాలో జరిగిన సిద్ధం సభలకు వచ్చిన స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీకి, జగన్‌కీ లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని కూటమి నేతలు ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తూ జగన్‌పై విషం జిమ్ముతున్నారని విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరిట జగన్ ప్రజల భూములు లాక్కుంటారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రాలో మూలపేట పోర్టు, భోగాపురం ఎయిర్‌పోర్ట్, మెడికల్ కళాశాలల నిర్మాణం తదితరాలు వైసీపీ ఘనతేనని స్పష్టం చేశారు. కేవలం ఉమ్మడి విజయనగరం జిల్లాలో లబ్ధిదారులకు 18 వేల కోట్ల రూపాయలను డీబీటీ ద్వారా అందించిన ఘనత కూడా సీఎం జగన్‌దేనన్నారు. కాబట్టే మళ్ళీ వైసీపీకే ఓటు వెయ్యాలని, జగన్‌ని మళ్ళీ సీఎంగా చెయ్యాలని గర్వంగా అడుగుతున్నామని పేర్కొన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోవడంతో పాటు విజ్ఞతతో ఆలోచించి మే 13వ తేదీన జరుగనున్న పోలింగ్‌లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజలను కోరారు.

# కూటమికి ఓటెయ్యండి... అభివృద్ధి చేసి చూపిస్తా : బేబినాయన

రామభద్రపురం, మే 11, ప్రభాతవార్త



మండలంలోని తారాపురం గ్రామంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి బేబినాయన భారీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ జగన్ పాలనతో అతలాకుతలమైన రాష్ట్రం ఒక గాడిన పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలన్నారు. సైకో పాలన పోవాలంటే సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బెవర సునీత, సర్పంచ్ బెవర సీతారాం, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి ముచ్చర్లవలస సర్పంచ్ కనిమెరక శంకరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, ఎంపిటిసిలు వసంతుల తిరుపతి, పార్టీ కార్యదర్శి చింతల చిన్నమ్మతల్లి పాల్గొన్నారు.

# వైసీపీ ర్యాలీకి అనూహ్య స్పందన

మక్కువ, మే 11, ప్రభాతవార్త



మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చివరి ర్యాలీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. సాలూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి రాజన్నదొర ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ఈసారి తన సొంత మండలం నుంచి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ప్రజలను కోరారు. దుగ్గేరు రోడ్డులో ప్రారంభమైన ర్యాలీ మక్కువ ప్రధాన వీధుల్లో కొనసాగింది. అనంతరం వైసీపీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తల ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. అనంతరం ర్యాలీని ముగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు మావుడి గంగునాయుడు, ఎంపిపి మర్రి పారమ్మ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీని సాగనంపండి...! : బొబ్బిలి కూటమి అభ్యర్థి బేబీ నాయన

రామభద్రపురం, మే 11, ప్రభాతవార్త



మే 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించడం ద్వారా వైసీపీని ఇంటికి సాగనంపాలని బొబ్బిలి కూటమి అభ్యర్థి బేబీ నాయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడుతో కలిసి మండలంలోని కొట్టక్కి గ్రామంలో పర్యటించారు. బేబీ నాయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. రాష్ట్రం ఒక గాడిన పడాలంటే చంద్రబాబును మళ్ళీ సీఎం అవ్వాలని స్పష్టం చేశారు. కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ ప్రచారంలో పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

# వైసీపీ హయాంలో అభివృద్ధి ఊసేలేదు : కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగమాధవి

నెల్లిమర్ల, మే 11, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఊసే లేదని నెల్లిమర్ల నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థిని లోకం నాగ మాధవి విమర్శించారు. జన విజయ యాత్రలో భాగంగా శనివారం ఆమె నెల్లిమర్ల మండలంలో పెద్ద తరిమి, కొత్తూరు, పల్లిపేట నగర పంచాయతీలోని జరజాపుపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోకం నాగ మాధవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో అగమ్య గోచరమైన పరిపాలన ప్రస్పుటించిందన్నారు. సైకో పరిపాలన అమలు చేశారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టు, తోటపల్లి బ్యారేజి ప్రాజెక్టు ఊసేలేదన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం మొత్తం ఎడారని తలపిస్తోందన్నారు. నవరత్నాలు నవ మోసాలుగా రూపాంతరం చెందాయని ఆమె ధ్వజమెత్తారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనేది తీసుకొచ్చి తర తరాలుగా వారసత్వంగా వచ్చిన భూమికి కూడా దిక్కు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. జగన్ టైట్లింగ్ ఇవ్వకపోతే రైతులకు, భూహక్కు దారులకు ఆ యా హక్కులు సంక్రమించవని ఆక్షేపించారు. ప్రస్తుత తరుణంలో నిత్యావసరాలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పేదలు నిత్యవసరాలు కొనలేని దౌర్భాగ్య పరిస్థితులు దాపురిం చాయని ధ్వజమెత్తారు. అలాగే లిక్కర్ మీద, భూముల మీదల వేల కోట్లు దోచేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలు లేవని భవిష్యత్‌లో మన రాష్ట్ర నిరుద్యోగ యువత వేరే రాష్ట్రానికి వలస కూలీలుగా మారేటట్లు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి 25 సంవత్సరాలు వెనుక్కి వెళ్ళిందని ఆమె అన్నారు.. సోమవారం జరగనున్న పోలింగ్‌లో గ్లాస్ గుర్తుపై తనకు, సైకిల్ గుర్తుపై ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుకు ఓటు వేసి గెలిపించాలని నాగ మాధవి కోరారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, మండల కమిటీ అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, అవనాపు సత్య నారాయణ, కింతాడ కళావతి, పోతల రాజప్పన్న, పంచాది జగన్నాథం, కాళ్ల రాజశేఖర్, జనసేన నాయకులు ఎం.ఎం.నాయుడు,నెల్లి శేఖర్, అచ్చెంనాయుడు, అంబళ్ళ అప్పలనాయుడు, పాల్గొన్నారు.



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

రింగ్ రోడ్డు, సాయిరామ్ టిఫిన్స్ ప్రక్కన, విజయనగరం - 535002.

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, రింగ్ రోడ్డు, విజయనగరం బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ ఉర్లన లక్ష్మీపతి,** తండ్రి : లేటు అప్పలస్వామి, నివాసం : డి.నెం.2-74, కొత్త వీధి, పెద్దసరియపల్లి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 532201 & **హామీదారు : కుమారి బంకా పూర్ణ చంద్రకళ,** కేరాఫ్ : బంకా వాసుదేవరావు, డి.నెం.8- 12-81, నాగోజీపేట, మయూరి జంక్షన్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.17,12,669.49/-** (అక్షరాల పదిహేడు లక్షల పన్నెండు వేల ఆరు వందల అరవై తొమ్మిది రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.01.02.2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ / ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-02-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.06-05-2024న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.17,12,669.49/-** (అక్షరాల పదిహేడు లక్షల పన్నెండు వేల ఆరు వందల అరవై తొమ్మిది రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.01.02.2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ / ఇతర ఛార్జీలు మొ॥నవి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విజయనగరం మండలం, మలిచెర్ల గ్రామ పంచాయితీ, మలిచెర్ల మధుర సుంకరిపేట గ్రామం వద్ద ఎస్.నెం.177/28 పార్ట్, ప్లాట్ నెం.13&14 లోని 131.10 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ ఉర్లన లక్ష్మీపతి, తండ్రి : లేటు అప్పలస్వామి గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.15, **దక్షిణం :** ప్లాట్ నెం.13& బోడసింగి నారాయణ గారి బీడు భూమి, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** రోడ్డు.

తేది: 06-05-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం: విజయనగరం బ్యాంక్ ఆఫ్ బరోడా

**Format C-1**

**Declaration about criminal cases**

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate: MARADANA VENKATA NAIDU,S/o Ramaswamy, Door No.1-155, Nalla Veedhi, Uddavolu Village, Terlam Mandal, Vizianagaram District.

Name of Political Party : JAI BHEEM RAO BHARATH PARTY

Name of election : GENERAL ELECTION 2024 (ALPA)

Name of Constituency : 14-BOBBILI

I, MARADANA VENKATA NAIDU (Name of Candidate) a candidate for the above mentioned election. Declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

| S.No. | Name of Court | Cases No. and Date | Status of Case(s) | Section of the Acts Concerned & brief description of office(s) |
|---|---|---|---|---|
| 1. | District Court, Srikakulam | 310/2023 Dt.15-07-2023 | Pending at Srikakulam District Court. | Sec. No.302/120, 153, 505 |

In the case of election to Council of States or election to Legislative Council by MLA's mention the election concerned in place of name of constituency.

# కూటమిలోని బిజేపీ మత కలహాలు సృష్టించే పార్టీ

**-ఉద్యోగస్తులు వైసీపీకి మద్దతు పలకాలి -వైసీపీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ**

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త




కూటమిలోని బిజేపీ దళితులు మైనార్టీల మీద దాడులు చేయడంతో పాటు మత కలహాలు సృష్టించే పార్టీ అని వైసీపీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్లపాలనలో రెండుళ్లు కరోనా వలన ఆర్ధికంగా భారం ఏర్పడిందని అందువల్లనే ఉద్యోగులు వేతనాలు అనుకున్న సమయంలో ఇబ్బందులు పడ్డారన్నారు. రానున్న రోజుల్లో జగన్ పాలనలో ఉద్యోగులకు ముంచే జరుగుతుందని కాబట్టి వారంతా వైసీపీకి మద్దతు పలకాలని అన్నారు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. బిజేపీ పార్టీతో పోత్తు పెట్టుకుని కావాలనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అనే మోసానికి జగన్మోహన్‌రెడ్డి అనే నమ్మకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. చంద్రబాబు కేవలం పబ్లిసిటీ కోసం మాత్రమే డబ్బు ఖర్చు చేసేవారిని పేదల సంక్షేమానికి ఏనాడు డబ్బు ఖర్చు పెట్టలేదని విమర్శించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వంలోనే అందుతున్నాయని తెలిపారు. సంక్షేమ ఎథకాలు కొనసాగాల ంటే మళ్ళీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలందరూ దీనిపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ సభ్యులు విఎస్ భరద్వాజ్, వి విజయ్‌కుమార్, బిషప్ బి రాజు పాల్గొన్నారు.

**పాడేరు విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో**

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**24 గంటలుఅందుబాటులో కంట్రోల్ రూమ్ -పాడేరు విద్యుత్ శాఖ ఈఈ అప్పారావు**

పాడేరు,మే11,ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అల్లూరిసీతారామరాజు జిల్లా లో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం లేకుండా చూడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంతేకాకుండా పాడేరు విద్యుత్ డివిజన్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్‌ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలూవిద్యుత్ సరఫరా జరిగేలా ఎక్కడా ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేలా అల్లూరి జిల్లా ప్రత్యేక అధికారిగా విశాఖ కార్పోరేట్ కార్యాలయం నుండి చీఫ్ జనరల్ మేనేజర్‌ను పర్యవేక్షకులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో 24 గంటలు కంట్రోల్ రూమ్ నెంబర్ 9490610026 అందు బాటులో ఉంటుందని ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పైన పేర్కొన్న నెంబర్‌ను సంప్రదిస్తే దానికి స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్దరణకు చర్యలు తీసుకోనున్నామని కావునా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈఈ అప్పరావు కోరారు.

# ఈ సీజన్‌లో అధిక శక్తి కలిగే బాదంపప్పులు తీసుకోవాలి

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త

ప్రస్తుతం వున్న ఎండలు సీజన్ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని మాక్స్ హెల్త్‌కేర్ రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దర్ తెలిపారు. దేశంలో ఏప్రిల్ 19నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల మధ్య ఎక్కువ శాతం మంది బయట తిరిగే అవకాశాలు ఉంటాయని ఈ దశలో అధిక శక్తినిచ్చే ఆహారం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అధిక శక్తిని అందించే ఆహారపదార్ధాలలో బాదం పప్పులు చాలా ముఖ్యమైనవన్నారు.బాదం పప్పులు చాలా ముఖ్యమైనవన్నారు. ఇతర కీలకమైన మూలకాలతో సమృద్ధిగా ఉండే బాదంపప్పులు సహజమైన దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయన్నారు. ఇది సాధారణ శ్రేయస్సుకు కూడా దోహదపడుతుందన్నారు. పార్టీ కార్యకర్తలను రోజంతా ఉత్సాహంగా శ్రద్ధగా ఉంచడానికి అనువైన బాదంలు నిలుస్తాయన్నారు. అనుకూలమైనదని రాజకీయ కార్యక్రమాలతో నిరసనలతో తీరిక లేకుండా ఉన్నప్పుడు లేదా ప్రయాణంలో ఉన్నప్పుడు కొన్ని బాదంపప్పులను మీతు సులభంగా తీసుకెళ్లడానికి తినడానికి ఉంటాయన్నారు. గుండె ఆరోగ్యం కోసం అవసరమైన కొవ్వులు కండరాలకు మద్దతిచ్చే మెగ్నీషియం కంటెంట్ అలసటతో పోరాడటానికి,సవాళ్లు కు సిద్ధంగా ఉంచడంలో సహాయపడతాయని చెప్పారు.

# పర్యాటకుల మనసు దోచే మన్యం అందాలు

ముంచంగిపుట్టు, ప్రభాతవార్త

ప్రకృతి ప్రేమికులెవరైనా ప్రకృతి అందాలు అశ్వాదించాలంటే విశాఖ మన్యానికి రావల్సిందే విశాఖ మన్యంలో సహజ సిద్దమైన అందాలు ఎన్నో ఉన్నాయి. సీతాకాళంలో మన్యంలో దట్టమైన పొగమంచు,గలగల పారే సెలయేళ్లు, పచ్చని తివాచీ పరిచినట్లుగా పచ్చని పంట పొలాలు,వలిసె పూల సోయగాలు,మనసును కట్టిపడేసే డుడుమా జలపాతాలు,దాలియా పూల సోయగాలు వంటి అందాలు ఎన్నో విశాఖా మన్యం సొంతం వాటిని తిలకించాలంటే తప్పకుండా విశాఖ మన్యానికి రావల్సిందే,..,









# శబ్ద కాలుష్యంతో అనారోగ్య సమస్యలు

పీఎం పాలెం, ప్రభాతవార్త



పల్లెలతో పాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజురోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్యనియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు అగ్రహం వ్యక్తంచేస్తూన్నారు. శబ్దకాలుష్యాల బారిన పడి చాలామంది వినికిడి శక్తిని కోల్పోవడంతోపాటు వలు అరోగ్యసమస్యలకు గురవుతున్నారని వెల్లడవుతుందని వీరు ఉదహరిస్తున్నారు. శబ్దకాలుష్యంవల్ల ఏర్పడే వివిధ అంశాలను గురించి తెలుసుకుందాం దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సమస్య గురించి, దీనివలప ఏర్పడుతున్న అరోగ్యసమస్యలను గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. మన నిత్యజీవితంలో శబ్దం అనేది ఒక సాధారణాంశం. శబ్దం లేకుండా జీవించడమనేది కష్టం. ఈ అంశం మనకు సమాచార చేరవేతకు, వినోదానికి ఉపకరిస్తుంది.ఇది మనకు పలు సందర్భాలలో తట్టిలేపేందుకు కూడా ఉపకరిస్తుంది. అది శృతిమించకూడదుకదా? గత మూడు దశాబ్దాల క్రితంవరకు పరిశ్రమల వలన,రవాణావాహనాల వలన, బహిరంగసభలవలన, వ్యవసాయ మోటార్లవలన, చిన్న చిన్న చిన్నతరహా పరిశ్రమల వలన, అటోమోబైల్ షాపులవలన ఈ శబ్బకాలుష్యం ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కూడా ఆయా రంగాలనుబట్టి వారికి నివాసప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీచేసేవారు. ప్రస్తుతం రోడ్డుమీదకు వెళితే బస్సుల మోత కన్నా అటోలలో ఏర్పాటు చేస్తున్న స్పీకర్ల వలనే ఎక్కువుగా శబ్దకాలుష్యం ఏర్పడుతుంది. ముగ్గురితో ప్రయాణించాల్సిన అటోలు పది నుంచి పదిహేనుమందితో ప్రయాణించడమే ఒక తప్పిదమయితే, దానిలో చిన్నపాటి మైకు సెట్‌ల సా ౹యిలో శబ్దాలతో పాటలు వేస్తుండడంతో అందులో ప్రయాణించే వారితో పాటు, వాటివెనుక వెళ్తున్న వారికి కూడా దాని ప్రభావం పడుతుంది. కొన్ని సమయాలలో వెనక వెళ్తున్న భారీ వాహనాల డ్రయివర్లు హరన్ కొట్టినా వినిపించక వాటికి అడ్డంగా రావడంతో ప్రమాదాలకు గురై వారితోపాటు ప్రయాణికులనుకూడా మృత్యువాతన పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మనం సమాజంలో మన వినికిడికి కావాల్సిన శబ్దంకన్నా వందరెట్లు ఎక్కువుగా వినవల్సివస్తుంది. పెళ్ళి ఉనా ౹, గృహప్రవేశం ఉన్నా, పుట్టినరోజు ఉన్నా చివరకు ప్రార్ధనలపేరిట కూడా రోజులుతరబడి అధిక శబ్దాలతో మైకులుమోతతో అదరగొడు తున్నారు.ఎవరైనా శబ్దం తగ్గించమని అడిగితే వారితో తగాదాలకు దిగుతున్నారు. వీటికి తోడు రానున్నవి ఎన్నికల సీజన్ కావడంతో వీటి గోల మరింతపెరిగి ఎక్కడ తమకు ప్రాణసంకటంగా మారుతాయోనన్న అందోళనను పలువురు వ్యక్తంచేస్తున్నారు.వీటన్నిటికి పోలీసు, కాలుష్యమండలి అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని వీరు అరోపిస్తున్నారు. ఒక మైకుసెట్ ఏర్పాటు చేయాలంటే పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, రాత్రి 10గంటలకల్లా అపివేయాలని, పాఠశాలలకు, అసుపత్రులకు, చిన్న పిల్లలతో కూడిన గృహాలకు సమీపంలో మైకు సెట్‌లు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు వాటి అమలుకు, అధిగమించేవారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడంలేదని వీరు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషంకోసం మ్యూజిక్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని, కాని ఎదుటవారు మానసిక,శారీరక రుగ్మతలకు గురికాకుండా అవి ఉండాలని వీరు గుర్తు చేస్తున్నారు.కనుక ఇప్పటికైనా పోలీసు అధాకారులు అటోల యజమానులతోను, మైక్‌సెట్ల యజమానులుతోను సమావేశం ఏర్పాటు చేసి, వారికి చైతన్య పరచాలని, అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవడం, వారి మైక్ సెట్లను, స్పీకర్‌బాక్స్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నారు.



**శబ్దకాలుష్యం వలన కలిగే ఆరోగ్యపరమైన అనర్ధాలు**

శబ్దకాలుష్యం వలన పలు అరోగ్య సమస్యలు ఏర్పడతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాటిని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమని వీరు చెబుతున్నారు. వాటి గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. శబ్దకాలుష్యం వలన మెదడులోని సున్నితమైన నరాలు ఒత్తిడిగి గురై తలనొప్పి ప్రారంభమవుతుంది. ఈ శబ్దాల ఒత్తిడి మరింతగా పెరిగితే తలలోని నరాలు చిట్లి రక్తస్రావంతోపాటు, మరణానికి కూడా దారి తీయవచ్చని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా శబ్దాల తీవ్రత పెరిగేకొలది గుండె స్పంన పెరిగి గుండెపోటుకు, మరణానికి దారితీమవచ్చని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా శబ్దాల ఒత్తిడివలన రక్తంలోని కొలస్ట్రాల్ శాతం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రక్తప్రసరణ వేగం తగ్గిపోయే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అదేవిధంగా గుండెలో నొప్పి ప్రారంభమై, గుండెపోటుకు దారితీసే ప్రమాదంకూడా ఉందంటున్నారు.ఈ రక్తప్రసరణలో మార్పు రావడంతో కళ్ళకు అందాల్సిన రక్తం అందక కంటిచూపుపై రాత్రి సమయాలలో ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కండరాలపై కూడా ప్రభావం చూపే అవకాశంకూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. నిద్రలేమికి కూడా దారి తీసే అవకాశముందంటున్నారు. ఈ నేపథ్యంలో అందరూ ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకొని, వారి గృహాలలో గోడగడియారాలు, టెలిఫోను, కాలింగ్ బెల్‌ల శబ్ద తరంగాలపై కూడా శ్రద్ద తీసుకుని, వాటి శబ్దాల పరిమితి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

# రుమటాయిడ్ ఆర్థరైటీస్‌తో జర భద్రం

పీఎం పాలెం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుం టేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థ్రైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్థ్రైటిస్(కీళ్ళవాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువుగా పట్టిపీడించే ఈకీళ్ళవాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్తున్న వేళ ఈకీళ్ళవాతానికి సంబంధించిన సమగ్రవివరాలను ప్రభాతవార్త మీముందుకు తెస్తోంది. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణవ్యవస్థ ఉంది. దీని పేరు రోగనిరోధకవ్యవస్థ. మనం వ్యాధుల బారినపడకుండా ఎటువంటి సూక్ష్మక్రిములు మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారాకాస్తుందీ వ్యవస్థ. రేయింబవళ్ళు ఈబాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వహిస్తుంది. కాని ఒక్కోసారి ఇది పొరబడుతుంది. ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలుసుకోలేని సందిగ్ధంలో పడిపోతూ, ఏకంగా మనశరీర భాగాలమీదే దాడిచేస్తోంది. ఫలితమే రకరకాల అటో ఇమ్యూన్ సమస్యలు. కీళ్ళవాతం (రుమటాయిడ్ అర్థ్రైటిస్) కూడా ఇలా తలెత్తే సమస్యే. ఇది మనకీళ్ళలో ఎముకలమధ్య ఉండే మృధువైన సైనోవియం పొరను చూసి, దాన్ని హానికారక శత్రువుగా పొరబడి, దానిపై దాడిచేసి దెబ్బతీయటం అరంభిస్తుంది. దీంతో కీళ్ళు ఎర్రగా వాచిపోవటం, నొప్పులువంటి బాధలన్నీ అరంభమవుతాయి. అయితే ఇది ఎందుకిలా ప్రవర్తిస్తోందో, ఎవరిలో ఇటువంటి సమస్యలు తెచ్చిపెడుతుందో చెప్పటంకష్టం. ఇప్పుడిప్పుడే దీనివెనుక ఉన్న జన్యుపరమైన, జీవనశైలిపరమైన కారణాలను అర్ధంచేసుకుంటున్నారు. మొత్తానికి దీన్ని ఎంత త్వరగా, వీలైతే ఇంకాముందుగానే గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభిస్తే కీళ్ళు దెబ్బతినకుండా రక్షించుకోవటం, సాధారణ జీవితంగడపటం సాధ్యమవుతుంది. రుమటాయిడ్ అర్థ్రైటిస్ విషయంలో రక్తపరీక్షలు వంటివాటి కంటే కూడా వైద్యులు విచక్షణకి ప్రాధాన్యత ఎక్కువ.లక్షణాలతీరు, కొన్ని పరీక్షల సహాయంతో వైద్యులు ఖచ్చితంగా నిర్ధారిస్తారు. కీళ్ళ వాతం లక్షణాలు చాలా రూపాలలో కనిపిస్తాయి. జాయింట్లు ఎర్రగా వాచిపోయి నొప్పి కలిగి ఉండడం, వాటిని ముట్టుకుని చూస్తే వేడిగా ఉండడం,కీలు కదలికలు కష్టంగా తయారవటం, ఉదయం లేస్తూనే కీళ్ళ కదలికలు బాధాకరంగా ఉండడం, వాపు,నొప్పి తీవ్రత ఎపుడూ పెరుగుతూ, తగ్గుతూ ఉండడం ప్రధానమైనవి. ఇవేకాక చాలామందిలో రక్తహీనత, అకలి సరిగా లేకపోవడం, నిస్సత్తువ, బరువు తగ్గిపోతుండడం, బాధలు ఉన్నపుడు కొద్దిపాటి జ్వరం, మోచేయి,మణికట్టు ప్రాంతములో చిన్న బుడిపెలు(వీటినే రుమాటాయిడ్ నాడ్యూల్స్ అంటారు)ఉండొచ్చు. ఇవి ఉన్నవారిలో వ్యాధితీవ్రత చాలా ఎక్కువుగా ఉంటుంది. ఎక్కువ కీళ్ళు వాయడం, రెండువైపులా ఒకేరకం కీళ్ల ప్రభావితం కావటం, నొప్పి తదితర లక్షణాలు 6వారాలుకన్నా ఎక్కువ కాలం ఉంటే దాన్ని కీళ్ళవాతంంగా భావించవచ్చు. కీళ్ళవాతాన్ని అరుదైన సమస్యగా భావిస్తుంటారుగాని ఇది చాలామందిలో కనిపిస్తుంది. మన జనాభాలో సుమారు ఒకశాతం మంది దీనితో బాధపడుతున్నట్లుగా వైద్యనిపుణులు చెబుతున్నారు. కాని చాలామంది దీన్ని కీళ్ళవాతంగా గుర్తించలేక ఏదో మామూలు కీళ్ళనొప్పులేనని భావిస్తూ, సమస్య ముదిరిపోయే వరకు తాత్సారం చేస్తున్నారు. కీళ్ళవాత లక్షణాలు కనిపించగానే స్పందించాలి. దీన్ని సత్వరం గుర్తించి చికిత్స చేయటం ఎంతో అవసరం. లేకపోతే పరిస్థితి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. కీళ్ళవాతం వచ్చిన తొలిదశలో కీళ్ళమీది పైపొరమాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదిరినకొలది క్రమేపీ అది కీళ్ళను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇలా తీవ్రమయితే కీళ్ళమధ్య ఖాళీ తగ్గిపోతోంది. దీంతో ఎముకలరాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్ళకు కీళ్ల మొత్తం దెబ్బతింటాయి. కీళ్ళవాతాన్ని నిర్లక్ష్యంచేస్తే ఇతరవ్యాధులు ముంచుకొచ్చే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయి. కీళ్ళవాతాన్ని నియంత్రించుకోకపోతే గుండెజబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ళముందుగానే వచ్చే ప్రమాదముంది. కళ్ళు పొడిబారడం, లాలాజలం తగ్గిపోవడంతోపాటు గుండెచుట్టూ, వూపిరితిత్తులుచుట్టూ నీరు చేరటంవంటి ఇబ్బందులు ఎదరవవచ్చు.కీళ్ళవాతాన్ని నియంత్రణలో ఉంచుకుంటే ఈ దుష్రభావాల బెడద ఉండదు. లాలాజలగ్రంధులు దెబ్బతింటే నోరు ఎండిపోతోంది. దీంతో పిప్పిపళ్ళు వచ్చి, త్వరగా దంతాలు ఊడిపోతాయి. నాడులు చుట్టూ ఉండే రక్తనాళాలు దెబ్బతినటం వల్ల కాళ్ళల్లో తిమ్మిరి, స్పర్శ తగ్గిపోవటంవంటివి మొదలవుతాయి. చర్మంమీద పుండ్లు పడటం, నాడులు దెబ్బతిని న్యూరోపతి రావొచ్చు. రక్తంలో రుమటాయిడ్ ఫ్యాక్టర్(అర్ఎ ఫ్యాక్టర్) ఎలా ఉందో చూస్తారు. అరంభదశలో ఇది 75శాతం మందిలో పాజిటివ్‌గా ఉంటుంది. నెగిటివ్‌గా వచ్చినవారికి కొన్నాళ్ళ తర్వాత మళ్ళీ రక్తపరీక్షలు చేయాల్సిఉంటుంది. వ్యాధిలక్షణాలు స్పష్టంగానే కనబడుతున్నా రక్తంలో అర్ఎ ఫ్యాక్టర్ నెగిటివ్ ఉన్నవారికి ఈ పరీక్ష అవసరం. ఇది పాజిటివ్‌గా వస్తే కీళ్ళవాతం ఉన్నట్లుగా భావించాల్సి ఉంటుంది. ఇవి కీళ్ళవాతం బాధితుల్లో చాలా ఎక్కువుగా ఉంటాయి. హెమోగ్లోబిన్ తక్కువ ఉండొచ్చు.వీటికి తోడు వాచిన కీళ్ళ ఎక్స్‌రే, ఎంఅర్ఐ వంటివి వ్యాధి నిర్ధారణలో ఉపయోగపడతాయి. కీళ్ళవాతానికి చికిత్స లేదని, ఒకసారి వచ్చిందంటే జీవితాంతం బాధలు పడాల్సిందేనని చాలామంది అపోహపడుతున్నారు. కాని దీనికి సమర్ధమైన చికిత్స ఉంది. దీనికి ఇచ్చే మందులు నాలుగు రకాలుగా విభజించి, తగ్గుదలకు నాలుగంచెలలో మందులు వాడిస్తారు. నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటర్ రకం నొప్పి నివారణ మందుల్లో పవర్‌తక్కువగా ఉన్న టాబ్లెట్‌లను(ఉదా: పారాసెట్‌మాల్, ట్రమడాల్ వంటివి) ముందుగా వాడించి, అంతకీ తగ్గకపోతే క్రమేనా పవర్ పెంచుతూ బ్రూఫెన్, నేఫ్రోసిన్, నిమునులైడ్, ఓవరాల్ వంటివి వాడమని సిఫార్సు చేస్తారు. కాని నొప్పి ఏమాత్రం తగ్గుముఖం పట్టినా, వాటిని అపివేయమని సూచిస్తారు. లేకుంటే అమందులు గుండెమీద దుష్ప్రభావం చూపే ప్రమాదముంది. ఇవి నొప్పి తీవ్రతను తగ్గించటంలో బాగా తోడ్పడతాయి. వీటిని చాలా పరిమిత కాలానికి( అంటే కీళ్ళవాతం తగ్గేందుకు ఇచ్చే దీర్ఘకాలిక మందుల ప్రభావం మొదలయ్యే వరకు) ఇస్తారు. ఎక్కువరోజులు వాడితే వీటితో దుష్ప్రభావాలు ఉంటాయి గనుక వీటిని తక్కువ మోతాదులో నెలా లేక రెండునెలలు మాత్రమే వాడమని సిఫార్సుచేస్తారు. డిసీజ్ మోడిఫైయింగ్ యాంటీ రుమాంటిక్ డ్రగ్స్‌గా పిలిచే వాటిని రోగి పరిస్థితినిబట్టి తగుమోతాదులో ఇస్తుంటారు. క్యాన్సరు రోగులకు అత్యధిక మోతాదులో వాడే ఈ మందులు చాలా పవర్‌ఫుల్ అయినవి కాబట్టి తప్పనిసరి పరిస్థితిలో వాడడం జరుగుతుంది .ఈమందులు కీళ్ళవాతానికి బాగా పనిచేస్తాయి కాబట్టి వారానికి ఒకరోజు వాడమని సూచిస్తారు. అదీ వైద్యనిపుణుల పర్యవేక్షణలోనే వాడింపిస్తారు. కొత్తతరం ఖరీదైన మందులివి. ఈ మందులను ఇంజక్షనురూపంలో చర్మంకిందకుగాని, రక్తనాళంలోకిగాని ఇస్తారు. దీంతో సమస్యనుంచి మంచి ఉపశమనం కలుగుతుంది. ఫలితాలు చాలా బాగుంటాయి.

# తీర ప్రాంతాలకు ఉప్పు నీటి ముప్పు

విశాఖపట్నం, ప్రభాతవార్త

సాగరనగరంగా, స్మార్టుసిటీగా పిలవబడే విశాఖకు అదే సాగరం(సముద్రం)తో ముప్పు తప్పేటట్టులేదని పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు లభ్యంకాని పరిస్థితేనని వీరు వివరిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రత్యక్షంగా ప్రకృతే కారణమైనా, పరోక్షంగా ప్రజలేనని, వీరు చేసే మానవ తప్పిదాలే ఎక్కువగా ఈ పరిస్థితికి దారితీస్తుందని వీరు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు చేసే పనులు, అవిచేసే చట్టాలను తమ చుట్టాలుగా చేసుకుని అ క్రమణలకు, అత్యుత్సాహాలకు పోయి నాయకగణం చేసే పనులు ప్రజలకు త్రాగునీరు లేకుండా, ఉప్పునీరే దొరికేలా చేస్తున్నాయని వీరు అక్షేపిస్తున్నారు. ఈ ప్రమాద పరిస్థితికి గల మూలకారణాలను ఒక్కసారి పరిశీలిద్దాం. ప్రకృతిసిద్దంగా ఎండ,గాలి,వర్షం,నేల ఏర్పడిన విషయం అందరికి తెలిసిందే. వీటికి కొన్ని సమయాలలో ప్రకృతి సిద్దంగాను, ఎక్కువశాతం మానవచర్యలవలన ఏర్పడే ముప్పు చేరడంతో పంచభూతాలుగా మారిన విషయం తెలిసిందే. అయితే ఇవన్నీ ఒక చక్రీయ పద్దతిలో తిరుగుతూ, మన జీవనానికి ఉపయోగపడుతున్నాయి. నేలపై ఉన్న తేమ ఎండవేడిమికి అవిరిగా మారుతుంది.అవి మేఘాలుగా ఏర్పడి, వాటిపై గాలిప్రభావం పడడంతో వర్షపు చినుకులుగా కురుస్తుంది. అచినుకులుతో, నేల తడిసి ప్రకృతిసిద్దంగా చెట్లు మొలసి మనకు చల్లదనాన్ని, పచ్చదనాన్ని పంచుతున్నాయి. అవి నేల కోతకు గురికాకుండా కాపాడుతున్నాయి. వర్షపు నీరు పల్లపు ప్రాంతాలలోకి చేరి అవి వాగులుగా, చెరువులుగా మారి, అనీరు భూమిపొరలలోకి ఇంకి, అవసరమైన సమయంలో మనకు దాహాన్ని తీరుస్తున్నాయి. అయితే ఈ ప్రకృతి సంపద జనాలు పెరిగి, వారు స్వార్ధాలు మరిగి ప్రకృతిని నాశనం చేసేపరిస్థితిని కల్పిస్తున్నాయి. భూగర్భ పొరలలో మంచినీరు ఎందుకు లభ్యంకావడంలేదు.: పది సంవత్సరాల క్రితంవరకు విశాఖ నగరంలోకూడా అక్కడక్కడా చిన్నచిన్న చెరువులు, కొండవాగులు ఉండేవి. దీనితో ఏమాత్రం వారకురిసినా ఎంతోకొంత నీరు వాటిలోకి చేరి, భూగర్భపొరలలోకి ఇంకేది. అదేవిధంగా నగరం చుట్టూ విస్తరంగా చెట్లు ఉండడంతో వర్షాలు విస్తరంగా కురిసేవి. ఏమాత్రం వర్షం కురిసినా, కొండవాగులుద్వారా నీరు మేఘాద్రిగెడ్డ, ముడసర్లోవ గంభీరం రిజర్వాయర్లలోకి చేరేది. అయితే 2005లో హుదూద్ మహమ్మారి పచ్చదనాన్ని తుడిచిపెట్టివేయడంతో పచ్చదనం పూర్తిగా పోయి నగరప్రాంతం కొంతవరకు బోసిపోయింది. అదేవిధంగా భూఅక్రమణదారులు, విద్యాసంస్థల అధినేతలు కొండప్రాంతానే ఎంచుకోవడంతో కొండవాగులు పూర్తిగా కప్పివేయబడ్డాయి. దీనితో నగరానికి నీటివనరులుగా ఉన్న ముడసర్లోవ, గంభీరం, మేఘాద్రిగెడ్డ వంటివి నామమాత్రంగా మారి, వాటి గర్భాలలోనే తడికి నోచుకోని దుస్థితికి చేరుకున్నాయి. అదేవిధంగా రియల్ ఎస్టేట్లు పేరిట ఎక్కడపడితే అక్కడ వెంచర్లువేసి, మొక్కలను నరికివేస్తుండడంతో పచ్చదనం పోయి, తద్వారా వర్షాలకు చోటులేకుండా పోయింది. అదేవిధంగా అభివృద్ది పేరిట ఎక్కడబడితే అక్కడ సిమ్మెంటు రోడ్లు , సిసి డ్రయినేజీలు నిర్మించివేస్తుండడంతో వర్షపునీరు భూమిలోకి ఇంకేందుకు అవకాశం లేకుండా పోతోంది. కనీసం అనీటినైనా భూమిలోకి ఇంకేలా ఎటువంటి చర్యలు తీసుకున్న చర్యలు కానరాలేదు. దీంతో ప్రజలకు నోరుతడపాల్సిన భూదేవత, తానే గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తుంది.

సముద్రపునీరు భూపొరలలోకి ఎలాచేరుతుంది: సాధారణంగా భూగర్భపొరలలో మంచినీటి సంపద ఉన్నన్నాళ్ళూ సముద్రజలాలలు రాకుండా అడ్డుకుంటుంది.ఈపరిస్థితుల్లో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేక, వాల్టాచట్టం అమలుకాక, ఎక్కడపడితే అక్కడ వందల అడుగుల లోతు బోరింగులు తవ్వివేస్తుండడంతో భూగర్భంలోని నీటిఛాయలు మరీపాతాళానికి జారిపోతున్నాయి. అసలే వర్షాలు పడని పరిస్థితిలో వందలాది బోర్లను తవ్వి మోటార్లతో తోడివేస్తే నీటినిల్వలు ఎన్నాళ్ళు సరిపోతాయో అలోచించాలి. ఈరకంగా ఎపుడైతే అమంచినీటి ఛాయలు తగ్గిపోతాయో, సమద్రజలాలలు చాపకిందనీరులా అభూగర్భ పోరలలోకి చేరి శ్వాశ్వత స్థావరాన్ని ఏర్పరుచుకుంటాయి. ఉప్పునీటిలో ఉన్న క్లోరైడ్, సుద్ద భూపొరలను కప్పివేయడంతో అప్రాంతంలో వర్షాలు పడినపుడు అనీరు భూపొరలలోకి చేరకుండా అడ్డుతగులుతాయి.

## ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

హుకుంపేట, మే 11, ప్రభాతవార్త



ప్రజల భూములను కబ్జా చేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారని మాజీమంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఆరోపించారు. హుకుంపేట మండలం కొంతెలి పంచాయతీలో కూటమి అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో శనివారం పాల్గొన్న మాజీ మంత్రి విలేఖర్లతో మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రజల భూములను కాజేసేందుకే ఈ లాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారని అన్నారు. దేశంలో ఇప్పటి వరకూ బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయలేదన్నారు. మరి ఆ చట్టం చేయడానికి జగన్ రెడ్డి ఎందుకు ఉత్సాహం చూపుతున్నారో ప్రజలకు అర్థమైందని తెలిపారు. ప్రజల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి ప్రభుత్వం లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చిందనీ,రాష్ట్రంలో లాండ్ టైట్లింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైకాపా ప్రభుత్వం జీవో నెం.512ను తెచ్చింది. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి ఛైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తర్వులిచ్చారనీ పేర్కొన్నారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడుతున్నారనీ విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలినీ డిమాండ్ చేశారు. లాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ.8లక్షల కోట్లు స్వాహా చేశారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణను తొలగించడానికే రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారు తప్ప ప్రజలకు మేలు చేసేదేమీ లేదని తెలిపారు. జగన్ రెడ్డి బినామి కంపెనీ ఇండో సోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూముల్ని కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నంచేస్తున్నారనీ పేర్కొన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా జగన్ భూ మాఫియా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికే తొందర తొందరగా ఈ చట్టం చేశారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేయడమంటే మన భూ హక్కుల్ని, మన ఆస్తి హక్కులపై అధికారాల్ని పూర్తిగా వైకాపా నాయకులకు కట్టబెట్టినట్లే అవుతుందనీ తెలిపారు. ఈ చట్టంలోని సెక్షన్–5లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్వో) నియామకం గురించి ఉంది. "ఏ వ్యక్తినైనా, వ్యక్తులనైనా టీఆర్వోగా నియమించవచ్చని అందులో ఉందనీ, టిఆర్వోలుగా జగన్ ముఠా వాళ్లకి నచ్చిన వాళ్ళను నియమిస్తారనీ ఆరోపించారు. ల్యాండ్ టైటిల్ రిజిస్టర్లో అసలు యజమానుల పేర్లకు బదులు వైకాపా వారు చెప్పిన పేర్లు రాయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతారు తప్ప, ఏదైనా ఆస్తి తమదేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో వున్నట్టు "డిస్ప్యూట్ రిజిస్టర్"లో టిఆర్వో నమోదు చేస్తారు. దీనిపై నిజమైన యజమాని సివిల్ కోర్టులకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోధిస్తుందనీ, ఇలా అనేక ప్రమాదకర సెక్షన్లు ఈ చట్టంలో చేర్చారన్నారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్బా చేయడానికి లేదా కారు చౌకగా కొట్టెయ్యడానికి ఆగమేగాల మీద ఈ భూభక్ష చట్టం చేశారనీ, మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైకాపా ప్రభుత్వాన్ని, జగన్‌ను ఓడించాలనీ కోరారు. మన భూములకు రక్షణ ఉండాలంటే తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి, చంద్రన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలనీ, సైకిల్, గ్లాస్, కమలం గుర్తుల బటన్ నొక్కి కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. వైకాపాను ఓడిద్దాం.. జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపిద్దాం– టీడీపీను గెలిపించి మన భూ హక్కులు కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటు కూటమి అభ్యర్థి పాంగి రాజారావు మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ పాడి బలన్న వైస్ సర్పంచ్ రాంబాబు బీజేపీ మండల అధ్యక్షుడు గాసాన్న జనసేన మండల అధ్యక్షుడు కోటేశ్వర పడాల పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లాలో ఉన్న 1021 పోలింగ్ కేంద్రాలు -610 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తింపు -695 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు,మే11,ప్రభాతవార్త



జిల్లాలలో ఈనెల 13న సజావుగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసామని అల్లూరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లుపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 7లక్షల 71 వేల 193 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. మహిళా ఓటర్లు అత్యధికంగా ఉన్నారని 4.34 మహిళా ఓటర్ల ఉన్నారని చెప్పారు. పాడేరు, రంప చోడవరం, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గాలను 172 సెక్టార్లు విభజించి 190 మంది సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. పోలింగ్ అధికారులకు, సిబ్బందికి రెండు విడతలలో ఎన్నికల నిర్వహణపై సమగ్రమైన శిక్షణ అందించామని పేర్కొన్నారు. అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గానికి అరకు వ్యాలీలోను, పాడేరుకు పాడేరు డిగ్రీ కళాశాలలోనూ, రంపచోడవరానికి ఐటిడిఎం పంపిణీ మూడు పంపిణీ కేంద్రాలను ఏర్పాట్లు చేసామని కలెక్టర్ చెప్పారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గంలో రిసెప్షన్ కేంద్రం, అరకు వ్యాలీ పాడేరు, అసెంబ్లీ నియోజక వర్గాలకు పాడేరులో రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. పోలింగ్ సరళిని పరిశీలించడానికి 200 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలోను మౌలిక సదుపాయాలను కల్పించామని చెప్పారు. జిల్లాలో ఉదయం 7.00గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ శాతాన్ని పెంచడానికి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 85శాతం పోలింగ్ పెంచడానికి కృషి చేసామన్నారు. అల్లూరి జిల్లా లో 1021 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. 695 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అరకు అసెంబ్లీ లో 304 పోలింగ్ కేంద్రాలు,పాడేరు అసెంబ్లీలో 318 పోలింగ్ కేంద్రాలు, రంపచోడవరం అసెంబ్లీలో 399 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. పోలింగ్ సిబ్బందికి తగిన రవాణా సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. ముందుగా లోక్ సభ స్థానానికి, తరువాత అసెంబ్లీ స్థానానికి ఓటు హక్కు వేయడానికి అవకాశం కల్పిస్తామన్నారు.

### పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా

ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లాలో ఉన్న 1021 పోలింగ్ కేంద్రాలలో 610 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 5400 పోలీసులను నియమించామని ఎస్పీ చెప్పారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమాచార సేకరణకు సిగ్నల్ లేని చోట విహెచ్ ఎఫ్ సెట్లు ఏర్పాటు చేసామని అన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన తరువాత 24 ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేసామని దర్యాప్తు చేస్తున్నామన్నారు. 4776 లీటర్ల నాటు సారా, 2740 లీటర్ల మద్యం సీజ్ చేసామన్నారు.2424 కేజీల గంజాయి సీజ్ చేయడం జరిగిందన్నారు. నాలుగు నగదు కేసులను నమోదు చేసామన్నారు. 15 మంది అభ్యర్థులకు సెక్యూరిటీ సదుపాయం కల్పించామని, కౌంటింగ్ కూడా కొనసాగిస్తామని చెప్పారు. ఇటువంటి వ్యక్తులు అనధికారంగా అతిథిగృహాలలో ఉంటే చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుహీన్ సిన్హా హెచ్చరించారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం -మూలకు చేరిన ప్రచార వాహనాలు..

నక్కపల్లి, మే 11, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో హోరెత్తిన ఎన్నికల ప్రచారాలు శనివారం సాయంత్రం 6గం.కు చల్లబడ్డాయి. ఓటింగ్ లేస్తే రాత్రి 10గం.ల వరకు పోటీల్లోను ఉన్న అభ్యర్థులు వారి వారి ప్రచారాలతో పల్లెల్లో ఎన్నికల ప్రచారాలు హోరు ఎత్తిపోయాయి. ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం 6గం. వరకు ప్రచారానికి అనుమతులు ఇవ్వడంతో ఆయా రాజకీయ పార్టీలు సకాలంలో వారి ప్రచారాలను ముగించుకున్నారు. శనివారం సాయంత్రం 6గం. వరకు హోరెత్తిన ప్రచారం ఒక్కసారిగా ఆ వాహనాలు మూలకు చేర్చి ఎవరికి వారు వాహనాలకు ఉన్న ఫ్లెక్సీలు తొలగించి ఊపిరి పీల్చుకున్నారు.

## గజమాలతో అనితమ్మకు స్వాగతం..

నక్కపల్లి, మే11, ప్రభాతవార్త



టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్.రాయవరం మండలం పెద్ద గుమ్ములూరులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు వినోద్ రాజు, నవీన్ రాజు నాయకత్వంలో క్షత్రియులు, గ్రామస్తులు గజమాలతో ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆ గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని అనిత ను ఆశీర్వదించారు. ఆమెకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని చంద్రబాబును మళ్ళీ ఈ రాష్ట్రానికి రప్పించుకుందామని ఆమె కోరారు.

## రేపటి పేట అసెంబ్లీ పోలింగ్‌కు సర్వం సిద్ధం..

### ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు... అణువణువు పరిశీలిస్తున్న ఆర్.ఓ గీతాంజలి..

నక్కపల్లి, మే 11, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన సోమవారం జరిగే పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లు ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. ఆర్ఓ కే.గీతాంజలి ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సారథ్యంలో అణు వణువు పరిశీలిస్తూ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటఉరట్ల మండలాలు ఉండగా వాటికి సంబంధించి 292 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎంత రెండు లక్షల 50వేల 744 మంది మంది ఓటు హక్కును వినియోగిం చుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉండేటట్లు ఓటర్లుకి ఇబ్బంది కలగకుండా జరిగేటట్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో లక్ష ఇరవై మూడు వేల 363 మంది (పురుషులు), 1,27 379 మంది (స్త్రీలు) ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసి తిరిగి వెళ్ళేటట్లు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎండ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేకమైన టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆర్.ఓకే గీతాంజలి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 292 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఈవీఎం తీసుకొని వెళ్లేందుకు స్థానిక జూనియర్ కళాశాలలో పంపిణీ కేంద్రంగా ఏర్పాటు చేశామని, అక్కడి నుంచే ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది పోలింగ్ సామాగ్రితో బయలుదేరి వెళ్తారని తెలిపారు. 28 రూట్లు, 28 జోన్లు, 28 మంది సెక్టోరియల్ అధికారులు పర్యవేక్షణలో ఈ పోలింగ్ జరుగుతుందని, పోలింగ్కు సుమారు 1700 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని ఆమె చెప్పారు. ఆయా రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు ఏర్పాటు చేసుకునేందుకు మొదటి రోజు సాయంత్రం పిఓకు ధృవపత్రం అందజేయాలని, ఆ మేరకు ఎంపికైన ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు సోమవారం ఉదయం ఐదు గంటలకే చేరుకోవాలని సూచించారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గం.వరకు ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు పోలింగ్ కొనసాగుతుందని, ఒకానొక పరిస్థితుల్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో సమయం ముగిసేసరికి ఓటర్లు బార్లు తీరు ఉంటే చివరి వ్యక్తికి టోక్నిచ్చి పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగేటట్లు ప్రజలు ఓటర్లు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నక్కపల్లి పాయకరావుపేట, ఎస్.రాయవరం, సిఐలు అప్పలరాజు, అప్పన్న, అంబటి విజయకుమార్ మాట్లాడుతూ ప్రధానంగా ఈ ఎన్నికలకు సంబంధించి పాయకరావుపేట నియోజకవర్గంలో సమస్య అధికమైన గ్రామాల పట్ల ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని చెప్పారు. పెద్ద ఎత్తున ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్లు దాటి ఎవరూ లోపలికి రావడానికి వీలులేదని వారు హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల నియమ నిబంధనలకు సంబంధించి ఓటర్లు వ్యవహరించాల్సిన తీరు తెన్నులపై తెలియజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, డిఎస్పి ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని చెప్పారు. ఆర్.ఓకే. గీతాంజలితోపాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.శ్రీకాంత్, తహశీల్దార్లు సూర్యనారాయణ, జానకి, రమణారావు, ఎలక్షన్ డిటి చైనలు, డిడి సత్యనారాయణ, ఆర్ఐ కన్నబాబు తదితరులు ఉన్నారు.

## ధృవపత్రాలు అందజేయండి : ఆర్వోకు ఏపీటీఎఫ్ వినతి..

నక్కపల్లి, మే 11, ప్రభాతవార్త



ఎన్నికల విధులలో పాల్గొనే ఉపాధ్యాయ సిబ్బంది (వేకేషన్ డిపార్ట్‌మెంట్) అందరికీ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని శనివారం ఆర్వో కే గీతాంజలికి ఏపిటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కెకెఎల్ఎన్ ధర్మారావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆర్వో పోలింగ్ డ్యూటీ సిబ్బంది అందరూ డ్యూటీ సర్టిఫికెట్ రెడీ చేసుకుని ఇస్తే సర్టిఫికెట్స్‌ను త్వరితగతంగా అందిస్తామని ఆర్వో తెలిపారు. ఆర్వోని కలిసిన వారిలో స్టేట్ కౌన్సిలర్ కొండలరావు, నక్కపల్లి, రాయవరం ప్రధాన కార్యదర్శులు అప్పలరాజు, సునీల్ ముఖ్య కార్యకర్తలు ఫాల్గుణరావు, గోవిందరావు, సింహాచలం, రంగబాబు కాదంబరి కనకారావు పాల్గొన్నారు.

## అన్ని రహదారులు ఆ గ్రామాల వైపే

### వాహనాలతో రద్దీగా కనిపిస్తున్న టోల్ ప్లాజాలు..

నక్కపల్లి, మే 11, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ప్రజలు వారి వారి సొంత గ్రామాలకు ఓటు వేసేందుకు పయనమయ్యారు. కార్లు ఇతర వాహనాల్లో సిద్ధమైతే కొంతమంది బస్సుల్లో ప్రయాణమయ్యారు. వీరు రాకపోకల వల్ల మండలంలోని వేంపాడు–కాగితా టోల్ ప్లాజా వద్ద పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోతున్నాయి. సంక్రాంతి పండక్కి చూశాం మళ్లీ ఎన్నికల వాతావరణానికి ఈ వాహనాలు తాకిడి కనిపించింది.

## పోలవరాన్ని నిర్వీర్యం చేశారు..

అరకు, మే 11, ప్రభాతవార్త



చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో పోలవరం 80 శాతం పూర్తిచేస్తే ఈ 5సం.లో జగన్ మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టును పట్టించుకోకుండా పూర్తిగా నిర్వీర్యం చేశారనీ, రివర్స్ టెండర్ పేరుతో కాలయాపన చేశారనీ జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చివరిరోజు ప్రచారంలో భాగంగా రంప చోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం తోటపల్లి, కూనవరం, విఆర్ పురం, మండలంలలో సూర్యతాపాన్ని సైతం లెక్కచేయకుండా అరకు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీత ప్రజలనుద్దేశించి రేఖపల్లి గ్రామంలో మాట్లాడుతూ పోలవరం ముంపు గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని, అటు తెలంగాణకు ఇటు ఆంధ్రకు చెందకుండా అయోమయంలో ఇక్కడ ప్రజలు బ్రతుకుతున్నారని, ఎన్డీఏ ప్రభుత్వ వచ్చిన 2సం.ల్లో ప్రత్యేక శ్రద్ధతో పోలవరం పూర్తి చేస్తామని బీజేపీ కేంద్ర నాయకులు హామీ ఇచ్చారని తెలియజేసారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్ముతున్నది మద్యం కాదని విషం అమ్ముతున్నారని, మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్ చేయకుండా డబ్బులన్నీ తాడేపల్లి కి నేరుగా తరలిస్తున్నారనీ, విష మద్యంతో అనేకమంది అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. వరదలొస్తే సైకో ఆనందిస్తున్నాడనీ. బురద నీళ్ళల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కనీసం బీచింగ్ కూడా సప్లయ్ చేయలేదనీ గ్రామాలన్నీ బురదమయంగా మారుతున్న సమస్య పరిష్కారం చూపలేదని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పోలవరం జిల్లాకోసం చాలా ఏళ్లుగా పోరాడుతున్న చలించడం లేదని మీ కోసం ఆలోచించలేదనీ మీ పిల్లల భవిష్యత్తుకు రాష్ట్ర భవిష్యత్తుకు పవన్ కళ్యాణ్ అనేక త్యాగాలు చేశారనీ. పదవులను త్యాగం చేసి కూటమి ఏర్పాటుకు కృషిచేసి, జగన్ మోహన్ రెడ్డికి సవాలు చేస్తూ రానున్న ఎన్నికలలో ఓటమికి సిద్ధంగా ఉండాలని పలు సభలలో జగన్మోహన్ రెడ్డికి సవాలు చేస్తూ చెప్పారని గుర్తు చేశారు. భారతదేశ ప్రధాని ప్రపంచానికి విశ్వగురువుగా మారారని, అభివృద్ధిలో భారత్ మరింత ముందుకు దుసుకెళ్తున్నదని తెలిపారు. విఆర్ పురం మండలంలో రేఖపల్లి,బీసీ కాలనినీ ముంపు మండలాలలో చేర్చడానికి నా శాయశక్తులా కృషిచేస్తాననీ ప్రజలకు హామీనిచ్చారు, చంద్రబాబు చెప్పట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు మెరుగైన జీవనం, ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు.

### ఇక్కడొక ఏజెన్సీసైకో..

రాష్ట్రంలో అక్కడొక సైకో ఉన్నారనీ ఏజెన్సీ టైగర్‌గా చెలామణి అవుతున్న వ్యక్తిని గిరిజనులు ప్రచారానికి వస్తే తరిమి కొట్టిన సిగ్గు లేదని ఎద్దేవా చేశారు. మోది తరఫున రాష్ట్ర ప్రజలందరకి నమస్కారాలు చెప్పమని అనకాపల్లి సభలో మోది చెప్పారనీ తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చి జగన్ మోహన్ రెడ్డి ఆస్తులను లాక్కోవాలని చూస్తున్నాడనీ మీ భూములపై పెత్తనం చేయాలని చూస్తున్నాడని జగన్ ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఈ కార్యక్రమానికి రంప చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష విచ్చేసి ప్రసంగించారు. ఎన్డీఏ కుటుంబ సభ్యులకు, ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తాతయ్య ప్రచారంలో మనవుడు సందడి

నక్కపల్లి, మే 11, ప్రభాతవార్త



పాయకరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే కంబాల జోగులు కుమారుడు సందీప్ కుమారుడు ప్రచారణ సందడి చేశారు. పార్టీ కండువా వేసుకొని జై జగన్ అంటూ నినాదాలు చేశారు మనవడు సందడి చూసి తాతయ్య సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి సూచనలు..

### ఎన్నికల రోజు 144 సెక్షన్ అమలు -నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డి.ఎస్.పి కెవి సత్యనారాయణ

యలమంచిలి, మే 11, ప్రభాతవార్త



పోలీస్ సిబ్బందికి 13న జరిగే ఎన్నికల నియమ నిబంధనలను గురించి పరవాడ డిఎస్పి కె.వి సత్యనారాయణ వివరించారు. యలమంచిలి పట్టణంలో టౌన్‌స్టేషన్‌లో యలమంచిలి నియోజక వర్గానికి సంబంధించిన ఒక డిఎస్పి, నలుగురు సిఐలు, 200 మంది లాండర్ సిబ్బంది, 200 మంది ఆర్మ్డ్ రిజర్వ్ ఫోర్స్, 150 మంది ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, ఎక్స్ ఆర్మీ ఉద్యోగస్తులు ఈ ఎన్నికల్లో విధులను పాల్గొన్నట్లు డిఎస్పీ తెలిపారు. యలమంచిలి, రాంబిల్లి అచ్చుతాపురం, మునగపాక, సంబంధించిన ప్రాంతాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎన్నికల నియమావులు గురించి పరవాడ డిఎస్పి ప్రస్తుత ఎన్నికల యలమంచిలి ఇన్‌చార్జి డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కెవి సత్యనారాయణ వివరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే పై అధికారికి సమాచారం ఇవ్వాలని ఏ విషయాన్ని తేలికగా తీసుకోవద్దని సిబ్బందికి సూచించారు. పూర్తి సమాచారంతోనే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, రాంబిల్లి అచ్చుతాపురం మునగపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లతోపాటు యలమం చిలి టౌన్ ఎస్ఐ పాపి నాయుడు రూరల్ ఎస్సై సింహాచలం మునగపాక ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## 2 లక్షలపై చిలుకు మెజారిటీతో గెలుస్తాం..

### అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ వెల్లడి

అనకాపల్లి, మే 11, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి తాను 2 లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుస్తానని అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి బిజెపి అభ్యర్థి సిఎం రమేష్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే అన్నీ సర్వేలలో గెలుపు పక్కా అని తేలిందన్నారు. ఓటింగ్ శాతం పెరిగితే మెజారిటీ మరింత పెరిగే అవకాశం ఉంటుందని ఆరు సర్వే సంస్థలు ఇచ్చిన నివేదిక ఆధారంగా చెబుతున్నానని అతని వివరించారు. అంతేకాకుండా తాము ప్రముఖ సంస్థలతో నిర్వహించిన సర్వే ప్రకారం అనకాపల్లి జిల్లాలోని 7 నియోజకవర్గాలలో కూడా కూటమి అభ్యర్థులు మెజారిటీతో గెలవబోతున్నారని వెల్లడించారు. అందువలన కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ మరింత కష్టపడి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సీఎం రమేష్ ...

### మాడుగుల ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన కూటమి అభ్యర్థులు

అనకాపల్లి, మే 11, ప్రభాతవార్త



ప్రారంభం నుంచి అందరినీ కలుపుకు పోతూ... ప్రతీ ఒక్కరికీ ప్రాధాన్యతను ఇస్తూ... అందరివాడు అనిపించుకుంటున్న అనకాపల్లి ఉమ్మడి కూటమి బీజేపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో అలుపెరుగని యోధునిలా దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా శనివారం మాడుగుల నియోజకవర్గ శాసన సభ ఉమ్మడి అభ్యర్థి బండారు సత్య నారాయణ మూర్తితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎన్‌డిఏ కూటమి అటు కేంద్రంలోనూ.. ఇటు రాష్ట్రంలోను అధికారంలోకి రావడం తధ్యమని ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అనకాపల్లి పార్లమెంటు స్థానంతో బాటు, పార్థిలోవున్న 7శాసనసభ నియోజకవర్గాలలో కూడా ప్రజలనుంచి వచ్చిన, వస్తున్న స్పందన చూస్తుంటే తనతో బాటు, కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని అనిపిస్తోందని అన్నారు. మాడుగుల శాసనసభ ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ తీరుతో విసుగెత్తిపోయిన ప్రజలు, ఈ ప్రభుత్వాన్ని ఎంత త్వరగా ఇంటికి సగనంపుదామా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పైలా ప్రసాదు, కుమారు, రామానాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వివాహితుడు అదృశ్యం

భీమునిపట్నం, మే11, ప్రభాతవార్త



భీమునిపట్నం చిన్న నాగయ్యపాలెంకు చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు భీమిలి పోలీసులు తెలిపారు. వివరాలు ఈ క్రింద రాయబడిన విధంగా ఉన్నాయి. భీమునిపట్నం మండలం చిన్న నాగయ్య పాలెంకి చెందిన చల్లపల్లి నర్సింగరావు (28) దివీస్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈయనకు ఆరు నెలల క్రితం పారు అనే అమ్మాయితో వివాహం అయింది. కాగా ఈనెల 10న శుక్రవారం నర్సింగరావు డ్యూటీకి వెళ్లలేదు. అయితే ఉదయం 9గం.కు టిఫిన్ చేసి ఇంటి నుండి బయటకు వెళ్లిన నర్సింగరావు రాత్రి అయినప్పటికీ రాకపోవడంతో ఆయన భార్య అయినటువంటి పారు భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్ఆర్సీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ భింగి హరికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం

భీమునిపట్నం, మే 11, ప్రభాతవార్త



భీమునిపట్నం జీవీఎంసీ రెండో వార్డులో వైఎస్ఆర్సీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ భింగి హరికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ 2014 నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరవాత ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారు. ప్రతీయింటికి ఒక్కొక్క ఉద్యోగమని యువతను మోసం చేశారు. తన కోసం తన లంచగొండి నాయకులకోసం అమరావతి అని ఒక ప్రాంతాన్ని సృష్టించి అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. ఇలా చెప్పుకుంటే పోతే ఆంధ్రా రాష్ట్ర ప్రజలు ఎంతో ద్రోహం చేసిన ద్రోహి చంద్రబాబు నాయుడు నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆలోచించే నాయకుడు జగనన్న అని అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన తప్పుడు మేనిఫెస్ట్ ప్రజలెవరూ నమ్మరని మరల ఆంధ్రా రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకుంటారను తెలిపారు. అనంతరం హరికిరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తరవాత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి జరగక, ప్రజల మీద పడి దోచుకొని తిన్న ప్రభుత్వం తెలుగు దేశ ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్ని ఆటంకాలు వచ్చిన గెలిపించిన ప్రజలకోసం సంక్షేమ పథకాలు అమలు చేశారని, అవినీతి, లాంఛగొండితనం లేని పాలన చేసి చూపించిన దమ్మున నాయకుడు జగనన్న అని అన్నారు. నేడు భీమిలి ఉమ్మిడి అభ్యర్థి అనాడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమునిపట్నంలో గెలిచి వారి వ్యాపార అభివృధి చేసుకున్నారు తప్ప భీమిలి అభివృద్ధి కోసం ఏనాడూ శ్రమించలేదు. మరల నేడు ఏ మొకం పెట్టుకొని ప్రజలను ఓటు వేయమని అడగడానికి వస్తావని ప్రశ్నిచారు. భీమునిపట్నం ఎమ్మెల్యే అయినా దగ్గర నుంచి అలుపు ఎరగని శ్రమికుడుల నిత్యం భీమిలి అభివృద్ధి కోసం శ్రమించిన అవంతి శ్రీనివాసరావు అని అన్నారు. కరోనా లాంటి మహమ్మారి ప్రజలను చుట్టూ ముట్టినప్పుడు కూడా నేను వున్నాను అంటూ ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అవంతి శ్రీనివాసరావు అని, నేడు భీమునిపట్నం పర్యాటక అభివృద్ధి, వ్యాపార అభివృద్ధి ఎంతో మంది యువతకు ఉపాధి కలిగించిన ఘనత అవంతి శ్రీనివాసరావు అని అన్నారు. ఈ సారి కూడా భీమిలి అవంతి లాంటి నాయకుడు కావాలని ప్రజలు అత్యధిక మెజార్టీ గెలిపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్ల భాస్కర్ రెడ్డి, సరగడశివ ఆంజనేయ, దల్లి అప్పల రెడ్డి, మునకల ఆదినారాయణ, చిల్ల రామ సూరి, రాచిత్ రామిరెడ్డి, డెక్కతి శ్రీను, సరగాడ శివ, చిల్ల గోపాల్, చిల్ల సూరిబాబు, నిలపు శ్రీను, చిల్ల సూర్యం, సరగడా వీరు బాబు పాల్గొన్నారు.

## కూటమి అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపుకై విస్తృత ప్రచారం

పాడేరు,మే11,ప్రభాతవార్త



కూటమి అరకు పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం పాడేరు మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి ఆధ్వర్యంలో పాడేరు మండలం మలక పొలం, ఎదులపాలెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎంపి గీత గుర్తు కమలం, కూటమి గుర్తు సైకిల్ గుర్తులపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన టి.డీ.పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 12 మే, 2024




## ప్రచారంలో సిఎం రమేష్ ముందంజ

పాల్గొన్న మాజీమంత్రి బండారు, పైలా, అభిమానులు, కార్యకర్తలు

మంగళహారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు

6లో

## రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలుస్తాం

- అనకాపల్లి కూటమి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ వెల్లడి



6లో

## అయ్యన్న మేనిఫెస్టో విడుదల

- రానున్న ఐదేళ్లలో నర్సీపట్నంలో చేయబోయే వివరాలు వెల్లడి



11లో

## పోలవరాన్ని నిర్వీర్యం చేశారు

ఎన్నికల ప్రచారంలో అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత



9లో



తూర్పు నియోజకవర్గం అప్పుఘర్, జాలారిపేటలో కూటమి ఆధ్వర్యంలో శనివారం భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంపి అభ్యర్థి శ్రీభరత్ మోటార్ సైకిల్‌పై పాలుపంచుకోగా, అసెంబ్లీ అభ్యర్థి వెలగపూడి, తదితరులు పాల్గొన్నారు. - ప్రభాతవార్త, విశాఖపట్నం

## జగనన్నకు మనమంతా అండగా ఉందాం

భీమిలి, పిఎం పాలెం రోడ్డుషోలో వైసిపి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



9లో

## వైద్యరంగ సమస్యల పరిష్కారానికి కృషి

మేధావులు, ప్రముఖుల సమావేశంలో వైసిపి ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ



11లో

## టిడిపిలోకి ముచ్చర్ల వైసిపి నేతలు

పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాస్



9లో

## పల్లా ప్రచారం అదుర్స్

ర్యాలీలో పాల్గొన్న కూటమి ఎంపి అభ్యర్థి శ్రీభరత్.. కార్యకర్తల్లో ఉప్పొంగిన ఉత్సాహం



10లో

## ఎన్నికల ప్రచారానికి తెర



11లో

అమల్లోకి వచ్చిన 144 సెక్షన్

ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీస్ యంత్రాంగం

## గజమాలతో అనితకు స్వాగతం



6లో

## వైసీపీతోనే సంక్షేమం సాధ్యం

పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్



11లో

## కెకె రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ముఖ్యఅతిథులుగా గొల్ల బాబూరావు, బొత్స ఝాన్సీ హాజరు



11లో

సార్వత్రిక ఎన్నికలకు

## సర్వం సిద్ధం

ఓటు హక్కు వినియోగించుకోనున్న 20 లక్షల మంది

ఎన్నికల నిర్వహణకు మొత్తం 13,069 మంది అధికారులు, సిబ్బంది కేటాయింపు -11లో

## విశాఖను రక్షించుకుందాం

ఎంపి అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని



11లో

నర్సీపట్నంలో

## జనప్రభంజనం

అయ్యన్న, సిఎం రమేష్‌కు బ్రమ్మారథం



9లో



నగరంలోని ఎల్ఐసి బిల్డింగ్ నుంచి పాత పోస్టాఫీస్ వరకు శనివారం జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎంపి, అసెంబ్లీ అభ్యర్థులు శ్రీభరత్, వంశీకృష్ణ శ్రీనివాస్ - ప్రభాతవార్త , విశాఖపట్నం

## వంశీకృష్ణ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ



9లో

వంశీకి వార్ వన్‌సైడ్ అంటున్న జనసైనికులు 11లో

## ఉప్పొంగిన ఉత్సాహంతో అవంతి బైక్ ర్యాలీ



9లో


అనకాపల్లి పార్లమెంట్ బ్యాలెట్ నమూనా (ఈ.వీ.ఎం)

| వ.నెం | అభ్యర్థి పేరు | ఫోటో | గుర్తు | బ్యాలెట్ యూనిట్ |
| --- | --- | --- | --- | --- |
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | సి.యం. రమేష్ | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |
| 9 | | | | |
| 10 | | | | |

వరుస క్రమం మూడు (3) కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి టీడీపీ, జనసేన బలపరిచిన బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సి.యం.రమేష్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన!

వరుస నెం. 3

కమలం గుర్తుకే మన ఓటు



పోలింగ్ తేది 13-05-2024

కూటమి గెలవాలి - పాలన మారాలి

# దక్షిణంలో అభివృద్ధి సంక్షేమం సూన్యం

## కాంగ్రెస్‌కు ఓటు వేసి విజయం సాధించేలా చూడాలి - దక్షిణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి సంతోష్‌కుమార్

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



దక్షిణంలో పేద ప్రజలు మరింత ఆలోచించాలని గత పది సంవత్సరాలుగా దక్షిణ నియోజకవర్గంలో అభివృద్ధిని సంక్షేమాన్ని నీరు గార్చారని నియోజకవర్గం ప్రజలు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించాలని దక్షిణ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి సంతోష్‌కుమార్ పిపులు నిచ్చారు. శనివారం అల్లిపురం మౌర్య సమావేశమందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైకాపా అభ్యర్థి, జనసేన అభ్యర్థి వంశీకృష్ణ పై ఆరోపణలు చేశారు. తాను యుత రం ప్రతినిధిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీటు కేటాయించిందని వైఎస్ షర్మిల నాయకత్వంలో పనిచేస్తున్నానన్నారు. ఈవీఎంలో మూడు నెంబర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే దక్షిణ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గం అన్ని వార్డుల్లో ఉన్న ప్రజలకు మౌలిక సదుపాయాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరికీ అందే విధంగా పనిచేస్తానని తెలిపారు. నేటి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మత్స్యకారులకు మౌలి కసదుపాయాలు కల్పించలేదు, వారి జీవితాలు అగోమ్మగోచరంగా మారిందన్నారు. యువతకు అవసర మైన స్కిల్ కాలేజీలు ఏర్పాటు చేయలేదన్నారు. విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సత్యరెడ్డి మాట్లాడుతూ ఇండియన్ కూటమి అభ్యర్థిగా నిలబడిన తనకు నాలుగో నెంబరు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. మతతత్వ బిజేపీ పార్టీతో జతకట్టిన టీడీపీ, జనసేన కూటమిని అధికార వైకాపా జగన్‌పార్టీని ఓడించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని ఓటర్లకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమన్నారు. విశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జిపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులనున గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కూటమిదే విజయం....కంచర్ల

## తూర్పులో భారీ బైక్ ర్యాలీ

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గంలో కూటమి అభ్యర్ధులు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకుడు బాధ్యతగా పనిచేయాలని సినీ నిర్మాత ఉపకార ట్రస్ట్ అధ్యక్షుడు టీడీపీ నాయకులు కంచర్ల అచ్చుతరావు పేర్కొన్నారు. ఎన్నికల చివరి రోజైన శనివారం తూర్పు నియోజకవర్గం పరిధిలోని దారపాలెం బంగారమ్మ గుడి వద్ద నుండి బైక్ ర్యాలీని కంచర్ల జెండా ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ కంచర్ల యువసేన ఉపకార్ ట్రస్ట్ సభ్యులు, తూర్పు కూటమి శ్రేణులు ఆద్వర్యంలో తన అభిమానులు, కార్యకర్తలు నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. నియోజకవర్గం పరిధిలోని దార పాలెం వద్ద ఫైనాపిల్ కాలనీ, ఇసుకతోట, ఏయూ ఆర్చి పెదవాల్తేరు చినవాల్తేర్ జాలరి పేట, లాసన్స్ బే కాలనీ, విశాలాక్షి నగర్ హనుమంతు వాక మీదుగా ఆరిలోవ వరకు ర్యాలీ సాగింది. ఈసందర్భంగా అచ్చుతరావు మాట్లాడుతూ కచ్చితంగా కూటమి భారీ విజయాన్ని అందుకోబోతుందన్నారు. ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి గద్దె దింపేందుకు కంకణం కట్టుకున్నారని దానికి నిదర్శనం బ్యాలెట్ ఓట్లు పెరగడం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఎస్సి కార్పొరేషన్ కార్యదర్శి పారిపల్లి రామారావు, ఉపకార్ ట్రస్ట్ సభ్యులు భారీగా టీడీపీ జనసేన బీజేపీ యువత పాల్గొన్నారు.

# గాజువాకలో మంత్రి ఓటమి ఖాయం

## పల్లా శ్రీనివాస్ గెలుపు తథ్యం - రాష్ట్రానికి చంద్రబాబునాయుడు అనుభవంతో కూడిన కూటమి అవసరం - తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త



రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాల పాటు అన్ని విధాలా నాశనం చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలో, ఆంధ్రప్రదేశ్‌ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ తీర్చిదిద్దే నారాచంద్రబాబు నాయుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలు పునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర పరిశ్రమ లశాఖ మంత్రిగా పనిచేసే కనీసం స్టీల్ ప్లాంట్‌ని కూడా కాపాడుకోలేదని మంత్రి అమర్నాథ్ కావాలో.. అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే పల్లా శ్రీనివాస్ కావాలో ఓటర్లు తేల్చుకోవాలని ఆయన కోరారు. విశాఖ ఉక్కు నగరంలో సెక్టర్ 4,5 లలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బివి రామ్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలటే తెలుగుదేశం, జనసేన, బిజేపీ కలగలిసిన కూటమి అభ్యర్ధులను గెలిపించాలన్నారు. ఇదే క్రమంలో గాజువాకలో కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును అఖండ మోజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 175కు 175 అసెంబ్లీ నియోజకవర్గలలో గెలిచి తీరుతామని చెబుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డికి తన సొంత నియోజకవర్గం పులివెందులోనే ఓటమి తప్పదు అన్నారు. ఇటు మంత్రికి కూడా గాజువాకలో పరాభవం తప్పదని, పల్లా శ్రీనివాసరావు గెలుపు ఖాయమని అన్నారు. ప్రజలందరూ చైతన్య వంతులు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకుని సుపరిపాలన అందించే నారా చంద్రబాబు నాయుడు అనుభవంతో కలగలిసేన కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మండవజ్యోతి, ఎస్.భార్గవి, ఏ.మణి కుమార్, బి.వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



భీమిలి నియోజకవర్గం పీఎం పాలెం నుంచి తగరపువలస వరకు రోడ్డు షోలో పాల్గొన్న విశాఖ ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీభరత్, గంటా తనయుడు గంటా రవితేజ, నటుడు అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త



జగదాంబ జంక్షన్‌లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సిబ్బందిని కలిసిన విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, చిత్రంలో నటుడు అంబటి శ్రీను పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.విశాఖపట్నం, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం గంగవరం గ్రామంలో రోడ్డు షోలో పాల్గొన్న విశాఖ ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

# సర్పంచ్ 'కోడ్' ఉల్లంఘన.. రోడ్డుపనులు ప్రారంభం

## టిడిపి ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల రిటర్నింగ్‌అధికారి

గూడెంకొత్తవీధి, మే11, ప్రభాతవార్త



మండలంలోని జెర్రెలపంచాయితీ, కొండకించంగి గ్రామంనుండి సత్యవారం గ్రామంవరకు నిర్మించ నున్న రోడ్డుపనులను కోడ్ అమల్లో ఉండగానే నిబంధనలకు విరుద్ధంగా పంచాయితీనిధులనుండి గ్రావెల్‌రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ విరోజు నాగరాజు, వైసిపినేతలు ముప్పలచిన్నబ్బాయి, విమల బాల కృష్ణ, జోబా స్వామినాథం, సాగిన సింహాచలం తదితరులు పనులను ప్రారంభించడంపై మండలటిడిపి అధ్యక్షుడు ముక్కలి మహేష్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్‌అధికారి భావనకు ఫిర్యాదుచేసారు. కోడ్ ఉల్లంఘ నపై తగువిచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలంటూ టిడిపినేతలు కోరారు. స్పందించిన రిటర్నింగ్ అధికారి, ఈ విషయమై విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని మండల తహశీల్దార్ రత్నకుమార్‌ను ఆదేశించారు.

# చేరికలు బూటకమే..టిడిపినేతల నాటకమే..!

## పలకజీడి చేరికల ప్రచారంపై యు.చీడిపాలెంసర్పంచ్ ధ్వజం

కొయ్యూరు, మే11, ప్రభాతవార్త



మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ, పలకజీడిలో 430 మంది వైసిపికార్యకర్తలు టిడిపిలో చేరారంటూ టిడిపినేతలు ప్రచారం చేసుకోవడంలో ఎటువంటి వాస్తవంలేదని అంతా బూటకమని, టిడిపినేతల నాటకమని సర్పంచ్ దడాలరమేష్ అభివర్ణించారు. శుక్రవారం పలకజీడిలో జరిగిన టిడిపిప్రచారంలో భాగంగా 11మంది పెద్దవాళ్లతోపాటు, చిన్నపిల్లలకు కండువాలుకప్పి టిడిపిలోనికి 430మంది చేరినట్టు ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గ్రామంలో కేవలం 126మంది ఓటర్లుమాత్రమే ఉండగా, 430మంది ఎలా టిడిపిలో చేరారని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలు వాస్తవికంగా ఉండాలి తప్పా, ఇటువంటి అసత్యప్రచారాలుతో ప్రజలను తప్పుదోపట్టించడం సబబుకాదన్నారు. గ్రామంలో టిడిపినేతలు కూడా టిడిపిప్రచారంలో పాల్గొనలేదని, బయటనుండి వచ్చినవారే కొద్దిమందితో హడావుడి చేసారని విమర్శించారు. రాజకీయాలంటే జూదాలుకాదని, అక్రమకలప వ్యాపారాలుకాదని చురక అంటించారు. రాజకీయాలకు అతీతంగా పంచాయితీల్లో ఈశ్వరికి వ్యక్తిగత అభిమానులున్నారని, తప్పుడు ప్రచారాలతో వ్యక్తిగత అభిమానులను కూడా పోగొట్టుకున్నవారవుతారని ఆయన హితవుపలికారు. ఈ సంధర్భంగా వైసిపిశ్రేణులతోకలిసి సర్పంచ్ రమేష్ బలప్రదర్శన చేసారు.

### కొయ్యూరులో వైసిపి ఇంటింటి ప్రచారం :

కాగా శనివారం మండలకేంద్రమైన కొయ్యూరులో వైసిపినేతలు లాలంశేఖర్, సూరెడ్డి సర్సింహమూర్తి తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటిప్రచారం నిర్వహించారు. వైసిపిఅసెంబ్లీ,పార్లమెంటు అభ్యర్థులు విశ్వేశ్వర్రాజు, తనూజారాణిలను గెలిపించాలని అభ్యర్థించారు.

# టిడిపిలో కొనసాగుతున్న చేరికల పరంపర

కొయ్యూరు, మే11, ప్రభాతవార్త



పోలింగ్‌వేళ దగ్గరపడుతున్నకొద్దీ టిడిపిలో చేరికల పరంపర కొనసాగుతూ ఉంది. శనివారం టిడిపి నేతలు తోటదొరబాబు, మేడిబోయినసత్తిబాబు, మట్టపర్తిరాజుబాబు తదితరుల నేతృత్వంలో మాజీకాం గ్రెస్ మండలాధ్యక్షుడు, వైసిపిసీనిర్‌నేత జుర్రారాంబాబు, మాజీసర్పంచ్ పొట్టికలక్ష్మణ్‌రావు, వైస్‌సర్పంచ్ జడుమూరిశ్రీను, నాగంఅబ్బాయి, బంగారంపేట మాజీఎంపిటిసి పాంగి చిట్టబ్బాయి, రావ నాపల్లి మాజీసర్పంచ్ సాలెబు ఆనంద్, మాజీవార్డుమెండరు మాదలరాజేష్, మామిడిరమణ తదితర సుమారు 100మంది ఇతరపార్టీ నేతలు, కార్యకర్తలు టిడిపిలోచేరారు. పాడేరులో టిడిపి విజయానికి కృషిచే స్తామని ప్రతినబూని టిడిపి కండువాలను కప్పుకున్నారు.

# 18న మండలపరిషత్ సర్వసభ్యసమావేశం

## కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య

కొయ్యూరు, మే11, ప్రభాతవార్త



ఈనెల18న మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఉదయం 11గంటలకు మండలపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ పదవ సర్వసభ్యసమావేశానికి మండలంలోని అందరు ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధశాఖల అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు. ఈ సర్వసభ్యసమావేశాన్ని ఎంసిసికోడ్ నిబంధనలకు లోబడి నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ సీతయ్య వివరించారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారహోరు

రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త

ఈనెల 13 తేదీన ఎన్నికల పోలింగ్ నేపద్యంలో ప్రచార గడువు శనివారం సాయంత్రంతో ముగిసింది. ప్రచారహోరుతో మారుమ్రోగిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. వైసిపి, సిపియం, టిడిపి పార్టీల ప్రచారాలతో ప్రతి గ్రామంలో ఇప్పటివరకూ ఒక సందడి వాతావరణం కొనసాగింది. రాజవొమ్మంగి మండలంలో ప్రసారం పైనే ఎక్కువగా రాజకీయపార్టీలు దృష్టి సారించాయి. ప్రచార బరిలో ఉన్న టిడిపి, సిపియం అభ్యర్థులు రాజవొమ్మంగి మండలవాసులు కావడంతో వైసిపి, సిపియం, టిడిపి పార్టీల ప్రచారం కూడా ఈమండలంలో ఎక్కువగా నిర్వహించారు.

# మండలంలో మహిళా ఓటర్లు 890 మంది అధికం

రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త

ఈనెల 13 తేదీన జరిగే ఎన్నికల్లో రాజవొమ్మంగి మండలంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. 52 పోలింగ్ కేంద్రాల్లో 32 వేల మంది ఓటర్లుఉన్నారు. వారిలో 15,555 మంది పురుష ఓటర్లు, 16,445 మంది మహిళా ఓటర్లు ఉండగా, పురుషులు కంటే మహిళలు 890 మంది ఉన్నారు. చికిలింతలో గల 50 పోలింగ్ కేంద్రంలో 1,083 ఓటర్లు ఉన్నారు. 52 పోలింగ్ కేంద్రాలను ఆరుగురు సెక్టార్ ఆఫీసర్లు, ఏడుగురు రూట్ ఆఫీసర్లువిధులను నిర్వహిస్తారని మండల తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ తెలిపారు.

# అనంతగిరిలో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త




అనంతగిరి గ్రామంలో 104 వైద్య శిబిరం శనివారం జరిగింది. లాగరాయి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.కె.ఉషశ్రీ ఆద్వర్యంలో యం.యల్.హెచ్.పి బాగ్య లక్ష్మి 47 మంది రోగులకు వైద్యపరీ క్షలను చేసి మందులను ఇచ్చారు. తీవ్రంగా వర్షాలు పడుతున్న రీత్యా జ్వరం, రొంప వంటి వ్యాధులు వస్తే వెంటనే ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని బాగ్యలక్ష్మి స్థానికులకు అవగాహన కల్పించారు. డా.ఉషశ్రీ, యం.యల్.హెచ్.పి బాగ్యలక్ష్మి, ఎఎన్ఎమ్ వరహాలు, హెల్త్‌అసిస్టెంట్ రామిరెడ్డి, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనక రాజు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొని వైద్యసేవలకు సహాకారాన్ని అందించారు.

# వర్షానికి కూలిన భారీ వృక్షం

## ఒకే గ్రామంలో విరిగిప మూడు విద్యుత్ స్థంబాలు

రాజవొమ్మంగి, మే 11, ప్రభాతవార్త




శనివారం ఈదురు గాలులుతో కురిసిన వర్షానికి వణకరాయి గ్రామంలో ఒక తాటాకు పాకపై భారీ వృక్షం పడింది. అమీనాబాద్ పంచాయతీ వణకరాయి గ్రామంలో వందేళ్ళ చరిత్ర గల వెలగ చెట్టు వర్షానికి సమీపంలో గల చెలమశెట్టి నాగేశ్వరరావుకు చెందిన వంటపాకపై పడింది. విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరణ చేసారు. ఎటువంటి ప్రమాదం జరుగలేదు. మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి వర్షానికి మూడు విద్యుత్ స్థంబాలు విరిగిపోయాయని సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. ఇదే గ్రామంలో ఒక గిరిజనుడు ఇంటిపై చెట్టు పడినట్లు సర్పంచ్ వెల్లడించారు.

# కేకే రాజుకి మద్దతు తెలియజేసిన మేదర సంఘం నాయకులు

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజుని కంచరపాలెం ప్రాంతానికి చెందిన మేదర సంఘం నాయకులు కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో ఆయన విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్బంగా వారి సమస్యలను ఒక వినతిపత్రం ద్వారా కె కె రాజు అందజేశారు. ఎన్నికల అనంతరం వారి సమస్యలు తప్పక పరిష్కారిస్తామని కె కె రాజు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు పార్టీ సీనియర్ నాయకులు జివి రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి తోనే రజకులకు న్యాయం..

## రజకుల సంఘాల రాష్ట్ర నాయకులు అంజిబాబు,మోహన్‌రావు

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారానే రజకులకు సమన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజక సంఘాల రాష్ట్ర నాయకులు పాతపాటి అంజిబాబు పొన్నాడ మోహన్‌రావు అన్నారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఫలాలనున చేరవేయడం ద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆదరాభిమానాలు చూరగోన్నారని ముఖ్యంగా మా రజక కులస్తులకు అన్ని విధాల సమన్యాయం చేశారని కావున రజకులు జగన్ వెంటే ఉన్నామని అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీని అత్యధిక మెజారిటోతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి కె కె రాజు ని కలిసి మద్దతు తెలియజేశారు ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి కె కె రాజు ని కలిసి మద్దతు తెలియజేశారు. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా రజక సంఘాల అధ్యక్షులు కోడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 55వ వార్డు ప్రచారంలో పాల్గొన్న కే కే రాజు

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త




విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు 55వ వార్డు కార్పొరేటర్ శశికళతో కలిసి 55వ వార్డు గాంధీ నగర్ కాలనీలో ప్రతి గడపకి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రభుత్వ హాయాంలో గత ఐదు సంవత్సరాలలో కె కె రాజు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభివర్ణించారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# కూటమి అభ్యర్దులను గెలిపించాలని వి.ఆర్.పురంలో భారీ ర్యాలీ

## యం.పి.-యం.యల్.ఎ అభ్యర్దులకు బ్రహ్మరధం - జమాల్‌ఖాన్ రాకతో అనూహ్య స్పందన

చింతూరు(వి.ఆర్.పురం) ఎప్రిల్ 11ప్రభాతవార్త



కూటమి అభ్యర్దులను భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ వి.ఆర్.పురంలో శనివారం చేపట్టిన ర్యాలీకి అక్కడి ప్రజలు బ్రహ్మరదం పట్టారు. యం.పి.అభ్యర్ది కొత్తపల్లి గీత,యంయల్ఎ అభ్యర్ది మిరియాల శిరీష,చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ అక్కడ టిడిపి, జనసేన,బిజేపి నాయకులు నిర్వహించిన రోడ్ షోకు దాదాపు 2వేల మంది తరలివచ్చారు. గత రెండు సంవత్సరాల క్రితం గోదావరి నదికి వరదలు సంభవించి సర్వం కోల్పోయిన వేలాది బంది వరద బాధిత కుటుంబాలకు జమాల్ ఖాన్ అండగా నిలవటంతో వి.ఆర్.పురం, రేఖపల్లి తదితర గ్రామాల నుండి కూటమి ర్యాలీకి వందలాది మంది తరలివచ్చారు.ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో యంపి అభ్యర్ది కొత్తపల్లి గీత మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అని సైకిల్‌కు



ఓటువేయండి,సైకోను సాగనంపండి అనే నిదానాలు చేశారు. పోలవరం నిర్వాశితులకు అండగా ఉంటామని యంపిగా తనను,యంయల్ఎగా శిరీషను భారీ మెజారిటితో గెలిపించాలని ఆమె పిలుపు నిచ్చారు.మిరియాల శిరీష మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే తోలి సంతకం మెగా డియస్సీ పైనే అని,ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు, ప్రతి మహిళకు నెలకు రూ॥1500,రూ॥4వేల రూపాయల ఫింక్షన్, ప్రతి విద్యార్దికి ఏటా రూ॥15వేల రూపాయలు, రైతులకు రూ॥20వేలు వంటి పధకాలు అమలు జరగాలన్న,జాబు రావాలన్న బాబురావాలని పిలుపునిచ్చారు. పధకాలతోపాటు అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టి స్తారని, పోలవరం నిర్వాశితులకు వైసిపి ప్రభుత్వం పచ్చి మోసం చేసిందని, ఇప్పటికైనా ప్రజలు అర్దం చేసుకోని కమలం గుర్తుపై ఓటు వేసి యంపిగా కొత్తపల్లి గీతను భారీ మెజారిటితో గెలిపించాల ని,యంయల్ఎగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.వి.ఆర్.పురం మండలంలోని అనేక గ్రామాల నుండి జమాల్‌ఖాన్ ఆద్వర్యంలో దాదాపు 200 కుటుంబాలు శనివారం టిడిపిలో చేరాయి. దాంతో వి.ఆర్.పురం రోడ్ షోలో జోష్ కనిపించింది.ఈ కార్యక్రమములో బిజేపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, నోముల రామారావు, చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు ఆచంటి శ్రీను, జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, కార్యదర్శి కన్నారావు, జంగాల మల్లిఖార్జున్,జనసేన నాయకులు సాయి తదితరులు పాల్గోన్నారు.



గాజువాక నియోకవర్గం స్టీల్ ప్లాంట్ రోడ్డులో ప్రచారంలో భాగంగా ఉద్యోగులకు అభివాదం తెలుపుతున్న విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్. విశాఖపట్నం, ప్రభాతవార్త



మారికవలసలో వేంచేసిన శ్రీ వైభవ్ వెంకటేశ్వరస్వామి వైశాఖి మాసం సందర్భంగా శ్రీస్వామివారికి బ్రహ్మోత్సవాలు శుక్రవారం పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ దంపతులు పాల్గొని ఘనంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీస్వామివారికి అమ్మవార్లకు ఘనంగా కళ్యాణం జరిగింది. అనంతరం శ్రీ స్వామి వారి ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. మరల శనివారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామివారికి లక్ష్మిహోమం, సుదర్శన హోమం నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## సైకో పోవాలి.. కూటమి రావాలి

### ఏపీ అభివృద్ధికి ఎన్‌డీఏతోనే సాధ్యం.. ఆఖరిరోజు ఎన్నికల ప్రచారంలో కొత్తపల్లి గీత

రంపచోడవరం, మే11, ప్రభాతవార్త



జగన్ లాంటి సైకో పోవాలి.. కూటమి పార్టీలే రావాలి.. వచ్చేది ఎన్డీఏ డబులింజిన్ ప్రభుత్వమే.. అరకు ఎంపీగా కొత్తపల్లి గీతే రావాలి.. అంటూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు 80శాతం పూర్తిచేస్తే ఈ ఐదేళ్లలో జగన్ మాత్రం పట్టించుకోలేకపోయారని మండిపడ్డారు. రివర్స్ టెండరింగ్ పేరిట కాలయాపన చేశారంటూ విమర్శించారు. రంప చోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం తోటపల్లి, కూనవరం, వీఆర్ పురం తదితర మండలాల్లో సూర్యతాపాన్ని సైతం లెక్కచేయకుండా కొత్తపల్లి గీత ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పోలవరం ముంపు గ్రామాల్లో అనేక సమస్యలున్నాయని అటు తెలంగాణ ఇటు ఆంధ్రకు చెందకుండా అయోమయంలో ఇక్కడ ప్రజలు బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పోలవరం పూర్తి చేస్తాం..**

ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని బీజేపీ నాయకులు హామీ ఇచ్చినటుల కొత్తపల్లి తెలిపారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్ముతున్నది మద్యం కాదని, అదో విషం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లకు ఎందుకు అనుమతివ్వడం లేదని, ఆ డబ్బుని జగన్ తన తాడేపల్లి కేంద్రానికి పంపించేస్తున్నారని ఆరోపించారు. విష మద్యంతో అనేకమంది అనారోగ్యాలపాలై పడుతున్నారని, వరదలొస్తే సైకో ఆనందిస్తున్నాడని, బురద నీళ్లల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కనీసం బ్లీచింగ్ కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు. గ్రామాల్లోని బురదమయంగా మారుతున్నా సమస్య పరిష్కారం చూపలేదని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పోలవరం జిల్లా కోసం ఏళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోలేదని, మీ కోసం ఆలోచించలేదని, మీ పిల్లల భవిష్యత్తుతో పాటు ఈ రాష్ట్ర భవిష్యత్తుకు పవన్ కల్యాణ్ పదవుల్ని త్యాగం చేసి మరీ కూటమి ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. జగనుకు సవాల్ చేస్తూ రానున్న ఎన్నికల్లో ఓటమికి సిద్ధంగా ఉండాలని పవన్ చెప్పడాన్ని గుర్తు చేశారు. ప్రధాని మోదీ ఈ ప్రపంచానికే విశ్వ గురువుగా మారారని, అభివృద్ధిలో భారత్ దూసుకెళ్తోందన్నారు. వీఆర్ పురం మండలంలోని రేఖపల్లి, బీసీ కాలనీని ముంపు మండలాల్లో చేర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీనిచ్చారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు మెరుగైన జీవనం, ఉపాధి అవకాశాలు కలుగుతాయని గీత తెలిపారు.

**ఈ ఏజెన్సీలో మరో సైకో..**

రాష్ట్రంలో అక్కడొక సైకో ఉన్నారని, ఏజెన్సీ టైగర్‌గా ఇక్కడో సైకో చెలామణి అవుతున్నారని గీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారు ప్రచారానికొస్తే తరిమి కొట్టినా సిగ్గు లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ సమస్యలు చెప్పాలని మోదీ అనకాపల్లి సభలో చెప్పారని గుర్తు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆస్తుల్ని లాక్కోడానికి చూస్తున్నాడని, మీ భూములపై ఆయన పెత్తనం చేయాలని చూస్తున్నారని గీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష కూడా ప్రసంగించారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత ప్రమాదకరం

### ఆఖరు రోజున అలుపెరగని ప్రచారం -నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలు ఐదేళ్లు సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి : గాజువాక కూటమి అభ్యర్థి పల్లా

గాజువాక,మే 11,ప్రభాతవార్త



ఇన్నాళ్లు ప్రచారంలో తమకు అండగా నిలిచిన గాజువాక నియోజకవర్గ ప్రజానీకానికి జనసేన, బీజేపీ, తెదేపా కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రచారం ఆఖరు రోజు శనివారం అగనంపూడి శివారు లక్ష్మీరాజుపాలెంలో పల్లా ప్రచారం నిర్వహించారు. పల్లా రాకతో పులకించిన ఆ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అక్కడికి చేరుకొని ఆయనకు మద్దతు తెలిపారు. మీ నాయకత్వం మాకు కావాలి అంటూ ముక్తకంఠంతో నినదించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లల భవిష్యత్,రాష్ట్ర భవిష్యత్తు కాంక్షించే ప్రతిఒక్కరూ కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి పోయిందని తద్వారా రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కుంటుపడిందని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా జరిగే పరిణామాలను అక్కడి ప్రజలకు వివరించారు. వైసీపీ తీసుకొచ్చిన ఈ విధానంతో ఇన్నాళ్లు భూములపై ఉన్న హక్కులను భూ యజమానులు కోల్పోయినట్లేనని వివరించారు. 13 న విజ్ఞతతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. ప్రచారంలో జనసేన, తెదేపా, బీజేపీ శ్రేణులు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు మనమంతా అండగా ఉందాం..

### విశాఖను రాజధానిగా చేసుకుందాం -ఉత్తరాంధ్ర పురోభివృద్ధి సాధిద్దాం -పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ -భీమిలి పీఎం పాలెంలో భారీ రోడ్ షో

విశాఖపట్నం,మే 9, ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో రూపంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నీతిగా నిజాయితీగా అమలు చేస్తున్నది మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని విశాఖపట్నం పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు. భీమిలి నియోజకవర్గంలో పీఎం పాలెం ప్రాంతంలో గురువారం రాత్రి అసెంబ్లీ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ ప్రచారంలో మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగనన్నకు మనమంతా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలను అడ్డం పెట్టుకుని, వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇతరత్రా సేవలు అందకుండా చేసిన ప్రతిపక్ష పార్టీలు, పొరపాటున అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అన్నిటికీ తూట్లు పొడుస్తారని ఆమె హెచ్చరించారు. అటువంటి వారి యత్నాలకు తావివ్వకుండా ఓటు ద్వారా బుద్ధి చెప్పి ఆ పార్టీలను బంగాళాఖాతంలో కలిపేయాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం అభివృద్ధికి కంకణం కట్టుకుని ఉన్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుని ఉత్తరాంధ్రని అభివృద్ధి చేసుకుందామని విజ్ఞప్తి చేశారు. విశాఖలోనే ప్రమాణం చేస్తానని, పరిపాలన రాజధానిగా చేస్తానని విస్పష్టంగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డిని బలపరిచి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. విశాఖ ఆడపడుచుగా పుట్టినిలికి సేవ చేసే భాగ్యం తనకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని ఆయన ఆశీర్వాదంతో ఎంపీగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ఆదరించాలని, అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో మేయర్ హరి వెంకట రమణ, కార్పొరేటర్ ప్రియాంక తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో జన ప్రభంజనం

### అయ్యన్న, సీఎం రమేష్‌కు బ్రహ్మరథం -గెలుపు లాంఛనమే ఇక

నర్సీపట్నం (అనకాపల్లి), మే 11, ప్రభాతవార్త

నర్సీపట్నంలో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగ సూపర్ సక్సెస్ కావడంతో కూటమి శ్రేణులలో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రచారంలో భాగంగా కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, తెలుగు దేశం పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రునికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సీఎం రమేష్, అయ్యన్నపాత్రుడు ఉపన్యాసాలకు కార్యకర్తలు చప్పట్లతో కేరింతలు కొట్టారు. నర్సీపట్నం లో గెలుపు లాంఛనమేనని, స్వచ్ఛందంగా ప్రజలు బహిరంగ సభకు రావడమే దీనికి సంకేతమని కూటమి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకి యువకులు నుంచి మంచి స్పందన లభించింది. అలాగే వారణాసి, అయోధ్య వంటి యాత్రా స్థలాలకు అనకాపల్లి జిల్లా నుంచి ప్రత్యేక రైళ్లు వేస్తామన్న హామీకి మహిళలు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఎన్నికల వాతావరణం మొదలైనప్పటి నుంచి నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి లేకపోవడం, యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడం, అధ్వాన్నంగా ఉన్న రహదారులు, విద్య, వైద్య రంగాలపై దృష్టి సారించకపోవడం, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోవడం వంటి వైఫల్యాలు అయ్యన్న గెలుపు కు బాటలు వేసాయి. అలాగే అయ్యన్న హయాంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఓటర్లలో చర్చ జరుగుతోంది. అయ్యన్న కూడా నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధి, ఇప్పటి వైసీపీ పాలన వైఫల్యాలను ఓటర్లకు వివరించి ఓటు వేయాలంటూ చేస్తున్న ప్రచారానికి మంచి స్పందన కనిపిస్తుంది. శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగ సభతో అయ్యన్న గెలుపు ఖాయమైందని, మహిళలు స్వచ్ఛందంగా తరలిరావడం విశేషమని కూటమి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ముచ్చర్ల వైసీపీ నాయకులు టిడిపిలోకి జంప్

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా

భీమునిపట్నం, మే 11, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ముచ్చర్ల గ్రామానికి చెందిన పలువురు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో శనివారం టిడిపి కండువా కప్పుకున్నారు. ఆ గ్రామానికి చెందిన ఎం.వెంకటేష్, పి.అప్పల రమణ, నాగరాజు, సాయి, జి.సోమినాయుడు, పైలా రమణ, బి.నాగేష్, ఎ.అప్పలస్వామి, బత్తిన చిన్న, బత్తిన పైడిరాజు సహా 40 కుటుంబాలకు చెందిన వారు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ సర్వం సన్నద్ధం

### భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనలను ప్రజలు పాటించాలి -ఎన్నికల రోజున 144 సెక్షన్ అమలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే -చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరిగితే ఫిర్యాదు చేయండి -విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ప్రశాంత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు నగర పోలీసు శాఖ సర్వం సన్నద్ధమని విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగుకు 48గం.ల ముందు పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, నగర ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

**పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు..**

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నగర వ్యాప్తంగా భద్రత ఏర్పాట్లు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పరిస్థితులు, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ స్టేషన్ పరిసరాలలో 144 సెక్షన్ అండ్ 30 పోలీస్ యాక్టులు అమల్లో ఉంటాయి. పోలీసులు సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వహిస్తూ, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా చివరి క్షణం వరకూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండడం జరుగుతుంది. బారికేడింగ్ ఉండేలా క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని, మహిళలు, వృద్ధులు పట్ల మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలి. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రంలోనికి వెళ్ళరాదు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయడం జరుగుతుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఇతర అడ్డంకులు కల్పించినా తక్షణం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద, పరిసర ప్రాంతాలలో సి.సి కెమేరాలు, బాడీవార్న్ కెమేరాలు వినియోగించి అవాంఛనీయ ఘటనలు, నేరాలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని మనవి చేశారు.

**ఓటును వినియోగించుకొనే ముందు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. పాటించాల్సిన నియమాలు..**

భారత ఎన్నికల సంఘం ఇచ్చిన నియమనిబంధనలను ప్రజలందరూ తప్పక పాటించాలి. మీ ఓటు ఏ పోలింగ్ స్టేషన్, ఏ లోకేషన్‌లో ఉన్నదో తెలుసుకోవాలి. ఓటు వేయుటకు ఎలక్షన్ కమీషను వారు సూచించిన 7 ఐడెంటిటీ కార్డులలో (ఓటర్ ఐడీ,.డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు) ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకువెళ్లవలెను.ఓటును ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సంబంధిత పోలింగ్ బూత్ వద్ద వేయవచ్చు. పోలింగ్ బూత్ వద్ద "క్యూ" పద్ధతిని పాటించవలెను. పోలింగ్ స్టేషన్ల వద్దకు మంచినీళ్లు బాటిల్స్, ఇంకు సీసాలు, బాల్ పెన్నులు తీసుకు రావడం పూర్తిగా నిషేదం.పోలింగ్ స్టేషన్ల వద్దకు ఎటువంటి సెల్ ఫోన్స్‌ను తీసుకొని రాకూడదు. పోలింగ్ బూత్‌లకు వచ్చే పోలింగ్ ఏజెంట్లు కూడా మొబైల్ ఫోన్లు పోలింగ్ బూత్ లోనికి తీసుకురా కూడదు. క్యూ" లైన్లలో ఏ పార్టీ తరపునైనా ప్రచారం చేయుట నేరం. క్యూ" లైన్లలో వెళ్ళేటపుడు ఏ పార్టీ గుర్తుల (గుర్తులు) నైనా కనిపించేటట్లు తీసుకొని వెళ్ళరాదు. పోటీల్లో నిల్చున్న అభ్యర్థులకు సంబంధించిన బాడీ గార్డులు లేదా గన్‌మెన్‌లు ఎటువంటి ఆయుధములతో పోలింగ్ బూత్‌లలోనికి ప్రవేశించరాదు. అభ్యర్థుల లేదా పార్టీల ఏజెంట్‌లను ఒక్కరిని మాత్రమే తగిన గుర్తింపు కార్డులతో పోలింగ్ బూత్‌ల వద్దకు ప్రవేశముంటుంది. పోలింగ్ బూత్ నుండి 100 మీటర్ల లోపల ఎటువంటి వాహనాలను అనుమతించరు. పోలింగ్ బూత్ నుండి 200 మీటర్ల లోపల ఎటువంటి పార్టీ కార్యక్రమాలు, కార్యాలయము అనుమతించరు. పోలింగ్ బూత్ నుండి 200 మీటర్ల అవతల మాత్రమే ఓటరు స్లిప్పులను ఇవ్వటానికి 1 బెంచి, 2 కుర్చీలను అనుమతిస్తారు. ఓటర్ స్లిప్‌లపై ఎటువంటి పార్టీ గుర్తులు గాని, అభ్యర్థుల పేర్లు గాని ఉండరాదు. ఓటర్లను ప్రలోభ పెట్టి పెట్టడం నేరం, అటువంటి వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును. పోలింగ్ బూత్ నకు 100 మీటర్ల లోపల గృహములు ఉన్న వారు, బయట వారిని రప్పించి వారికి ఇళ్ళల్లో ఎటువంటి చోటూ కల్పించరాదు. ఎన్నికల రోజున 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది గుమిగూడరాదు. అభ్యర్థులు గానీ, పార్టీలు గానీ బల్క్ మెసేజింగ్‌ను వినియోగించరాదు. ఓటు వేసిన వారు పోలింగ్ బూత్‌ల వద్ద గుమికూడకుండా ఇంటికి వెళ్ళిపోవలెను. దొంగ ఓట్లు వేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. ఎన్నికలకు సంబంధమైన నేరములలో పాల్గొనిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడను. వృద్ధులు, వికలాంగుల పట్ల సానుకూల దృక్పథం కలిగియుండి, వారికి తోడ్పాటును అందించవలెను. మహిళలకు ప్రత్యేకంగా క్యూలెన్లు ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలోనికి మగవారు ప్రవేశించరాదు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే...**

ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ, చట్ట వ్యతరేక చర్యలకు పాల్పడినా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ హెచ్చరించారు. కావునా ప్రజలందరూ పోలీసుల సూచనల మేరకు ఎన్నికలు ప్రశాంతముగా, పారదర్శకంగా నిర్వహించుటకు సహకరించాలని కోరారు. ప్రశాంత విశాఖ మహా నగర ఓటర్లు అందరూ ఎలక్షన్ల సమయంలో నియమనిబంధనలు పాటిస్తూ తమ అమూల్యమైన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగర వ్యాప్తంగా ఎక్కడైనా ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్న ఎడల డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చు అని సీపీ పేర్కొన్నారు. లేదా సిపికి వాట్సాప్ 9493336633 నంబరు ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు ఇవ్వవచ్చు, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ కమిషనర్ రవిశంకర్ పేర్కొన్నారు.

## భీమిలిలో మీరే నా భరోసా- నిరంతరం ప్రజాసేవలో నేను మీ బానిస

### 48వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో అలుపెరగని బాటసారికి ప్రజలు నుంచి విశేష స్పందన

భీమునిపట్నం, మే 11, ప్రభాతవార్త



ఉప్పొంగే ఉత్సాహంతో అవంతి బ్యాక్ ర్యాలీ ప్రచారం దారిపొడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. 48వ రోజు బైక్ ర్యాలీ ఎన్నికల ప్రచారం జీవిఎంసి భీమిలి జోన్ వార్డులలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. 48వ రోజు బైక్ ర్యాలీ ఎన్నికల ప్రచారంకి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి భీమిలి జోన్ వార్డు నాయకులు కార్యకర్తలు ప్రజలు మంగళ హారతులతో జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో దారిపొడుగునా అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. 48వ రోజు బైక్ ర్యాలీ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ 5ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం పాలనపై మీ అభిప్రాయం తెలుపమని అవంతి ప్రజలను అడగగా గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలతో దళారీ వ్యవస్థతో నరకం చూశామని వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే ప్రతీ పథకం ప్రతీ సేవలు అందుతున్నాయని మా పంచాయితీ లో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసారని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్న మా భీమిలికి మీరే రావాలని కోరుకుంటున్నామని ముక్త కంఠంతో అవంతి పాలనా నాయకత్వంని బలపరిచారు. అనంతరం ప్రజలతో అవంతి మాట్లాడుతూ తన తండ్రి అయిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనను తన ఊపిరిగా చేసుకొని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలు పక్షాన ఓ సైనికుడు లా పాలనతో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా అర్హత ఉండి కూడా ఏ ఒక్కరు ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాలు పొందని అర్హులను జల్లెడ పట్టి మరీ ఏటా రెండు దఫాలుగా ఎలాంటి అవినీతి లంచం లేకుండా నేరుగా వారి ఖాతాల్లో కే జమ చేసే విధానం రాజకీయ చరిత్రలో ఒక్క వైసిపి పాలనలో నే చూస్తున్నాం అని, ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యం, కార్పొరేట్ స్కూల్‌కి ధీటుగా ఉండే విద్య,లంచం లేని వాలంటీర్లు ద్వారా నేరుగా అందే పాలన, మెండుగా పండే రైతన్నల పంట పండాలన్నా, ఇలా ప్రతీ సంక్షేమంతో కూడిన పాలన కావాలంటే ఆంధ్ర ప్రదేశ్‌కి మళ్ళీ జగనే రావాలి అంటూ ఈరోజుల్లో రాజకీయ పాలనలో వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టడంతో పాటు మాట ఇచ్చి మాట తప్పని నాయకత్వం ఒక్క జగనన్నలోనే చూసామని, ఓట్లు కోసం పని చేసే మనసు జగనన్న ది కాదని ప్రజలకు మంచి సేవలు అందించడమే ఆయన నాయకత్వంకి నిదర్శనం అని, మానవత్వం ఆయన కులం ప్రజాసేవ నాయకత్వం ఆయన పాలన ప్రస్థానం అని, నేను మీకు మంచి చేశానని మీకు అనిపిస్తే నాకు ఓటు వేసి గెలిపించండి అనే నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన పాలనలో ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉన్నారని ఇది మరువకుండా రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ నా గెలిపించేలా ఫ్యాన్ గుర్తు పై ఓటేసి భీమిలిలో నన్ను ముచ్చటగా మూడోసారి, విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అలాగే గెలుపుపుకై నాయకులు కార్యకర్తలు భాధ్యతతో పని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు. భీమిలి జోన్ వార్డు వైసిపి శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగుల గడ్డ.. వైఎస్సార్సీపీ అడ్డా

### అభ్యర్థి ఈర్లి అనురాధకు పట్టం కట్టబోతున్న మాడుగుల ప్రజానీకం

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మాడుగుల నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ అభ్యర్థి ఈర్లి అనురాధ గెలుపు దాదాపు కాయమైపోయినట్టు కనిపిస్తుంది. టీడీపీ అభ్యర్థి నాన్లోకల్ కావడం.. ఇక్కడ మాడుగులలో టీడీపీ వర్గ విబేధాలు తారస్థాయికి చేరడం వంటి పరిణామాలు.. ఈర్లి అనురాధ కి రోజురోజుకు మద్దతు పెరుగుతుండడం ఆమెకు విజయావకాశాలు మెం డుగా కనిపిస్తున్నాయి. అంతే కాకుండా తండ్రి బూడి ముత్యాలనాయుడు మాడుగుల నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి పనులు.. బూడి ముత్యాలనాయుడు కూతురుగా.. జెడ్పీటీసీగా.. తండ్రి లాగానే నిత్యం ప్రజలలో ఉండే తత్వం ఆమెకు మంచి మైలేజీను తీసుకోనివస్తున్నాయి. స్థానికత్వం విషయానికి వస్తే పుట్టినిల్లు మెట్టినిల్లు మాడగుల నియోజకవర్గం అవ్వడం.. తండ్రి లాగానే ఏ సమయంలో నైనా అందు బాటులో ఉండడం వంటి విషయాలు ఆమెకు కలిసివస్తున్నాయి. ఇంక ప్రత్యర్థి నాయకుడు టీడీపీ అభ్యర్థి బండారుకు ప్రచారంలో జానధారణ లేకపోవడం.. అతను ప్రచారం కూడా అంతంత మాత్రంగానే చేస్తుండడం వంటి పరిణామాలు.. అనురాధకు మాడుగులలో పట్టం కట్టడం కాయంగా కనిపిస్తుంది.

## రానున్న ఎన్నికలు ధర్మానికి అధర్మానికి జరిగే యుద్ధం

### చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి - వైసీపీ గెలుపు ఏకపక్షం - ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పిలుపు

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. ఈమేరకు బాలయ్య శాస్త్రి లేఔట్ వద్దనున్న ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో శనివార మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ధి విష్ణుకుమార్ రాజు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి నాయకులకు ఓటమి భయం వెంటాడుతుందని దీంతో అనైతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో ఒక జాతీయ పార్టీకి సంబందించి ఎమ్మెల్యేగా ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన విష్ణుకుమార్ రాజు ఉత్తరాంధ్ర అభివృద్ధికి వెలగబెట్టింది ఏముందని ప్రశ్నించాఉ. 2019ఎన్నికల సమయంలో నేను ఓడిపోయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో 95శాతం నెరవేర్చానని అన్నారు. ఈ హామీలు ఇచ్చినప్పుడు చాలామంది నాయకులు ఇవి జరగవని నన్ను ఎగతాళి చేశారని కానీ నేను పూర్తి చేసి చూపించానని అన్నారు. ముఖ్యంగా గిరిప్రదక్షణ రోడ్డు విస్తరణ, అక్కయ్యపాలెం రోడ్డు విస్తరణ, బర్మాకాలనీ రోడ్డు విస్తరణలలో అనేక అవాంతరాలు ఎదురైనా పూర్తి చేసి చూపించామని అన్నారు ఓట్ల కోసం కాకుండా ప్రజల కోసం ప్రజల మేలు చేసే పనులు చేశామని అన్నారు. ఓట్ల కోసం కాకుండా ప్రజల కోసం ప్రజలు మేలు చేసే పనులు చేశామని అన్నారు. 1480కోట్లు పెట్టుబడితో ప్రసిద్ధి చెందిన రాహేజ గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ రహేజా ఐటి టవర్, ఏఎంసీ మాల్ తీసుకువచ్చిన ఈ నియోజకవర్గాన్ని దశదిశ మార్చానని అన్నారు. ఇవన్నీ పూర్తయితే సుమారు రోజుకి 50వేల మంది పైబడి పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 15వేల మందికి ఉపాధి అవకాశాలు రావడంతో పాటు స్థానిక వ్యాపారులకు అన్ని రకాల లాభదాయకంగా ఉండే అవకాశం ఉందని అన్నారు. చేతుల జోడించి అడుగుతున్న ఉత్తరాంధ్ర ప్రజలకు ఒకసారి ఆలోచించి ఓటు వేయండని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే మన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.మరి ముఖ్యమంగా అందరికి అందుబాటులో వుంటాను పిలుస్తే పలుకు తానని అందరు అంటుంటారు.ఫ్యాన్ గుర్తు పై మీ ఓటు వేసి అత్యధిక మెజారీటీతో గెలిపించాలని కోరారు.విశాఖ ఎంపీ అభ్యర్ధి బొత్స ఝాన్సీకి ఒక ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ

### మెగా బైక్ ర్యాలీలో పాల్గొన్న కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ - యువత, మహిళలు భారీగా పాల్గొనడంతో కిక్కిరిసిన రోడ్లు - గాజు గ్లాసు గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలి - వార్ వన్‌సైడ్ అంటున్న దక్షిణ ప్రజానీకం

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించారు డాబాగా రైన్స్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కూడా నుంచి ప్రారంభమైన మోగా బైక్ ర్యాలీ జగదాంబ పూర్ణామార్కెట్ వన్ టౌన్ అల్లిపురం నుంచి అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఎన్నికల సమయంకు ముగింపు ప్రచారాన్ని ముగించారు. ప్రచార వాహనంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రజలకు అభివాదం చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు సైకిల్‌కు ఓటువేసి గెలిపించాలని దక్షిణంలో ఆయా ప్రాంతాలను ప్రజల్లో కోరారు. కార్యక్రమ ంలో దక్షిణ నియోజ కవర్గం టడీపీ ఇన్‌చార్జి సుధాకర్ సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ ప్రసాద్ రెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర నాయకులు, జనసేన, టీడీపీ బిజెఇ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆనంద్‌కుమార్ విజయం ఖాయం..


### ఓటమి అభ్యర్థి గణబాబు అసమర్థుడు - అనకాపల్లి ఎన్నికల వైసీపీ ఇన్చార్జి ఆడారి కిషోర్‌కుమార్

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ గెలు పు ఖాయమని, భారీ మెజారిటీతో విజయం సాధిస్తున్నారని అనకాపల్లి వైసీపీ ఎన్నికల ఇంచార్జి ఆడారి కిషోర్‌కుమార్ అన్నారు. ఎన్ఏడి వై ఎస్సాఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నియోజక వర్గంలో చేసినటువంటి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే ఆనంద్‌ని గెలిపిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని రాష్ట్ర ప్రజలు సంక్షేమం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో గత మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ఉన్న గణబాబు అవినీతిపరుడని అతను చేసే అవినీతి అక్రమాలే అపజయానికి కారణం కాబోతున్నాయ ని తెలిపారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండకుండా గెస్ట్ హౌస్ కే పరిమితమైన గణబాబుకి ఈసారి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ఆనంద్‌కుమార్‌కి ఇటువంటి పదవులు లేకపో యినా 265కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని అలాగే సొంత నిధులతో విద్య వైద్యం, పెన్షన్ కు సంబందించి అర్థిక సాయం అందించారని తెలిపారు. ప్రజల మధ్య తిరిగి ప్రజానాయుడిగా అందరి నోటా ఉన్న ఆనందకుమార్ ఈసారి విజయం తథ్యమని స్పష్టం చేశారు. కూటమి మేనిఫెస్టో వట్టి బూటకమని 2014ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పక్కన పెట్టేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టో అంశాలు అమలు చేయని పక్షంలో శిక్షార్హులమని బాండ్ పేపర్ పై ఇచ్చే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు.

## ముగిసిన జాతీయ సాంకేతిక దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త

జాతీయ సాంకేతిక దినోత్సవ వేడుకలు నావవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)లో విజయ వంతంగా ముగిసాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త, ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్, డాక్టర్ హెచ్ఎన్‌దాస్, సైంటిస్ట్-జీ, డాక్టర్ కిషోర్ కుమార్ కటికని, సైంటిస్ట్ ఎఫ్ అండ్ ఛైర్మన్ ఎన్‌టిడిసి-2024 సభ్యులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌టీఎల్ సివిల్ ఎంప్లోయీస్ యూనియన్, వర్క్స్ కమిటీ వివిధ పాఠశాలల కళాశాలల నుండి అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈమేరకు సాంకేతిక రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. ఎన్ఎస్‌టీఎల్ క్యాం పస్‌లోని ప్రేరణ స్థల్‌లో భారతరత్న డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాంకు పూలమాలలు వేసి నివాళులర్పించడం ఆయన వారసత్వా నికి తగిన నివాళిగాని లిచింది. ఎన్ఎస్ టిఎల్ లోని మొత్తం బృందం యొక్క కృషి అంకితభా వానికి భారతదేశంలో సాంకేతికత యొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఉపాయోగ పడుతుంది.

## పోలింగ్ సిబ్బందికి మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. సాధారణ,పోలీసు, వ్యయపరిశీలకు సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.రవిశంకర్ శనివారం ఉదయం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి ఈ ప్రక్రియను పూర్తిచేశారు. జిల్లాలో ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే సిబ్బంది 13,069 మందిని పోలింగ్ కేంద్రాల వారీగా జిల్లా ఎన్నికల అధికారి కేటాయించారు.అలాగే మైక్రో అబ్జర్వర్లను కూడా పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్రియలో పార్లమెంటు నియోజ కవర్గ సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్, ఎస్.కోట, పశ్చిమ, గాజువాకర నియోజ వర్గాల సాధారణ పరిశీలకులు సీతారామ్ జాట్, పోలీసు కమిషనర్ డా. ఎ.రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, BALIREDDI SRINIVASU S/O BALIREDDY NAIDU R/O 15-16-7, SRI RANGA PURAM, BEACH ROAD, MAHARANIPETA, VIZAG changing my name from BALIREDDI SRINIVASU to BALIREDDY SRINIVAS S/O BALIREDDY NAIDU henceforth being called as BALIREDDY SRINIVAS for all purposes.

(Ro.No.6269)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కూటమి అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

### కూటమి అభ్యర్థి ప్రచారంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, మే11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గం హుకుం పేట మండలంలో నియోజక వర్గ కూటమి అభ్యర్థి పాంగీ రాజారావు తో ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి పాలనలో గిరిజనులకు జరిగిన అన్యాయాలను వివరించి గిరిజనులకు ఉన్న 17 పథకాలను తొలించారని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకాలను తిరిగి అమలు చేస్తాం అని అలాగే మీ పంచాయితీలకు రోడ్డు, మంచి నీటి సదుపాయం కల్పిస్తాం అని అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు మీరు అందరు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థికి కమలం గుర్తుపై ఎంపీ అభ్యర్థి గీత కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు నియోజక వర్గం కూటమి అభ్యర్థి పాంగి రాజారావు పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మండల కార్యదర్శి సూర్యకాంతం బీజేపీ మండల అధ్యక్షుడు గాసన్నా జనసేన మండల అధ్యక్షుడు పడాల్ ఎంపీటీసీ కొమ్మ రమ పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ అందిబా సర్పంచ్ సత్యనారాయణ తాడే పుట్ సర్పంచ్ లక్ష్మయ్య పాతకోట మాజీ సర్పంచ్ రామలింగం కొట్నపల్లి మాజీ సర్పంచ్ వాసుదేవ్ వైస్ సర్పంచ్ రాంబాబు వార్డు సభ్యులు లక్ష్మణ్ రాంబాబు టీడీపీ నాయకులు నూకరాజు శంకర్ స్వామి కృష్ణారావు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ దక్షిణంలో విజయకేతం ఎగరేయనున్న వంశీకృష్ణ

### ఓటమి అంచున వాసుపల్లి!పాతబస్తీ సమస్యలు యధాతథం

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



విశాఖ దక్షిణింలో విజయకేతం ఎగరేయనున్న కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అని ఓటమి అంచున వాసుపల్లి వున్నారని, పాతబస్తీ సమస్యలు యధాతదంగా వున్నాయి అని కనీస సౌకర్యాలు మృగ్యం.దక్షిణంలో ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదు ముఖ్యంగా పోర్టు కాలుష్యం బారినుంచి పాతబస్తీ వాసులకు విముక్తి కల్గించడం గానా బోధవాసుపత్రలలో రోగులకు మెరుగైన సేవలందించడం గాని చేయలేదని ఆరోపణలు వున్నాయి. అస్తవ్యస్థంగా వున్న డ్రైనేజీ సమస్యను యాధాతదంగా వుంచారు.ప్రభుత్వం భూములను పరిరక్షించడంలో పూర్తిగా విఫలం అవ్వడమే కాకుండా రామస్వామి ఆలయం భూముల కబ్జాలో మరింత సహకారం అందించారు. పాతబస్టీ ఒక్కప్పుడు ఎంతో కళకళలాడుతుండేది! పూర్ణామార్కెట్ వల్లభభయ్ పటేల్ మార్కెట్ అభివృద్ది విశాఖ నగరపాలక సంస్థ చేపట్టాల్సి వున్నా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కూడా అవసరమే! దీనికి తోడు ఆయన అభ్యర్థిత్వాన్ని సొంత పార్టీ నేతలే వ్యతిరేకిస్తున్నారు. ఒకరిద్దరు కార్పొరేటర్లు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు కూడా అని అన్నారు.ఇవి అన్ని మైనస్‌లుగా వాసుపల్లికి పనిచేస్తాయని వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ప్లస్ పాయింట్‌లుగా పనిచేస్తాయని వివరించారు. ఈనేపథ్యంలో వంశీకృష్ణ కార్యకర్తలు , అనుచరులు, రాజుగౌడ్ ఇతరులు పాల్గొని శ్రీ గణపతి ఆలయంలో శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించి వంశీకృష్ణ శ్రీనివాస్ విజయానికై కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

## నర్సీపట్నంలో పూర్తిగా అట్టగడుగుకు పోయిన వైసీపీ

### ఎన్నికల సమయానికి వైసీపీకి మిగిలేది కానీ కుర్చీలు -చెమ్మచింత పంచాయితీ నుంచి 10కుటుంబాలు, బొడ్డేపల్లి లో 10కుటుంబాలు

విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మధ్య ఎన్నికల సమయం దగ్గర పడుతున్న ఉండగా నర్సీపట్నంలో కురువాడ గ్రామం చెమ్మచింత పంచాయితీ, పెద్ద బొడ్డేపల్లి నుంచి వైసీపీ ముఖ్యనాయకులతో పాటుగా వారి కార్యకర్తలు వైసీపీని వీడి అయ్యన్నసమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత వదేళ్ళ ఈ వైసీపీ అరాచక ప్రభుత్వంలో బాధలు పడుతున్న ఎందరో తమ సొంత పార్టీ అయిన కార్యకర్తలు కూడా వైసీపీని వీడి టీడీపీలో నికి చేరుతున్నారు. అంటేనే అర్థమవుతుంది ఈ అరాచక పరిపాలన ఏ విధంగా కొనసాగింది అని జన్మోహన్‌రెడ్డి అరాచక పాలనలో గత వదేళ్లుగా చిన్న పెద్ద వృద్ధాప్యంలో ఉన్న వారు కూడా ఎంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్రం అభివృద్ధి పథంలో లేదు అని మరలా రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపాలి అంటే చంద్రబాబు నాయుడ మాత్రమే చేయగలరని తెలిపారు. నర్సీపట్నంలో తాను చేయవలసిన అభివృద్ధి ఇంకా మిగిలి ఉందని, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కన్నా రాబోయే ఐదేళ్లలో నర్సీపట్నంలో తాను చేయవలసిన అభివృద్ధిచేసే యువతకు ఉద్యోగాలు తో పాటుగా నియోజకవర్గంలో కావాల్సిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూస్తానని తెలియజేశారు. తనకు ఇది చివరి ఎన్నికల అవుతుందని చివరి అవకాశం ఇచ్చి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలనిప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు జనసేన బిజెపి కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు సిద్ధం

ముంచింగిపుట్ రూరల్, మే 11, ప్రభాతవార్త



ఈనెల పార్లమెంట్, అసెంబ్లీ జరగనున్న ఎన్నికల్లో ప్రజలు తమ తమ ఓటు హక్కును వినియోగించేందుకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలీస్ కేంద్రాల్లో తాగునీరు, వసతి, భోజనం, విద్యుత్ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పోలీస్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దూర ప్రాంతంలో పోలీస్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బస్సులు, జీపులను రవాణ ఏర్పాటు చేశారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

యలమంచిలి, మే 11, ప్రభాతవార్త



యలమంచిలి 32 నియోజకవర్గంలో జరుగు నున్న ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్ని కల రిటర్నింగ్ అధికారి కె.మనోరమ తెలిపారు. ఈ ఎన్నికల విధుల్లో రూట్ ఆఫీసర్లుగా 21 మందిని రిజర్వు ఇద్దరిని, సెక్టర్ ఆఫీసర్లుగా 21 మందిని రిజర్వులో ఇద్దరిని నియమించినట్లు తెలిపారు. యలమంచిలి నియోజక వర్గంలోని మొత్తం 246 పోలింగ్ కేంద్రాలలో 2,06,393 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొంటారని వీటికి కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్న ఎన్నికల నియోజకవర్గ వారీగా వివరాలు ఎలమంచిలి మునిసిపాలిటీ మండలానికి 67 పోలింగ్ బూత్ గాను 56,656 మంది వాటర్లలో ఉన్నట్లు రాంబిల్లి మండలానికి 51పోలింగ్ కేంద్రాలకు 42,134 మంది ఓటర్లు, మునగపాక మండలానికి 57 పోలింగ్ కేంద్రాలకు 45,414 మంది ఓటర్లు, అచ్యుతాపురం మండలానికి 71 పోలింగ్ కేంద్రాలకు 62,190 ఓటర్ల తమ ఓటు హక్కు వినియోగించు కుంటారని అధికారులు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 49 గుర్తించినట్లు వాటి మీద ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. 49 మంది మైక్రో అబ్జర్వర్లుగా తమ విధులు నిర్వహిస్తారని తెలిపారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేదుకు గట్టి పోలీసు బందోబస్తు మెగా ఏర్పాట చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరూ తప్పకుండా హాజరుకావాలని సూచించారు పోలింగ్ జరిగే ప్రాంతాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోరమ తెలిపారు. సుమారు పీఓ, ఏపీఓలు వివిల్లోలు రెవెన్యూ సిబ్బంది మొత్తం సుమారు1400 మంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక డిగ్రీ కళాశాల (గ్రౌండ్ ఆవరణ)లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఎటువంటి అసౌకర్యం గురుగాకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గం సంబంధించిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసి స్పాట్ అధికారులు వాహనాలలో పోలింగ్ చేస్తున్నట్లు తెలిపారు పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి వాహనాలు కూడా సిద్ధమైనట్లు అధికారులు తెలిపారు.

## మద్యం దుకాణాలు మూసివేత..

యలమంచిలి, మే 11, ప్రభాతవార్త



13న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను శనివారం సాయంత్రం అధికారులు షాపులకు సీల్ వేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రకారం 13న ఎన్నికల నేపథ్యంలో 48గంటల ముందుగా మద్యం దుకాణాలను మూసివేయాలని ప్రకారం షాపులన్నీ మూసివేశారు. 13న సాయంత్రం వరకు షాపులు తెరవాలని అధికారులు తెలిపారు. దీంతో మధ్యాహ్నం దుకాణాల దగ్గర ఉదయం నుండి సాయంత్రం వరకు మద్యం ప్రియులు బారులు తీసి నిలబడి మద్యాన్ని కొనుగోలు చేసుకున్నారు.

## నిశ్శబ్ధ వాతావరణంలోకి వెళ్లిన గ్రామాలు, పట్టణాలు..

యలమంచిలి, మే 11, ప్రభాతవార్త

మున్సిపాలిటీ యలమంచిలి మండలం పరిధిలోగల మున్సిపాలిటీ గ్రామాలు ఎన్నికల హడావిడితో ప్రచారాలతో రోజు వాహనాలు గ్రామాలలోని మున్సిపాలిటీ వార్డుల్లోని ప్రచారం నిర్వహించేవారు శనివారం సాయంత్రంతో ప్రచారం సమయం ముగియడంతో అన్ని ప్రాంతాలు ప్రశాంత నిశ్శబ్ధ వాతావరణంలోకి వెళ్లాయి. ఇక్కడ నుండి ఎలక్షన్ జరిగే 13వ తారీకు సాయంత్రం వరకు ఎటువంటి ప్రచారాలు అర్భటాలు చేయకూడదని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చారు. దీని ప్రకారం ఎలమంచిలి పరిధిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాలతో నిబంధనలను తూచా తప్పకుండా పాటించే విధంగా చర్యలు చేపట్టారు. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### హర్యానా మాజీ ముఖ్య ఎన్నికల అధికారి డా.దిలీప్ సింగ్

మాధవధార, మే 11, ప్రభాతవార్త



ఓటు వేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని హర్యానా రాష్ట్ర మాజీ ముఖ్య ఎన్నికల అధికారి, సీనియర్ ఐఏఎస్ డా.దిలీప్ సింగ్ పిలుపు నిచ్చారు. సిటిజన్స్ ఫోరమ్ ఫర్ డెమోక్రసీ తరపున విశాఖపట్నం జిల్లా ఎన్నికల పరిశీల కులుగా విచ్చేసిన డా.దిలీప్ సింగ్ శనివారం ఉదయం మాధవధారలోని వివిధ వార్డుల్లో పర్య టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఓటు హక్కును అందరూ వినియోగించు కోవాలని కోరారు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటరుగా వున్నందుకు గర్వ పడాలన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో అందరూ విధిగా పాల్గొని ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ప్రలోబాలకు తలొగ్గకుండా నిర్భయంగా ఓటు వేయాలని హితవు పలికారు. మహిళలు ఎటువంటి ఇబ్బందులకు లోనవకుండా స్వేచగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. అందరూ దేశ ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నైపుణ్యం గంటాది..

పీఎం పాలెం, మే 11, ప్రభాతవార్త

చెప్పింది చేసే దమ్ము, ధైర్యం వుండి, నీతి, నిజాయితీతో, భీమిలి నియోజక వర్గాన్ని, అభివృద్ధి చేసే నైపుణ్యం గల గంటా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించారు. అది చదివి, మనం చేయవలసింది ఒక్కటే? మనం మన ఫ్యామిలీతో, ఫ్రెండ్స్‌తో, ఇరుగు, పొరుగు వారితో ఈ మ్యానిఫెస్టోను వివరించి భీమిలి అభివృద్ధి కొరకు సైకిల్ గుర్తుపై ఓటు వేసేటట్టు చేయడమే? భీమిలి ఎమ్మెల్యేగా గంటా సైకిల్ గుర్తుపై ఒక ఓటు, విశాఖ ఎంపిగా భరత్ సైకిల్ గుర్తుపై ఒక ఓటు వేసి గెలిపించడమే! ఏపీ సీఎంగా చంద్రబాబు అధికారంలోకి వచ్చి, అమరావతిని రాజధానిగా చేసి ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాక్షస పాలన వల్ల, జరిగిన సమస్యలను జనసేన, బీజేపీ కూటమితో అధిగమించి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లగలరని మీ ఆనందబాబు గొల్లంగి స్టేట్ టీడీపీ బీసీ సెల్ వైస్-ప్రెసిడెంట్ ట్రై గెలిచే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి, మీ ఓటును సద్వినియోగం చేసుకోండని జరిగే అభివృద్ధిలో మీరు భాగస్యామం కండి అని తెలిపారు.

## పోటీచేస్తున్న పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, మే11, ప్రభాతవార్త

జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేయుచున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వారిని కోరారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి ఏజెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో సాధారణ పరిశీలకులు దల్జీత్ సింగ్ , రాకేష్ కుమార్ సమక్షంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 72గం.ల సమయంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం మొదలైనవి నిషిద్ధమనిచెప్పారు. అయితే 144 సెక్షన్ అమలులో నున్నందున నలుగురకు మించకుండా ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చన్నారు. నేటి సాయంత్రం 6గం.ల నుండి ఎన్నికల ప్రచారానికి తెరపడుతుందని తెలిపారు. ఓటర్లపై ఎలాంటి ప్రభావం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమీషన్ 48గంటల సైలెన్స్ పీరియడ్‌ను అమలు చేస్తోందన్నారు. సైలెన్స్ పీరియడ్ శనివారం సాయంత్రం 6గంటలకు ప్రారంభమై మే 14న ముగుస్తుందన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 126 ప్రకారం 48 గంటల ముందు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రసారాలు నిషిద్ధమని చెప్పారు. నిబంధనల ఉల్లంఘనపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. వెలుపల నుండి వచ్చిన రాజకీయపార్టీల కార్యకర్తలు ఇతర ప్రచార కార్యకర్తలు, ఓటర్లు కాని వారు వెళ్లి పోవాల్సి వుంటుందన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు సమాచారం అందితే వెంటనే తెలియజేయవచ్చు. విచారణ అనంతరం దోషులుగా నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయన్నారు. పోలింగ్ బూత్‌ను కనుగొనడంలో ఓటింగ్ ప్రక్రియను అర్థం చేసుకోవడంలో సహాయానికి సహాయక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వృద్ధ, వికలాంగ ఓటర్లకు సహాయం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, పోలింగ్ స్టేషన్లో ర్యాంప్లు సహాయకులు వీలైర్ సౌలభ్యాన్ని కల్పించామ న్నారు. మే 13న పోలింగ్ సజావుగా, సురక్షితంగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగింది. అర్హులైన ఓటర్లందరికీ పోలింగ్ స్టేషన్ల వద్ద సురక్షితంగా ఓటు హక్కు వినియోగించుకునే ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రశాంత పోలింగ్ నిర్వహణకు గాను జిల్లా అంతటా పటిష్ట భద్రతా నిబంధనలు అమలులో వున్నాయి. సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్ల వద్ద అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అభ్యర్థుల సందేహాలకు పరిశీలకులు సమాధానాలిస్తూ అభ్యర్థులు తెలియక చేసినా, ఎవరు వారి తరపున ఏవిధమైన ప్రచారం నిర్వహించినా అభ్యర్థులదే బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అనకాపల్లి పార్లమెంటు మెంబరుగా పోటీచేయుచున్న అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.రామ్మూర్తి, డిటి రవిబాబు, ఎస్.ఏ.తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చందనోత్సవంలో ఉక్కు ఉద్యోగి మోడేకుర్తి సేవలు

గాజువాక,మే 11,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎమ్ఎమ్ఎస్ఎమ్ విభాగం, ఈ సీఆర్-3 సెక్షన్‌లో జనరల్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న మోడేకుర్తి వీరవెంకట సత్యనారాయణ పలు స్వచ్ఛందసేవా కార్యక్రమాలలో పాల్గొంటూ సేవలు అందిస్తుంటారు. ఈ నేపథ్యంలో సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామి వారి కొండపై చందనోత్సవం సందర్భంగా దేవస్థానం, పోలీస్ విభాగం తరపున దేవ స్థానం పబ్లిక్ అనౌన్స్ మెంట్ కంట్రోల్ రూమ్ నుండి భక్తులకు మైక్‌లో పలు సూచనలు చేస్తూ తన స్వచ్ఛంద సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. శుక్రవారం తెల్లవారు ఝామునుంచి సాయంత్రం వరకు నిరాఘాటంగా మైక్ అనౌన్మెంట్ చేయడం పట్ల దేవస్థానం, పోలీస్ అధికారులు సత్యనారాయణను అభినందించారు. కాగా, మోడేకుర్తి సత్యనారాయణ గత 4సం.గా సింహాచలం చందనోత్సవం, గిరిప్రదక్షిణ. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వచ్ఛందంగా మైక్ అనౌన్స్ మెంట్ చేస్తూ దేవస్థానం, పోలీస్ అధికారుల ప్రశంసలు పొందారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

అరకులోయ, మే 11, ప్రభాతవార్త




సార్వత్రిక ఎన్నికలను విజవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. అరకులోయ తహశీల్దార్ కార్యలయం వద్ద ఇవిఎం పంపిణీకి చేపట్టిన ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు అసెంబ్లీ నియోజక వర్గంలో 2 లక్షల 47 వేల 402 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. మహిళా ఓటర్లు 1, 26,004 మంది, పురుష ఓటర్లు 1,19,391 మంది, ట్రాన్స్ జెండర్స్ 7 గురు ఉన్నారని చెప్పారు. 4వేల మంది పివిటిజి గిరిజనులను కొత్తగా ఓటరుగా గుర్తించి ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. 304 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామని, ప్రతి పోలింగ్ కింద్రానికి సిటి సౌకర్యం, విద్యుత్తు, ర్యాంప్, పర్నిచర్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ఆరు మండలాలను 54 సెక్టార్లుగా విభజించామన్నారు. 1800 మంది పోలింగ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి అన్ని విధాల రవాణా సదుపాయాలు ఏర్పాటు చేసామన్నారు.

## గంటా రవితేజ బైక్ ర్యాలీ

భీమినిపట్నం, మే 11, ప్రభాతవార్త



తెదేపా జనసేన భాజపా కూటమి విజయ ధంకా మోగించేందుకు ప్రజలు సంసిద్ధులయ్యారని భీముని పట్నం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్నికల చివరి రోజైన శనివారం మధురవాడ పరిధి స్టేడియం వద్ద బైక్ ర్యాలీని తన కుమారుడు గంటా రవితేజతో కలిసి గంటా శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీ గంటా రవితేజ ఆధ్వర్యంలో కూటమి పార్టీల జెండాలతో యువత కేరింతలతో సందడిగా సాగింది. మండు టెండను సైతం లెక్కచేయకుండా గంటా రవితేజతో కలిసి నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. స్టేడియం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి గంట శ్రీనివాసరావు ప్రారంభించిన బైక్ ర్యాలీ పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, తగరపువలసల మీదుగా భీమిలి వరకు సాగింది. బైక్ ర్యాలీలో భాగంగా జై గంటా.. జై జై గంటా నినాదాలతో యువత బైక్ ర్యాలీ సాగింది. బైక్ ర్యాలీలో గంటా శ్రీనివాసరావు మనవళ్లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## భీమిలిలో అవంతికి ఎదురు లేదు -విజయానికి తిరుగులేదు

భీమునిపట్నం, మే 11, ప్రభాతవార్త



48వ రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన అవంతికి అడుగడుగునా 7,8వ వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ జై అవంతి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హెూరెత్తిస్తూ మంగళ హారతులతో సాదర స్వాగతం పలకడం జరిగింది. 48వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అవంతి 7,8వ వార్డులలో దారిపొడుగునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు. ప్రజలను మన గుర్తు ఏంటని అడగగా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా గడప దగ్గర కు వచ్చి పథకాలు అమలు చేసిన వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తు- అదే మా నమ్మకం మా జెండా రాబోయే ఎన్నికల్లో భీమిలిలో మిమ్మల్ని గెలిపించేందుకు మేమంతా ఓటు వేసే గుర్తు అదే బాబు మాకోసం 5ఏళ్ళు నిలబడ్డావు నీకోసం ఆ ఒక్క రోజు నిలబడతాం గెలిపించుకుంటాం అంటూ ప్రజలు ముక్తకంఠంతో పలకడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో 7,8వ వార్డు వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆఖరిరోజున పల్లా ప్రచారం అదుర్స్

### గాజువాకలో కూటమి కార్యకర్తల మహార్యాలీ -ర్యాలీలో పాల్గొన్న శ్రీభరత్, పల్లా -కార్యకర్తల్లో నూతన ఉత్సాహం -విజయోత్సవర్యాలీకి సిద్ధంకావాలని నేతల పిలుపు

గాజువాక, మే 11, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల ప్రచారపర్వానికి సమయం ముగుస్తున్న నేపథ్యంలో గాజువాకలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శనివారం గాజువాకలో మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైకులు పదుల సంఖ్యలో కార్లతో వేలాదిమంది కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొన్న ఈ ర్యాలీ జై పల్లా, జై భరత్ నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావులు పాల్గొని కార్యకర్తలు అభిమానులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక వైసిపి పాలనతో విసుగుచెందిన ప్రజలు ఫ్యాను రెక్కలు విరగ్గొట్టి, కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇటీవల విడుదలైన అన్ని సర్వేలలోనూ కూటమి ప్రభుత్వం ఖాయమని స్పష్టం కావడంతో వైసిపి నేతల్లో గుబులు మొదలైందని అన్నారు. నేటితో ప్రచారం ముగుస్తున్న తరుణంలో పోలింగ్ తేదీన ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి తమ ఓటుహక్కుని వినియోగించుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు చర్యలు చేపట్టాలని తద్వారా కూటమి అభ్యర్థులుగా తమ అఖండ విజయానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. ఇదే ఉత్సాహంతో జూన్ నాలుగవ తేదీన విజయోత్సవర్యాలీ నిర్వహించుకుందామని వారు పిలుపునిచ్చారు. స్థానిక అగనంపూడి కూడలివద్ద ప్రారంభమైన ర్యాలీ దువ్వాడ, రాజీవ్ నగర్, కూర్మన్నపాలెం, వడ్లపూడి, పాతగాజువాక, షీలానగర్, కొత్తగాజువాక, పెదగంట్యాడ, గంగవరం, వంటిల్లు కూడలి మీదుగా పాతగాజువాక వరకు సాగింది. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా రేగం మత్స్యలింగం పయనం

అరకులోయ, మే 11, ప్రభాతవార్త



వైసీపీ పార్టీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలుపు దిశగా పయనిస్తున్నారు. మరి కొన్ని గంటలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీ నుండి రేగం మత్స్యలింగం పోటీ చేస్తున్నారు. అరకు అసెంబ్లీలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు పోటీ చేస్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం గెలిచేది రేగం మత్స్యలింగమేనని నియోజకవర్గ వాసులు పేర్కొంటున్నారు. వారికోసం అసెంబ్లీ పరిధిలో విస్తృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న రేగంకు ఆయా గ్రామాల్లో అపూర్వ స్వాగతం లభించగా, అక్కడి ప్రజలు తమ మద్దతును తెలియజేస్తూ ఫ్యాన్ గుర్తుకే తమ ఓటును వేస్తామని హామీ ఇస్తున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీ ప్రాంతంలో వైసిపికి నాటినుండి నేటి వరకు ప్రజలు మద్దతు ఇస్తూనే ఉన్నారు. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు అధిక శాతం వైసిపి పార్టీ అభ్యర్థులే గెలిచిన దాఖలాలు ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మారుమూల గ్రామాల్లో సైతం అందరినీ ఆకట్టుకున్న రేగం మత్స్యలింగం గెలుపు ఖాయమని ఇక్కడి పరిస్థితులు తెలియజేస్తున్నాయి.

## ఇవిఎంల పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

అరకులోయ, మే 11, ప్రభాతవార్త



అరకులోయ నియోజక వర్గానికి సంబంధించిన ఇవిఎంల పంపిణీ ఏర్పాట్లను శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పరిశీలించారు. సకాలంలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల సిబ్బందిని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ విజవంతంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఏజెన్సీలో విభిన్న పరిస్థితులు కారణంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ సిబ్బందికి రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దారులు సుధాకర్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి సిట్టింగ్ ఎంపీటీసీ ఝలక్

### పాండ్రంగిలో అధికార పార్టీకి ఎదురుదెబ్బ -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా

భీమునిపట్నం, మే 11, ప్రభాతవార్త



భీమునిపట్నం నియోజక వర్గంలో అధికార పార్టీ వైసీపీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. పద్మనాభం మండలం పాండ్రంగి ఎం.పి.టి.సి. పిన్నింటి రమణ- భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో శనివారం పసుపు కండువా కప్పుకున్నారు. రమణతో పాటు పంచాయితీ వార్డు సభ్యుడు బి.సూరిబాబు, సీనియర్ వైసీపీ నాయకుడు కె.కృష్ణ సహా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడబోయేది కూటమి ప్రభుత్వమేనని, జూన్ 9న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నదని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జీ కోరాడ రాజబాబు, మాజీ ఎంపీపీ గోపీరాజు, పార్టీ స్థానిక ఇంచార్జీ కె.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను రక్షించుకుందాం

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త:**

విశాఖపట్నం సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న చదువుకున్న నిజాయితీపరుడు మన ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ అని హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ సతీమణి తేజస్విని పేర్కొన్నారు. అలాగే దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అని, వీరిద్దరినీ సైకిల గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. శుక్రవారం నగరంలోని జగదాంబ థియేటర్ వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ ఫిషింగ్ హార్బర్‌వరకు సాగింది. ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్న ర్యాలీలో పెద్ద సంఖ్యలో టీడీపీ జనసేన, బిజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై తేజస్విని మాట్లాడుతూ ఆయిలేక్_గా శ్రీభరత్ విశాఖ లోని సమస్యలు కేంద్రం ప్రమేయంతో జరగాల్సినవి అధ్యయనం చేశారని చెప్పారు. ప్రత్యేక మేనిఫెస్టో కూడా ఏర్పాటు చూసుకుని వాటిని సాధించాలనే పట్టుదలతో ఉన్నారని చెప్పారు. విశాఖ లక్ష ఉద్యోగాలు సాధించాలనే పట్టుదలతో ఉన్నారని చెప్పారు. విశాఖ లక్ష ఉద్యోగాలు సాధించి ఇవ్వాలని యువతను దేశం గర్వించేలా తీర్చిదిద్దాలని లక్ష్యంగా ఉన్నారని చెప్పారు. వంశీకృష్ణ శ్రీనివాస్ దక్షిణ నియోజకవర్గం సమస్యలపై అవగాహనతో ఉన్నారని చెప్పారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి వంశీకృష్ణ శ్రీనివాస్ ను గెలిపించాలని ఈసందర్భంగా తేజస్విని కోరారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గం సమస్యల్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పాత నగరంతోపాటు మురికివాడల ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యలకు పరిష్కారాలు రాబట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తానన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూ సమస్యలతో పాటు సమస్యలను స్వయంగా పరిష్కరించ నున్నానన్నారు. మత్స్యకార నాయకుడు విశాఖ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు వలిశెట్టి తాతాజీ నియోజకవర్గం జనసేన నాయకుడు బీశెటి రమేష్ మాట్లాడుతూ టీడీపీ జనసేన బిజేపీ కూటమి అభ్యర్థుల గెలుపు తమ లక్ష్యమని చెప్పారు.

# కెకె రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త**



విశాఖ ఉత్తర నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీ జరిగింది. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గల పార్టీ కార్యాలయం నుంచి మొదలై నియోజకవర్గం మొత్తం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు గొల్లబాబూరావు విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ హాజరయ్యారు. ఉత్తర నియోజకవర్గం పార్టీ ఆఫీస్ నుంచి బయలుదేరి అల్లూరి సీతారామరాజు సర్కిల్ సత్యం జంక్షన్ గురుద్వారా సీతంపేట, అక్కయ్యపాలెం, సాక్షి ఆఫీస్ రోడ్డు, కంచరపాలెం, మెట్టు ఊర్వశి మర్రిపాలెం మారియట్ హోటల్ మురళీనగర్ బర్మా క్యాంపు ఊర్వశి హైవే సర్వీస్ రోడ్డు తాటిచెట్ల పాలెం సర్వీస్ రోడ్డు , కైలాసపురంలో ముగిసింది. అనంతరం కైలాసపురం వద్ద ప్రచార సభ నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ 76సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఏ నాయకుడు చేయనంత విధంగా అనేక సంక్షేమ పధకాల ప్రవేశపెట్టి ప్రజల ముంగిటికే అందించిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. రాజ్యసభ సభ్యునిగా వచ్చే 10కోట్ల రూపాయల నిధులు ఈ విశాఖ నగరంలో ఏ అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తాని ఆయన హామీ ఇచ్చారు. కె కె రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి చెందిన గానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో 435కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అలాగే ప్రసిద్ధి చెందిన రహేజా గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ మన ప్రాంతానికి తీసుకురావడంజరిగిందని అన్నారు. తద్వారా ఈ ప్రాంతవాసులు 15వేల మంది వరకు ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. బొత్స ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో విశాఖను పరిపాలన రాజధాని చేయడంకు నిర్ణయించారని విశాఖ అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తేనని అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రతి ఒక్కరు వైఎస్సీపీ పార్టీని గెలిపించాలని ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ వైస్ చైర్మన్ కొర్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వార్డు ఇన్చార్జులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైసీపీతోనే సంక్షేమం సాధ్యం

**విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త**



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు చేరుతాయని వైఎస్‌ఆర్ సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిఅన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండలం లోని సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఆదిరెడ్డిపాలెం లో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసిముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల మనస్సులో సుస్థిరమైన స్థానం సంపాదించు కున్నారన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావించిపాలన సాగించారని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు సేవలు అందించి దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. వంచనతో ప్రజలను మోసం చేయడానికి కూటమి పేరుతో వస్తున్న వారికి బుద్ధి చెప్పాలని అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. 2014 ఎన్నికల్లో 600లకు పైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిన సంగతి తెలిసిందేనన్నారు. పింఛన్లు పంపిణీని సైతం అడ్డు కున్న చంద్రబాబు అని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనతోపాటు ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కర్రిబాబు ,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొటాన రాము, ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు, మాజీ వైస్ ఎంపీపీ కొటాన కోటయ్య ,పార్టీ సీనియర్ నాయకులు గొంప దేముడు తదితరులు పాల్గొన్నారు. సబ్బవరంలో మేజర్‌పంచాయతీ పరిధిలోని గొర్లెవానిపాలెం, ఆదిరెడ్డిపాలెం, చిన్నయ్యపాలెం పెదలకరణంపాలెం, జోడుగుళ్ల, దిగువపాలెం పాలెంలో అదీప్‌రాజ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్దారు. గొర్లెవానిపాలెంలో గొర్లె అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దేవర ప్రసాదరావు, మాజీ ఎంపీపీ గొర్లె అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దేవర ప్రసాదరావు, మాజీ ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. పెదనాయుడుపాలెంలో ఉప సర్పంచ్ మండల లక్ష్మణ, మాజీ సర్పంచ్ మండల సముద్రం , సబ్బవరపు నాగభూషణం వార్డు మెంబర్ గొర్లి రమణ సబ్బవరపు శివ,కోకం రామకృష్ణా పాల్గొన్నారు. దిగువపాలెం పాలెం నిర్వహించిన కార్యక్రమంలో పల్లకృష్ణ ఉప సర్పంచ్ మండల లక్ష్మణ, మాజీ సర్పంచ్ మండల సముద్రం, తదితరులు పాల్గొన్నారు.

**వరదాడలో..** ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి పెందుర్తి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పల్లి శ్రీనివాసరావు కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు మండల జేసీఎస్ కన్వీనర్ వెలన్న సన్యాసిరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు శుక్రవారం ఉపాధి కూలీలను కలిశారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోనరామారావు ,పార్టీ నాయకులు పైల హరీష్, వెంకటరావు, వల్లి రమేష్, చుక్క వెంకటలక్ష్మి, పైలా మైదినాయుడు ,ఈశ్వరరావు పాల్గొన్నారు. నాయుడుపాలెం సర్పంచ్ కొండ్రు వరలక్ష్మి సీతారామారావు ఆధ్వర్యంలో నాయుడుపాలెం శివారు గొనసాయుడుపాలెం, వెంటకపతిపాలెం, రామయ్యగారి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తు పై ఓటు వేయాలని కోరారు. ఉప సర్పంచ్ రాజాన ముత్యాలు,నాయకులు కొండ్రు కృష్ణం నాయుడు, పైల ముత్యాలనాయుడు, కెఎస్.నాయుడు, యుమహేశ్వరరావు, బ్రాహ్మకుమార్ ,డి.రాజేష్ పాల్గొన్నారు.

# వంశీకి వార్ వన్‌సైడ్ అంటున్న జనసైనికులు

**మారుమోగిన కూటమి బైక్ ర్యాలీ - ప్రచార రథంపై వంశీకృష్ణ, శ్రీభరత్, సీతంరాజు సుధాకర్**

**జ్ఞానాపురం , మే 12 , ప్రభాతవార్త**

వంశీకి మద్దతుగా నిర్వహించిన బైక్ ర్యాలీ దక్షిణాన్ని స్థంబింపజేసింది. జై టిడిపి ... జై జనసేన ... జై బిజెపి అంటూ జనాలు నినాదాలు చేస్తు బారీ బైక్ ర్యాలీ సాగింది. దక్షిణ నియోజకవర్గం పరిదిలో వంశీ గెలుపు వన్‌సైడ్‌గా నిలిచినట్టు కూటమి నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రత్యర్థి వర్గం వంశీకి దరిదాపుల్లో కూడా లేకుండా పోయిందని కార్యకర్తల నినాదాలు మిన్నంటాయి. ఎంతో ఉత్సాహంగా వంశీ గెలుపుతో పాటు ఎంపి భరత్‌ను కూడా గెలిపించుకుంటామంటూ కూటమి నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. శనివారం ఎల్‌ఐసి భవనం అంబేద్కర్ విగ్రహానికి దక్షిణ నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి వంశీకృష్ణతో పాటు ఎంపి అభ్యర్థి భరత్‌లు పూలమాలలు వేసి నివాళులు అందజేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన మెగా ర్యాలీలో మహిళలు కూడా బారీస్థాయిలో పాల్గొని వంశీ గెలుపు ఖాయమన్న నినాదాలు చేశారు. ఎన్నికల ముగింపు రోజు కావడంతో చివరిగా జనసేన నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ప్రచార వాహనంలో వంశీకృష్ణతో పాటు కూటమి పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ ప్రజలకు అబివాదం చేస్తు ఎంఎల్‌ఎ గాజుగ్లాస్‌కు, ఎంపికి సైకిల్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బైక్ ర్యాలీకి విశేష స్పందన రావడంతో కూటమి అభ్యర్థులు అమితానందాన్ని వ్యక్తం చేశారు. డాబాగార్డెన్స్ నుంచి ప్రారంబమైన ర్యాలీ జగదాంబ, కలెక్టర్ కార్యాలయం, జాలారీపేట, పూర్ణామార్కెట్ తదితర ప్రాంతాల మీదుగా సాగింది. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించారు. వంశీ గెలుపు వన్‌సైడ్ అంటున్న దక్షిణ నియోజకవర్గం ప్రజలు. ప్రచార రధంలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ , ప్రసాదరెడ్డి, టిడిపి వార్డు అధ్యక్షులు అయితి మధు, జనసేన వార్డు అధ్యక్షులు అంతోని శేఖర్, జనసేన సీనియర్ నాయకులు గవర రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారానికి తెర

**విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల నాలుగో దశలో భాగంగా ఏపీలో 25 పార్లమెంట్ ,175 అసెంబ్లీ స్థానాలకు శనివారంతో తెరపడింది. ఈ నెల 13 న పోలింగ్ జరగాల్సి ఉండగా ఒక రోజు ముందు నుండి ప్రచారాలు ఆపేసారు. అత్యంత సమస్యత్మాక ప్రాంతాలైన అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటలకు ప్రచారాలు ముగిసాయి. సమస్యాత్మక నియోజవర్గాలైన పాలకొండ ,కురుపాం,సాలూరులో 5 గంటలకు ప్రచారాలు నిలివేశారు. రాష్ట్రంలోని మిగతా 169 అసెంబ్లీ నియోజవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం పరిసమాప్తమైంది. మరో 48 గంటల్లో పోలీగ్‌కు అంతా సిద్ధమైయ్యారు.

# వైద్యరంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి : ఝాన్సీ

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త:**

మానవ సేవయే మాధవ సేవ అనుకుంటూ సేవ చేస్తున్న వైద్యాలయాలే ఆధునిక దేవాలయాలని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. విద్యా వైద్య రంగంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని పని చేస్తున్నాయని అని అన్నారు. విశాఖ నగరంలోని ప్రైవేట్ హోటల్లో గురువారం నాడు వైద్యరంగంలోని ప్రైవేట్ హోటల్లో గురువారం నాడు వైద్య రంగంలోని మేధావులు ప్రముఖులు నిష్ణాతులతో జరిగిన సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వచ్చే ఆదాయంలో యాబై శాతానికి పైగా ఆరోగ్యకరమైన అవసరాలకి ఖర్చు చేస్తున్నారన్నారు. అంశాన్ని పరిగణలోకి తీసుకుని గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పధకాన్ని ప్రవేశపెట్టారని దానిని జగన్మోహన్‌రెడ్డి మరింత విస్తరించాలని ఆమె అన్నారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమంది ప్రాణం పోసిన వైద్యులందరకి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయి నునంచి అందరికీ విస్తృతమైన వైద్య సదుపాయాలు అందలే చూసిన దార్శనకులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అంతేకకుండా గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా భర్తీ చేసిన ఉద్యోగాల్లో అత్యధిక శాతం వైద్య ఆరోగ్య రంగానికి సంబందించినవే ఉన్నాయంటే ఈ రంగానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో స్పష్టమవుతోందని ఝాన్సీ చెప్పారు. ఈసందర్భంగా వైద్య రంగం డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమెకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వాటిపై స్పందిస్తూ ఆసుపత్రులకు గుర్తింపు డాక్టర్లపై పెరుగుతున్న వత్తిడి తదితర అంశాలపై తప్పకుండా దృష్టి సారిస్తానని, వైద్య రంగాన్ని పరిరక్షించేందుకు చేతనైనంత సహాయం చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. విశాఖ ఉత్తరాంధ్ర పురోభివృద్ధికి పాటుపడుతున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన ప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓటు రూపంలో ఆశీర్వదించాలని ఇక్కడి ఆడపడుచుగా పార్లమెంటులో మరోసారి గళం విప్పేందుకు అవకాశం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య రంగంలో ప్రముఖులైన డాక్టర్ పాపారావు, డాక్టర్ శిరీష, డాక్టర్ శశి ప్రభ డాక్ , తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త**



సార్వత్రిక ఎన్నికలు ఈ నెల 13న జిల్లాలో జరగనున్న సందర్భంగా యంత్రాంగం సిద్ధంగా ఉందని ,ఆ దిశగా పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ డా.ఎ మల్లికార్జున పేర్కొన్నారు. 20,12,373 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగిం చుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీరు ,షామియానాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రంలోకి చేరుకునే విధంగా మహిళలకు ,పురుష లకు, వృద్ధులకు, వికలాంగులకు వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచి సైలెంట్ పిరియడ్ అమలవుతుందని 144 అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల నిర్వహణకు సంబంధిచిన ఏర్పాట్ల గురించి శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీసుకమిషనర్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. జిల్లాలోని 1991 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటి వద్ద 11 రకాల కనీస వసతులు కల్పించామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా 144 సెక్షన్ విధిస్తామని చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేం దుకు వీలుగా 13,069 మంది అధికారులను సిబ్బందిని కేటాయించామని వివరించారు. అందులో 2,183 మంది పివోలు, 2,192మంది ఏపీవోలు, 8694 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఒక పార్లమెంటు నియోజవర్గ పరిధిలో 22 మంది ఏఆర్వోలు 21మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. జిల్లాలో 152 సెక్టార్లు 207 రూట్లు ఉన్నాయని ,847 కేంద్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 94.36 శాతం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 20,998 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలియజేశారు.

**ఏడు డిస్ట్రిబ్యూషన్ , ఏడు రిసెప్షన్ కేంద్రాలు..**

పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు అనువుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏడు, రిసెప్షన్ కేంద్రాలు ఏడు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 12వ తేదీ ఉదయం 6 గంటలకు నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేస్తారని చెప్పారు. అదేవిధంగా 13న సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ సిబ్బంది నుంచి రిసెప్షన్ కేంద్రం వద్ద మెటీరియల్‌స్వీకరిస్తారని పేర్కొన్నారు. మెటీరియల్ ను సిబ్బందిని తరలించేందుకు అనువుగా సుమారు 700 వాహనాలను అందుబాటులో ఉందామని వెల్లడించారు.అన్ని నియోజవర్గాలకు కలిపి 9,627 బ్యాలెట్ యూనిట్లును, 4,681 కంట్రోల్ యూనిట్లును 5,040 వీవీప్యాటన్లు అందజేశామని పేర్కొన్నారు. 1,457 పోలింగ్ కేంద్రాల్లో మబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 11 మోడల్ పోలింగ్ కే ంద్రాలు చేశామన్నారు. మహిళల చేత నిర్వహించేవి ఏడు, యువత ఆధ్వర్యంలో నిర్వహించేవి రెండు, విభిన్నప్రతిభావంతుల సౌకర్యరార్ధం వెయ్యి వీల్ చైర్ల సమకూర్చామన్నారు. వృద్ధులను ,వికలాంగులకు సహాయం అందించేందుకు గాను సుమారు 600మంది ఎన్.సిసి, ఎన్‌ఎస్‌ఎస్, విశ్రాంత అధికారులను సేవకులుగా వినియోగించుకోనున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఎండ వేడిమి తగలకుండా షామియానాలు, తాగునీరు, బయోటాయిలెట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**మే 13న పెయిడ్ హాలిడే....**

మే 13వ తేదీన ఆర్జిత సెలవుగా ప్రకటించామని ఈమేరకు కార్మిక శాఖకు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఆ రోజు అందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సంస్థలు ఉద్యోగులకు, కార్మికులకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు.పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నెంచి కాలపరిమితిని డ్రైడేగా ప్రకటించామని పేర్కొన్నారు.మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు.

**కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. దానిలో భాగంగా పర్యవేక్షణ నిమిత్తం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక డిప్యూటీ కలెక్టర్ , సీనియర్ అధికారులు పర్యవేక్షణలో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ సేవలు అందుతాయన్నారు. ప్రజలు 0891 2590100 ఫోన్ నంబర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ 1950 ద్వారా సంప్రదించవచ్చని సూచించారు.

**పరిశీలకులు అందుబాటులో ఉంటారు...**

జిల్లాలో పార్లమెంటు నియోజవర్గ సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ(6300310152) ,పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్ (6300315841) వ్యయ పరిశీలకులు రెంగ రాజన్ (6300301726) ఎస్.కోట ,పశ్చిమ ,గాజువాక నియోజవర్గాల సాధారణ పరిశీలకులు సీతారామ్ జుట్ (6300320829) భీమిల,తూర్పు దక్షిణ నియోజవర్గాల వ్యయ పరిశీలకులుసామ్య పాండే జైన్ (6300316752) ఉత్తరం, పశ్చిమ,గాజువాక, పెందుర్తి వ్యయ పరిశీలకులు ఆక్తా జైన్ (6300319204) లు జిల్లాలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు ... పోలీసు కమిషనర్**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీసు విభాగం తరుపున పటిష్ట ఏర్పాట్లు చేశామని పోలీసు కమిషనర్ డా.ఎ.రవిశంకర్ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సుమారు మూడు వేల మందిని నియమించామని చెప్పారు. 10 సీఆర్పీఎఫ్ క్యాంపులు, ఒక ఏపీఎస్పీ కాంపు అందుబాటులో ఉంటాయన్నారు.వీరితో పాటు ఎన్.సి.సీ, ఎస్ఎస్ఎస్, విశ్రాంత ఆర్మీ, విశ్రాంత పోలీసు అధికారులు 962 మందిని సేవకులుగా వినియోగిస్తున్నామని చెప్పారు. 476 క్రిటకల్ పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 5,290 మందిపై బైండోవర్ కేసులను పెట్టామని చెప్పారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు గాను స్ట్రేకింగ్ ఫోర్స్ అందుబాటులో ఉంటాయని మొత్తం 194 రూట్ మొబైలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. పోలీగ్ ఏజెంట్లు ,సిబ్బందితో పాటు ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రం లోపలికి సెల్ ఫోన్లు తీసుకెళ్లరాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హోటళ్ల, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లలో ముందస్తు తనిఖీలు నిర్వహిస్తామని అనుమానిత వ్యక్తులు ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు.

# అయన్నపాత్రుడు మేనిఫెస్టో విడుదల

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త**

నరీపట్నం టిడిపి అభ్యర్థి అయ్యన్నపాత్రుడు శనివారం మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం టౌన్ చుట్టూ రింగ్‌రోడ్డు ఏర్పాటు, 2200 టిడ్కో ఇళ్లు పంపకాలు , మున్సిపాలిటీలో ఇంటింటికి మంచినీరు కార్యక్రమం , రోడ్ల పెంపు, ఇండోర్ స్టేడియం నిర్మించడం , ఉత్తర వాహిని దగ్గర కళ్యాణ మండపం వంటివి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, నర్సీపట్నం చెరువును ట్యాంకు బండ్‌గా మార్చే విధంగా చర్యలు చేపట్టడం వంటివి ఉన్నాయని వివరించారు. అలాగే మాకవరంపాలెం మండలంలో సుజల స్రవంతి పథకాన్ని పూర్తి చేయడం, గొలుగొండ మండలంలో రోడ్లు, అల్లూరి సీతారామరాజు పార్క్ మరమ్మతులు, నాతవరం మండలంలో జూనియర్ కాలేజ్, తాండవ రిజర్వాయర్, తాండవ జంక్షన్ నుంచి జోగంపేట రోడ్డు మహిళలకు ఉపాధి ఉదాహరణకు (జీడిపిక్కల ఫ్యాక్టరీ) సీఎం రమేష్‌తో మాట్లాడి యువతకు ఉపాధి అవకాశాలు వంటివి మన మేనిఫెస్టో తయారు చేయబడిందని ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్న విలేకరులకు వివరించారు.

# అభివృద్ధిలో పెందుర్తి టాప్

**అదీప్ రాజ్‌పై నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు -అన్ని పథకాలను పేదలకు అందించిన ఏకైక ఎమ్మెల్యే**

**పెందుర్తి (అనకాపల్లి), మే11, ప్రభాతవార్త**



సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలలో పెందుర్తి నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందని, ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సేవలు ప్రశంసనీయమంటూ ప్రజలలో చర్చ జరుగుతోంది. చాలా నియోజకవర్గాలలో నిధులు లేక చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, కాని అదీప్ రాజ్ మాత్రం తన కున్న పెద్ద పెద్ద పరిచయాలను వినియోగించుకుని, ఉన్నతాధికారుల సహకారంతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అంటున్నారు. సంక్షేమ పథకాలు కూడా పెద్ద సంఖ్యలో నిరుపేదలకు అందించారని, ఈ ఓటు బ్యాంకు ఆయన గెలుపుకు దోహదం చేస్తుందని అనుకుంటు న్నారు. అలాగే గ్రామాల్లో రహదారుల నిర్మాణాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళల స్పందన ఈ విధంగా ఉంది. ఒక్క సంక్షేమ పథకాల ద్వారా 438 కోట్ల రూపాయలు నియోజకవర్గంలోని నిరుపేదల సంక్షేమానికి వెచ్చించారని. అమ్మ ఒడి పథకం ద్వారా 5665 మందికి లబ్ధి చేకూరిందని అంటున్నారు. అలాగే జగనన్న విద్యా దీవెన ద్వారా 2383 మందికి, జగనన్న వసతి దీవెన ద్వారా 2220 మంది విద్యార్థులకు మేలు జరిగిందని అంటు న్నారు. అలాగే రైతుల్లో కూడా ఎమ్మెల్యే పాలన పట్ల సంతృప్తి వ్యక్తం అవుతోంది. వైఎస్‌ఆర్ రైతు భరోసా ద్వారా 11273 మంది రైతులకు మేలు జరిగిందని. అలాగే వైఎస్‌ఆర్ ఉచిత పంటల బీమా ద్వారా 222 మంది రైతులకు లబ్ధి చేకూరిందని, వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాల ద్వారా 287 మంది రైతులకు మేలు జరిగిందని చెబుతున్నారు. అలాగే వృద్దులు కూడా ఎమ్మెల్యే పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ ఫించను కానుక ద్వారా 8354 మంది నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుందని. అలాగే వైఎస్ఆర్ చేయూత ద్వారా 5169 మంది పేదలు. వైఎస్సార్ ఆసరా ద్వారా అత్యధికంగా 17798 మందికి మేలు జరిగిందని చెబుతున్నారు. అలాగే డ్వాక్రా మహిళల నుంచి కూడా మంచి స్పందన కనిపిస్తుంది. సున్నా వడ్డీ పథకం ద్వారా 11273 మంది డ్వాక్రా మహిళలకు మేలు జరిగిందని అంటున్నారు. అలాగే బడుగు బలహీన వర్గాలు తమకు పెద్ద ఎత్తున మేలు జరిగిందని చెబుతున్నారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అత్యధికంగా 19369 మంది నిరుపేదలకు మేలు జరిగిందని చెబుతున్నారు. పెద్ద సంఖ్యలో ఈ నియోజకవర్గంలో ఈ పథకం వినియోగపడడం వెనుక ఎమ్మెల్యే అదీప్ రాజ్ కృషి ఉందని ప్రశంసిస్తున్నారు. ఇక గృహ నిర్మాణ దారుల్లో కూడా ఆనందం కనిపిస్తుంది. 2485 మంది హౌసింగ్ లబ్ధిదారులకు మేలు జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నిరుద్యోగులు కూడా తమకు మేలు జరిగిందని చెబుతున్నారు. వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా 1167 మందికి మేలు జరిగిందని అంటు న్నారు. జగనన్న తోడు ద్వారా 1543 మంది లబ్ధి చేకూరిందని నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవి కాకుండా రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ, వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ కళ్యాణమస్తు, షాధీ తోఫా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ బీమా, వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాల ద్వారా ఎంతోమంది అన్ని వర్గాల వారు తమకు మేలు జరిగిందని అంటున్నారు. అలాగే జగనన్న చేదోడు ద్వారా రజకులు, టైలర్స్, నాయీ బ్రాహ్మణులు 345 మంది లబ్ధిదారులు తమకు మేలు జరిగిందని చెబుతున్నారు. అలాగే తెల్ల రేషన్ కార్డు హెూల్డర్స్ కు ప్రత్యేక కోవిడ్ సహాయం అందించారు. మొత్తంగా చూస్తే 89726 మందికీ ప్రభుత్వ పథకాల ద్వారా మేలు జరిగిందని పబ్లిక్ టాక్. వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని పథకాలు ఉన్నాయో అన్నింటినీ సద్వినియోగం చేసుకుని పేదలకు అందించిన ఘనత జిల్లాలో ఒక్క అదీప్ రాజ్ కే దక్కుతుందని నియోజకవర్గం ప్రజలు చెబుతున్నారు.

**రహదారులపై ప్రత్యేక దృష్టి..**

జిల్లాలో రహదారుల వ్యవస్థపై ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం కావడం తెలిసిందే. అయితే పెందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రత్యేక దృష్టి సారించి చాలా రహదారులను పూర్తి చేసారని, కొన్ని ప్రాసెస్‌లో ఉండగా, మరికొన్ని టెండర్లు దశలో ఉన్నాయంటున్నారు. పెందుర్తి మండలంలో రెండు కోట్ల రూపాయలతో కొత్తవలస రోడ్ వయా కోట్నివానిపాలెం, గొరపల్లి, గొల్లలపాలెం, ఆరు కిలోమీటర్ల రోడ్ పూర్తి చేశారు. జుత్తాడ, దువ్వపాలెం, ఎస్ఆర్ కాలనీ రోడ్డు విస్తరణ చేపట్టారు. నాబార్డ్ నిధులతో సింహాచలం నుండి పినగాడి రోడ్ ప్రాసెస్‌లో ఉంది. వీవీఏ రోడ్ పులగలపాలెం రోడ్ టెండర్ దశలో ఉంది. జుత్తాడ, దువ్వపాలెం రోడ్ నుండి సింహాచలం, శొంఠ్యాం రోడ్ వయా ఎస్ఆర్ పురం రోడ్ కూడా టెండర్ దశలో ఉందని మండల ప్రజలు చెబుతున్నారు. అలాగే పరవాడ మండలంలో పరవాడ నుంచి తానాం, దొప్పవానిపాలెం, తాడి సుమారు ఐదు కిలోమీటర్ల రోడ్‌ను పూర్తి చేసారు. అలాగే చీపురుపల్లి, విస్సన్నపేట రోడ్‌ను పూర్తి చేసారు. అలాగే మామిడివానిపాలెం రోడ్ కూడా పూర్తి చేశారు. అలాగే నాబార్డ్ నిధులతో తంతడి నుంచి అనకాపల్లి రోడ్ వెంకటాపురం రోడ్ టెండర్ దశలో ఉంది. అలాగే పరవాడ నుండి అసకపల్లి రోడ్ కూడా పూర్తి అయిందని ఆయా మండల ప్రజలు చెబుతున్నారు. ఇక సబ్బవరం మండలం విషయానికి వస్తే కె.కోటపాడు, పినగాడి కీలకమైన రోడ్ ను పూర్తి చేశారు. సబ్బవరం, కొత్తవలస రోడ్ ను పూర్తి చేసారు. వంగలి, ఒమ్మివానిపాలెం రోడ్ కూడా పూర్తి చేసారు. అనకాపల్లి, సబ్బవరం రోడ్‌లో పల్లవానిపాలెం, జాగారపువానిపాలెం రోడ్ నిర్మాణంలో ఉందని, ఎమ్మెల్యే అదీప్ రాజ్ పాలన పట్ల సంతృప్తిగా ఉన్నామని చెబుతున్నారు.

# గెలుపు వైపు పరుగులు పెడుతున్న వంశీకృష్ణ

**దక్షిణ సమస్యల పరిష్కారం నేను చేస్తానంటున్న కూటమి అభ్యర్థి- ప్రజా క్షేత్రంలో తేలనున్న భవిత**

**జ్ఞానాపురం, మే 11, ప్రభాతవార్త**



దక్షిణం వంశీకే పట్టం కట్టనుందా... అంటే ఓటర్లు నాడి చూస్తే నిజమనిపిస్తోంది. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ మెరుగైన పనితనంతో దక్షిణ నియోజకవర్గం తనవైపు తిప్పుకోవడంలో సఫలీకృ తులైనట్టు పలు సర్వేలు చెబుతున్నాయి. దీంతో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు చేతులు ఎత్తేసే గడ్డు పరిస్థితి కనిపిస్తోంది. 80 శాతం మంది ఓటర్లు వంశీకృష్ణవైపు ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతుండగా 20 శాతం మాత్రమే ప్రత్యర్థి భ్యర్థికి మద్దతు ఇస్తున్నట్టు తెలుస్తుంది. దక్షిణ ప్రజలు అనేక ఏళ్ళుగా తెలుగుదేశం వైపు మొగ్గు చూపుతూ వస్తున్నారు. గత రెండు పర్యాయాలు తెలుగుదేశం అభ్యర్థిగా వాసుపల్లి గణేష్‌కుమార్ గెలుపొంది, అనంతరం వైసీపిలోకి మారారు. ప్రస్తుత ఆయన వైసీపీ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఒక్కసారిగా పరిస్థితి మారుతూ వంశీకి మద్దతుగా నిలవడంతో జనసేన పరుగులు పెడుతుంది. ఇటు తెలుగుదేశం కూడా బారీగా తన కార్యవర్గాన్ని జనసేనను మద్దతుగా నిలపడంతో వం శీకృష్ణ గెలుపు నల్లేరుపై నడకమాదిరిగా మారినట్టు బావన ప్రజల్లో వెలువడుతుంది. గత పక్ష రోజులుగా వేలాది మంది ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలు జనసేన, టిడిపి పార్టీల కండువాలు కప్పుకోవడంతో జనసేన బలోపేత దిశగా అడుగులు వేస్తుంది. ప్రత్యర్థి వర్గం పార్టీ మారుతున్న కార్యకర్తలను నిలువరించే పరిస్తితి చేయిదాటిపోవడంతో బుచ్చగి పులు చేయడం కూడా విఫల కావడతో నిశ్చేష్టులవుతున్నారు. ఇటీవల తోపుడుబం డ్ల నాయకులు టిడిపి తీర్ధ పుచ్చుకోవడంతో టిడిపికి మరింత బలం చేకూరింది. ఈ నాయకున్ని నిలువరించడానికి నేరుగా ప్రత్యర్తి అభ్యర్థి స్వయంగా రంగంలోకి దిగినా ఫలిత లేకుండా పోయిందన్న ఆరోపణలు గుప్పుముంటున్నాయి. జాలారీపేటలో జనసేనలోకి బారీ స్థాయిలో వలసలు వ శీకృష్ణకు కలిసోచ్చే అంశంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వంశీ తన యావదాస్థిని వైసీపీకి వెచ్చించి సరైన గుర్తింపు లేకుండా పోవడంతో పాటు మేయర్ పదవి వరించినట్టు వరించి దూరం కావడం కూడా ప్రజల్లో సానుభూతి కలిసోస్తోంది. ఇక సొంత సామాజిక వర్గ కూడా ఆయనను వెన్నుదన్నుగా నిలవడం గెలుపుకు దోహదం చేయనుంది. దక్షిణంలో త్యధికంగా ఉన్న మత్స్యకారులు ఇంతవరకు తెలుగుదేశ పార్టీకి అండగా నిలవడం కలిసోచ్చే అంశం. దానిని గతంలో ప్రత్యర్థి అభ్య ర్థి తనకు అనుకూలంగా మార్చుకున్నప్పటికీ ప్రస్తుత మత్స్యకారుల్లో అనేక సంఘాలు, కార్యకర్తలు వంశీకి జై కొడుతున్నారు. దీంతో మత్స్యకారులు కూడా ప్రత్యర్థి అభ్యర్థికి దూరం కావడం వంశీకి కలిసోచ్చే అంశంగా బావించాల్సి వస్తోంది. ఈ నియోజకవర్గంలో రెండో అతిపెద్ద సామాజిక వర్గంగా ముస్లి లు ఉన్నారు. వీరు కూడా టిడిపి, జనసేనవైపు మొగ్గు చూపిస్తున్నట్టు తెలుస్తుంది. కోటవీదిలో వందలాది మంది ఇప్పటికే టిడిపి, జనసేన కండువాలు కప్పుకున్నారు. గొల్లలపాలెం పూర్తిగా వంశీవైపే నిలుస్తుంది. కొబ్బరితోట, అచ్చియ్యమ్మపేట, చలువతోట ఈ ప్రాంతాలన్నీ వాస్తవానికి తెలుగుదేశం పార్టీకి కంచుకోటలుగా ఉండేవి. వీటిలో కొంత బాగం ప్రస్తుత వైసీపీ అభ్యర్థి తనవైపు తిప్పుకున్నా ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో వీరంతా తిరిగి సొంతగూటికి చేరుతున్నారు. అంటే వీరంతా కూటమివైపు మొగ్గు చూపించే పరిస్తితి నెలకొంది. పూర్ణామార్కెట్ ప్రాంతంలో కార్పోరేటర్ తెలుగుదేశం జెండా పట్టుకోవడంతో ఇక అక్కడ కూడా వంశీకి ప్రజలు జై కొట్టే పరిస్తితి నెలకొన్నట్టు తెలు స్తుంది. జ్ఞానాపుర వరకు పరిశీలిస్తే వంశీకి 80 శాతం మంది ప్రజలు మద్దతు తెలుపుతున్నట్టు తెలుస్తుంది. సొంత సామాజిక వర్గం కూడా బలంగా పని చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీ కూడా తనవంతుగా కష్టపడుతున్నట్టు తెలుస్తుంది. ప్రత్యర్థి అభ్యర్థి ఈ వార్డుపై చిరుకన్నేయడంతో పాటు వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా ఎలాంటి స్పందన లేకుండా పోయింది. వంశీ తనదైన శైలిలో ప్రజల కష్టాలకు ఇంటిముంగిటే సేవలు అందిస్తానన్న మాటకు వార్డు ప్రజలు పట్ట కట్టేందుకు సిద్దమవుతున్నట్టు కనిపిస్తోంది. పూర్ణామార్కెట్ ఆదునీకరణ, జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్ ఆదునీకరణ, అంగటిదిబ్బ పేదల ఇళ్ళ స్థలాల సమస్య, దక్షిణాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్యం వంటి పనులు గత పదేళ్ళల్లో పూర్తి చేయకపోవడం కూడా ప్రత్యర్థి అభ్యర్థి నెగిటివ్ మార్కులు పడుతున్నట్టు తెలుస్తుంది. ఇలా ఒక్కో వార్డులో ఒక్కో సమస్య ప్రత్యర్థి అభ్యర్థి సమాదానం చెప్పలేని పరిస్థితి వుండగా తాను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలన్నీ చక్కబెడతానని వంశీ కృష్ణ కుండుబద్దలు కొడుతున్నారు. దీంతో ఈ సారి అన్ని వర్గాల ప్రజల నుంచి వంశీకి పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నారు. చివరకు దక్షిణ ఓటర్లు ఎవరికి పట్ట కట్టనున్నారనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది.

# చందనోత్సవం విజయవంతం చేయడంలో భాగమైన వారికి ధన్యవాదాలు : ఈవో ఎస్.శ్రీనివాస్‌మూర్తి

**విశాఖపట్నం,మే 11 ప్రభాతవార్త**

భక్తులే భగవంతునికి ప్రతినిధులు అలాంటి భక్తులకు సామాన్య భక్తులకు చందనోత్సవం రోజున ఎటువంటి సౌకార్యాలు కలుగకుండా సులభతరమైన సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే మొదటి ప్రాధాన్యత అంశముగా తీసుకోవడం జరిగిందని కమిషనర్ దేవాదాయ శాఖ వారు స్టాండర్డ్ ఆపరేటింగ ప్రొసిజర్ ప్రకారము జిల్లాలో వివిధశాఖలను సమన్వయ చేసుకొని మైదిక సేర్క్యులర్ ఇంజనీరింగ్ అధికారులుసిబ్బంది వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు సేవా వాలంటరీలు సంపూర్ణ సహకారంతో ఒక టీం గా వర్క్ చేయడం ద్వారా ఈ చందనోత్సవం అక్షయ తృతీయ రోజున 1,10,000 మంది భక్తులు కు విజయవంతంగా స్వామివారి నిజరూప దర్శనం కల్పించడమైంది. సామాన్య భక్తుడికి సత్వర దర్శనం కల్పించే ఉద్దేశ్యంతో ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అధిక సంఖ్యలో ఉచిత దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా ఇతర టికెట్‌ల సంఖ్యను కుదించాం. భగవంతుని పై భారతం వేసి ఇంతపెద్ద ఉత్సవం నిర్వహణకు సిద్ధం అయ్యా ఎటువంటి విమర్శలకు తావులేకుండా చివరి భక్తుని వరకు దర్శనం కల్పించ గలిగాం భక్తుల నుండి వస్తున్న ఫీడ్ బ్యాక్ విని అనందమనిపించింది.

12-5pg-II-8exHMNWJQEL.qxd:12-5pg-II-8exHMNWJQEL.qxd 1/1/02 6:17 AM Page 1



# టి20లో పసికూన చేతిలో పాక్ చిత్తు

## వరల్డ్ కప్ ముందు బిగ్ షాక్



**న్యూ ఢిల్లీ:** బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ లాంటి టీ 20 స్పెషలిస్ట్‌లతో పాటు, షహీన్ అఫ్రిది, నజీమ్ షా లాంటి ప్రపంచ స్థాయి పేసర్లు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో ఉన్నా పసికూన చేతిలో ఊహించని ఘోర పరాజయం ఎదురైంది. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి టీ 20 టోర్నీలో ఐర్లాండ్,పాకిస్థాన్ మధ్య జరిగినమ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బ్యాటింగ్‌లో పర్వా లేదనిపించినా, బౌలిం గ్‌లో మాత్రం తేలిపో యింది. మరోవైపు సమి ష్టిగా రాణించిన ఐర్లాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో మట్టి కరిపిం చింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకి స్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ బాబర్ అజం 57 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఆయూబ్ 45 పరుగులు, ఇఫ్తికర్ అహ్మద్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలకంగా వ్యవహ రించారు. ఐర్లాండ్ బౌలింగ్‌లో యంగ్ రెండు వికెట్లు పడగొట్టగా, ఏడెర్, వైట్ తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ జట్టు ఓటమి ఖాయమనుకున్న సమ యంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందిం చారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో 5 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ జట్టు 19.5 ఓవర్లలో భారీ స్కోరును చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఆండ్రీవ్‌బల్బర్నీ 55 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీటెక్టర్ 36 పరుగులతో అతనికి సహకరిం చాడు. చివరల్లో మ్యాచ్ ఉత్కంఠ నెలకొన్నా కాంప్ హశ్రీ ర్ 15 పరుగులు, డెలానీ 10 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిచేసి పాకిస్థాన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. కాగా వచ్చే నెలలో ప్రారంభం కాబోతున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ముందు ఈ మ్యాచ్‌లో ఓటమి చెందడం పాకిస్థాన్ జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు.




# డైమండ్ లీగ్‌లో భారత్‌కు రజతం

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో భారత్‌కు తృటిలో స్వర్ణం చేజారింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణాన్ని చేజార్చుకున్నాడు. డైమండ్ లీగ్‌లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జవెలిన్ విసిరిన నీరజ్ రతజాన్ని సాధించాడు.

ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాడ్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానానిన కైవలసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84, 93, 86, 18, 82, 228 మీటర్ల దూరానాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసు కున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విరిసిన నీరజ్, వాడ్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. ఈ విధంగా నీరజ్ స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తంగా 76.31 మీటర్ల మేర వసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గ్రెనెడాకు చెందిన మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంలో కాంస్య పతాకాన్ని అందుకున్నాడు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు...

# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు గైర్హాజరు



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను ముగింపునకు మరో రెండు వారాల సమయమే మిగిలి ఉంది. వారంలో లీగ్ మ్యాచ్‌ల తర్వాత వారంలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. అయితే ఈ మెగా లీగ్‌కు పలువురు క్రికెటర్లు గైర్హాజరవు తున్నారు. ప్లే ఆఫ్‌కు వెళ్లే జట్ల ఫ్రాంచైజీ లకు ప్రధానంగా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లు బిగ్ షాక్ ఇవ్వనున్నారు. వెస్టిండీస్ స్వదేశంలో టీ 20 సిరీస్‌ను నిర్వహిస్తోంది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ మూడు టీ 20 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23న టీ 20 తొలి మ్యాచ్, 25న రెండో మ్యాచ్, 26న సిరీస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లు జమైకాలోని సబీనా పార్క్‌లో జరుగుతాయి. అదే సమయంలో ఈ నెల 21న ఐపీఎల్ క్వాలిఫైయర్ మ్యాచ్, 22న ఎలిమినేటర్ జరుగు తుంది. ఇక 24న క్వాలిఫయర్ 2 జరగనుండగా, 26న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో వీటికి వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ప్లేయర్లు హాజరు కావడం లేదు.

## శుభమన్‌గిల్‌కు

# రూ.24 లక్షల ఫైన్



**న్యూ ఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు 24 లక్షల రూపాయల మేర ఫైన్ పడింది. స్లోగా బౌలింగ్ చేయడం వల్ల ఈ జరిమానా వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం వల్ల ఆ జట్టుకు ఈ ఐపీఎల్ 17వ సీజనులో ఫైన్‌కు గురి కావడం ఇది రెండో సారి. కెప్టెన్‌తో సహా 11 మంది ప్లేయర్లకు కూడా ఫైన్ వేశారు. అంతే కాకుండా వీరితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. జట్టులోని 11 మంది క్రికెటర్లకు 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే దాన్ని ఫైన్‌గా వేస్తారు.

# బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడిన గుకేశ్



**న్యూ ఢిల్లీ:** భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడాడు. ఇటీవలే క్యాండిడేట్స్ చెస్ టోర్నీ విజేతగా నిలిచిన గుకేశ్ సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో భాగంగా ర్యాపిడ్ రౌండ్స్‌లో తడబడ్డాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరుగుతున్న సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో 8వ రౌండ్‌లోని చైనాకు చెందిన వీయితో ఆడిన గేమ్‌లో ఓడిన గుకేశ్ 9వ రౌండ్‌లో పోలండ్‌కు చెందిన జాన్ క్రిస్టోఫ్ చేతిలో పరాభయం పాలయ్యాడు. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసిన అర్జున్ 8వ రౌండ్‌లో ప్రజ్ఞానందతో జరిగిన గేమ్‌ను డ్రా చేసుకుని 9వ రౌండ్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కేమర్ చేతిలో ఓడాడు.

# మసాలా వివాదంపై స్పైసెస్ బోర్డు చర్యలు..

**ముంబై, మే 11:** ప్రపంచంలో స్వాతంత్ర్యానికి ముందునుంచే ఇండియా సుగంధద్రవ్యాలకు పెట్టింది. పేరు. అయితే తాజాగా దేశీయ స్పైస్ ఉత్పత్తి కంపెనీలపై వచ్చిన వరుస ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో స్పందించిన విషయం విదితమే. తాము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనుమతులు అందిస్తున్నట్లు ఆరోపణలను ఖండిస్తూ వివరణ ఇచ్చింది. ఇటీవల కొన్ని దేశాల్లో భారత్ నుంచి ఎగుమతి చేయబడిన మసాలా ఉత్పత్తుల్లో కేన్సర్ కారక రసాయనం ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు వచ్చిన ఆరోపణలతో స్పైస్ బోర్డ్ అప్రమత్తమైంది. రసాయన పూరితమైన ఉత్పత్తుల ఎగుమతిని నివారించేందుకు ఎగుమతి దారులకు సమగ్రమార్గదర్శకాలను విడుదల చేసింది. మార్గదర్శకాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడకాన్ని నివారించడం, కాలుష్యం కోసం పరీక్షించడం, సరఫరా గొలుసు అంతటా నివారణ చర్యలను అమలుచేయడం వంటివి ఉన్నాయి. దీనితోపాటు రవాణా, నిల్వ, గిడ్డంగి, ప్యాకేజింగ్ మెటీరియల్‌లో సరఫరాదారులు ఈ రసాయనాన్ని ఏస్థాయిలోనూ ఉపయోగించకుండా చూసుకోవాలి. సరఫరా గొలుసులోని సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల్లో ఇటిఒ, దాని మెటాబోలైట్ లేకపోవడాన్ని నిర్ధారించడానికి ఎగుమతిదారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ స్టెరిలైజేషన్ పద్ధతులను ఉపయోగించమని ప్రోత్సహించారు. ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తింపు కారణంగా హాంకాంగ్, సింగపూర్ ప్రసిద్ధ మసాలా బ్రాండ్‌లను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు వచ్చాయి. హాంకాంగ్, సింగపూర్‌లోని ఆహార భద్రత సంస్థలు ప్రముఖ మసాలా బ్రాండ్ల ఎండిహెచ్, ఎవరెస్ట్



విక్రయాలను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు జారీచేయబడ్డాయి. కార్సినోజెనిక్ కెమికల్ ఇథిలీన్ ఆక్సైడ్ ఉత్పత్తుల్లో గుర్తించడంతో ఉత్పత్తులనుస్టోర్ల నుంచి రీకాల్‌చేశారు. ఎండిహెచ్ బ్రాండ్‌కు చెందిన మద్రాస్ కర్రీ పౌడర్, సాంబార్ మసాలా మిక్స్‌డ్ మసాలాపౌడర్, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయవద్దని హాంకాంగ్‌లోని సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ వినియోగదారులకు ఇప్పటికే సూచించింది. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారత దేశపు మసాలా ఎగుమతులు మొత్తం 4.25బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఇది ప్రపంచ మసాలా ఎగుమతుల్లో 12శాతంగాఉంది. మసాలా దినుసులపై లేవనెత్తిన ప్రశ్నల మధ్య ఆర్థిక పరిశోధనా సంస్థ ఒకనివేదికలో ఈసమస్యపై తక్షణమే దృష్టిపెట్టాల నిపేర్కొంది. ముఖ్యమైనమార్కెట్లలో 700మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు వాటాలో ఉన్నాయి.

# ఓపెన్‌ఏఐతో ఆపిల్ జట్టు!

**వాషింగ్టన్, మే 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి. అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్‌నసలో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ కూడా కొత్తగా తీసుకు రానున్న ఐఒఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జిపిటి సంస్థ ఓపెన్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకో నుంది. ఈ యేడాది చివరికి ఆపిల్ ఆవిష్కరించనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. ఆపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఒఎస్ 18తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ ఒక కథనం వెలువడింది. గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినికి లైసెన్స్ ఇవ్వాలని




ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది. అయితే చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందానికి దారి తీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్లను ప్రవేశ పెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరారయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఆపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జిపిటిని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విష యం విదితమే. రానున్న రోజుల్లో ఆపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత

# అక్షయ తృతీయ అదుర్స్..

## రికార్డు స్థాయి ధరలు ఉన్నా తగ్గని పసిడి సేల్స్

**ముంబై, మే 11:** బంగారం ధరలు రికార్డుస్థాయిలో పలుకుతున్నా, అక్షయతృతీయ అమ్మకాలు మాత్రం ప్రభావితం కాలేదు. గత యేడాదితో పోలిస్తే గోల్డ్ రేటు 15-17శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు బాగానే జరిగాయని దేశీయ రిటైల్ నగల వ్యాపారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సారి అక్షయ తృతీయకు గోల్డ్ సేల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని, ముఖ్యంగా తెలంగాణ తదితర దక్షిణాది రాష్ట్రాల్లో పుత్తడి విక్రయాలు పెద్దఎత్తున నమోదైనట్లు అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా తెలిపారు. ఈ సారి తులం పసిడి రూ.71వేలు పలుకగా, గత యేడాది ఇదే సమయంలో రూ.60వేలుగానే ఉన్నది. కాగా గురువారం నుంచి చూస్తే బంగారం ధర 10 గ్రాములు రూ.800 పెరిగిందని, ఇది అమ్మకాలను 5-7 శాతం దెబ్బతీసిందన్న అభిప్రాయాన్ని మెహ్రా వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఓవరాల్‌గా ఈ సారి సేల్స్ అంచనాలకు మించే జరిగాయని మెజారిటీ వ్యాపారులు చెబుతుండడం విశేషం. అయితే ఉత్తరాది, మిగతా రాష్ట్రాల్లో తేలికపాటి ఆభరణాలకు ఆదరణ ఉన్నదన్నారు. ఈ సారి అమ్మకాలపై ధరల ప్రభావం లేదని అన్నారు. ఇదిలా ఉండగా, శనివారం ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,850గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710కి చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. విజయవాడలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. చెన్నైలో బంగారం ధర రూ.73,860గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710గా ఉంది. ముంబైలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల



బంగారం ధర రూ.73,700లుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. ఈ నేపథ్యంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. శనివారం ఏకంగా రూ.2500 పెరిగి రూ.87,800లకు చేరుకున్నాయి. క్రితం ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.85,300లుగా ఉండగా, ఈ పెరుగుదలతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800లుగా ఉంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.91,300లుగా, ముంబైలో రూ.87,800లుగా, బెంగళూరులో రూ.87,100గా, కోల్‌కతాలో రూ.87,800లుగా, చెన్నైలో రూ.91,300లుగా ఉన్నాయి.

# ఈక్విటీ, ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..

**ముంబై, మే 11:** ఏప్రిల్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్‌ఫ్లోలు సుమారు 16శాతం పడిపోయాయి. మార్చిలో రూ.22,633.15కోట్లుగా ఉన్న ఇన్‌ఫ్లో ఏప్రిల్‌లో రూ.18,917.09 కోట్లుకు తగ్గింది. నెలవారీ సిప్ డేటా మొదటిసారిగా రూ.20వేల కోట్ల మార్కును దాటింది. మార్చిలో సిప్ పెట్టుబడులు రూ.19,271 కోట్లుగా ఉన్నాయి. స్మాల్‌క్యాప్ ఫండ్‌లు గత నెలలో రూ.94.17 కోట్ల అవుట్‌ఫ్లో తర్వాత మళ్లీ ఇన్‌ఫ్లోలు మొదలయ్యాయి. ఈక్విటీ కేటగిరీలలో, సిఎల్ఎస్ఎస్, ఫోకస్డ్ ఫండ్‌లు మినహా అన్నింటిలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. సెక్టోరల్, థీమాటిక్ ఫండ్‌లు నెలల తరబడి అత్యధిక ఇన్‌ఫ్లో లను పొందుతూనే ఉన్నాయి. ఏప్రిల్‌లో 7,917.72 కోట్లు, మార్చిలో రూ.5,166.05 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మల్టీక్యాప్ ఫండ్స్ ఇన్‌ఫ్లో చార్ట్‌లో రెండవ స్థానంలో నిలిచాయి. రూ.2,723.87 కోట్ల నిధులను పొందాయి. లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్స్ రూ.2,638.91 కోట్ల ఇన్‌ఫ్లోలను అందుకున్నాయి. ఏప్రిల్‌లో ఫోకస్డ్ ఫండ్ రూ.328.04 కోట్లు, ఇఎల్ఎస్ఎస్‌ఫండ్ల నుంచి రూ.144.04 కోట్లు ఔట్ ఫ్లో వెళ్లాయి. మార్చిలో రూ.1.98 లక్షల అవుట్‌ఫ్లో ఉన్న డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు ఏప్రిల్‌లో రూ.1.89 లక్షల ఇన్‌ఫ్లోను అందుకోగలిగాయి. డెట్ కేటగిరీలలో, మీడియం డ్యూరేషన్ ఫండ్స్, క్రెడిట్ రిస్క్, బ్యాంకింగ్ అండ్ పిఎస్‌యు ఫండ్స్ మినహా అన్ని ఫండ్లు ఇన్‌ఫ్లోలను చూశాయి. లిక్విడ్ ఫండ్స్ ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.1.02 లక్షల కోట్ల ఇన్‌ఫ్లో నమోదు చేయగా, మార్చిలో 1.57 లక్షల కోట్ల ఔట్ ఫ్లో నమోదైంది. ఏప్రిల్‌లో హైబ్రిడ్ ఫండ్ కేటగిరీల ఇన్‌ఫ్లోలు 256శాతం క్షీణించాయి. ఇది మార్చిలో రూ.19.862.94 కోట్లుగా ఉన్నాయి.




# వాణిజ్యం

# రూ.410 డివిడెండ్ ప్రకటించిన అబాట్ ఇండియా

**ముంబై, మే 11:** ప్రముఖ ఫార్మా కంపెనీ అబాట్ ఇండియా షేర్లు ఇన్వెస్టర్లను ధన వంతులను చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చి త్రైమాసికం మధ్య కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. దీనితో పాటు కంపెనీ తన వాటాదారులకు భారీ డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. కంపెనీ ఆర్థిక లాభంలో సంవత్సరానికి 24శాతం పెరుగుదలను నమోదు చేసింది. అటువంటి పరిస్థితిలో కంపెనీ నికర లాభం రూ.287 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 7శాతం పెరిగఇవ రూ.1,439 కోట్లకు చేరుకుందని అబాట్ ఇండియా తన ఫైలింగ్‌లో తెలియచేసింది. గతయేడాది ఇదే కాలంలో ఇది రూ.1,343 కోట్లుగా ఉంది. ఫార్మా కంపెనీ 4,100 శాతం బంపర్ డివిడెండ్‌ను ప్రకటించింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్లపై కంపెనీ రూ.410 మధ్యంతర డివిడెండ్ చెల్లించబోతోంది. కంపెనీ బోర్డు తుది డివిడెండ్‌ను చెల్లించాలని సిఫార్సు చేసింది. వాటాదారులకు డివిడెండ్ చెల్లించాలనే నిర్ణయాన్ని 8 ఆగస్టు 2024న జరిగే కంపెనీ సాధారణ సమావేశంలో ఆమోదించవచ్చు. కంపెనీ డివిడెండ్ రికార్డు తేదీని 19 జులై 2024గా నిర్ణయించింది. డివిడెండ్‌ను కంపెనీ ఆగస్టు 13, 2024న చెల్లిస్తుంది. అంతకుముందు మే 2023లో కంపెనీ 180 రూపాయల డివిడెండ్ ప్రకటించింది.




# బీమా కంపెనీలకు ఐఆర్‌డిఎఐ సర్క్యులర్

**న్యూఢిల్లీ, మే 11:** బీమా కంపెనీలు వాటికి నిర్దేశించిన రంగాల్లో తప్పనిసరిగా కనీసవ్యాపారం చేయాలని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. 2047నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. బీమా కంపెనీలు గ్రామీణ ప్రాంతాల్లో, సామాజిక రంగంలో, మోటారు థర్డ్ పార్టీకి సంబంధించి కనీస లక్ష్యాలు చేరుకోవాలని ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. ఈ ఆదేశాలు జీవిత బీమా సంస్థలతో పాటు నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలకు వర్తిస్తాయని పేర్కొంది. ఆయా కంపెనీలు తప్పనిసరిగా వాటికి కేటాయించిన రంగాల్లో కనీస వ్యాపారాన్ని చేయాలని చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖతో సంప్రదించి గ్రామీణ సంస్థ బాధ్యతలను నెరవేర్చడానికి గతంలో బీమా కంపెనీలకు గ్రామ పంచాయతీలను కేటాయించింది. వాటి పరిధిలో బీమా లేని వారికి అవగాహన కల్పించి బీమా తీసుకునేలా చర్యలు చేపట్టాలి. సామాజిక రంగంలో, మోటార్ థర్డ్ పార్టీ బీమా చేసుకునేలా సంస్థలు బాధ్యత వహించి తమకు నిర్దేశించిన కనీస టార్గెట్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేశంలో ఐదు స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీలు, 40 సాధారణ బీమా కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.